WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| గురువారం, జూలై 4, 2024 | సంపుటి - 20 | సంచిక 294 | వెల - 6 | పేజీలు - 12 |
|---|---|---|---|---|

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

### కలెక్టర్ విధులకు ఆటంకం
## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు



**కరీంనగర్,జూలై3(నినాదం):**

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ ఒకటో ఠాణాలో కేసు నమోదైంది. మంగళవారం నిర్వహించిన జిల్లా పరిషత్ సమావేశంలో అధికారుల విధులకు ఆటంకం కలిగించారనే ఫిర్యాదుతో కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టం కింద కేసు నమోదు చేశారు. భారత న్యాయ సంహిత సెక్షన్ 122, 126(2) కింద పోలీసులు కేసు ఫైల్ చేశారు.

▸▸తరువాయి 2లో..

### కౌశిక్ రెడ్డిపై కేసు
## దుర్మార్గం
### అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కేసు
### మండిపడ్డ కెటిఆర్



**హైదరాబాద్, నినాదం:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేయడాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుపట్టారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

2లో..

# విలీన మండలాలు విభజన చట్టంలో లేవు



**కుట్రపూరితంగా బిజెపి, బిఆర్ఎస్ ఏపిలో కలిపాయి**

ఈ మండలాల కోసం బిఆర్ఎస్ ఏనాడూ పోరాడలేదు

- విలీన మండలాల కోసం హరీష్ రావు దీక్ష చేయాలి
- రైతు రుణమాఫీపై ప్రశ్నించే అధికారం బిఆర్ఎస్‌కు లేదు
- అధిష్టానం ఆదేశాలతో మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ నియామకం
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

గత పదేళ్ల పాలనలో ఏడు మండలాలను తిరిగి రప్పించే విషయంలో ఏనాడూ కెసిఆర్ కొట్లాడలేదని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే అని వ్యాఖ్యలు చేశారు. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్డినెన్సుతో ఏడు మండలాలను ఏపీలో కలిపారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ విభజన సమయంలో ఈ అంశాలను తేలేదన్నారు.

**హైదరాబాద్,జూలై3(నినాదం):**

ఏడు మండలాలు ఏపీలో విలీనం కావడానికి కారణం బీఆర్ఎస్సేనని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో ఏడు మండలాల విలీనం అంశం లేదన్నారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాతే ఏడు మండలాలు ఏపీలో కలిపారని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలన్నారు. హరీశ్ రావు టైంపాస్ మాటలు బంద్ చేయాలని కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ చేసిన తప్పులు చెయ్యబోమని చెప్పారు. ఏడు మండలాల కోసం పోరాటం చేస్తానని అసెంబ్లీలో చెప్పిన కేసీఆర్ ఏమయ్యారని ప్రశ్నించారు. కేబినెట్ విస్తరణపై పూర్తిగా అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. పీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతుందన్నారు. భూ వివాదం కారణంగా ఆత్మహత్య చేసుకున్న రైతుకు న్యాయం చేస్తామని చెప్పారు. రైతు ఆత్మహత్యకు కారణమైన ఎవర్నీ వదిలిపెట్టబోమన్నారు. ఆత్మహత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

▸▸2లో..

**త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం**

త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని భట్టి వెల్లడించారు. పదిహేనేండ్లు తామే అధికారంలో ఉంటామని చెపుతున్న కేసీఆర్‌వి కల్లిబొల్లి కబుర్లే అంటూ విమర్శించారు. ఏపీలో కలిపిని ఏడు మండలాలను వెనక్కి తీసుకొచ్చిన తర్వాతే ఇతర విభజన సమస్యలపై ముందుకెళ్లాలని..దిగువ సీలేరు ప్రాజెక్టు తెలంగాణకు దక్కేలా చూడాలిని హరీశ్ రావు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. పుట్టింది బతకడానికి... చావడానికి కాదని అన్నారు. ఆత్మహత్య వెనుక ఎవరున్నారనే దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## ఎస్సీ నిధులు కరుణార్పణం..?
### - చేతివాటం చూపిస్తున్న కీలకాధికారి




**హైదరాబాద్ బ్యూరో, నినాదం న్యూస్:**

తెలంగాణలో ఎస్సీల అభివృద్ధి కోసం వెచ్చించాల్సిన నిధులు పక్కదారి పడుతున్నాయా..? అన్ని విధాలా ముందస్తు ప్రణాళికతోనే ఓ అధికారి ఆధ్వర్యంలో కొన్ని ఎంపికలు జరుగుతున్నాయా..? అనే ప్రశ్నలు కొంతమంది నోట వినిపిస్తున్నాయి. ఎస్సీ సహకార అభివృద్ధి సంస్థ, ఎస్సీ కార్పొరేషన్ లు సంయుక్తంగా లేక విడివిడిగా ఎస్సీల అభివృద్ధి కోసం పాటుపడాల్సి ఉంటుంది. వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడం కోసం ప్రోత్సాహకాలు కూడా అందించాల్సి ఉంటుంది సంఘాల పేరిట నిధులు కూడా వెచ్చించాల్సి ఉంటుంది. అయితే ఈ నిధులు కొంతకాలంగా ఓ కీలక అధికారి చేతిలో పడి పక్క చూపులు చూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ప్రభుత్వం లోతుగా విచారణ చేస్తే ఈ భాగోతం బయటపడుతుందని కొంతమంది నినాదంకు సమాచారమిచ్చారు. కొంతకాలంగా పలు సంస్థల ఎంపిక విషయంలో, ఆ సంస్థలకు నిధుల కేటాయింపు విషయంలో సదరు అధికారి కరుణామయుడుగా వ్యవహరించి మరీ నిబంధనలకు విరుద్ధంగా నిధులు ధారపోశారన్న ఆరోపణ బలంగా వినిపిస్తున్నది ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఈ విషయమై విచారణ చేపట్టాలని నిరుద్యోగ ఎస్సీ యువకులు కోరుతున్నారు.

నెక్స్ట్: మరిన్ని వివరాలు తరువాతి సంచికలో..

## హాథ్రస్ ఘటనలో 121కి చేరిన మృతుల సంఖ్య
### మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం
### హత్రాస్ తొక్కిసలాటపై పుతిన్ సంతాపం

**హాథ్రస్,జూలై3(నినాదం):**



ఉత్తరప్రదేశ్ హాథ్రస్ లో జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య గంట గంటకు పెరుగుతోంది. ఈ ఘటనలో మృతి చెందినవారి సంఖ్య 116కి చేరింది. మృతుల్లో 108 మంది మహిళలు, ఏడుగురు చిన్నారులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఘటనతో బోలే బాబా ఎవరు అని పోలీసులు ఆరా తీస్తున్నారు. బోలే బాబా గతంలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఎస్సైగా విధులు నిర్వహించే వారని తెలుసుకున్నారు. 2006లో పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసిన తర్వాత సూరజ్ పాల్ సింగ్ తన పేరును సూరజ్ పాల్ సింగ్ బోలేబాబాగా మార్చుకున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని కస్గంజ్ జిల్లా బహదూర్ నగర్ గ్రామానికి చెందిన సూరజ్ పాల్ తండ్రి ఓ రైతు. సూరజ్ పాల్‌కు చిన్నప్పటి నుంచి ప్రబోధం అంటే ఆసక్తి ఉండేది.

▸▸2లో..

### సన్న రకాల వైపే
# రైతుల మొగ్గు



**ప్రభుత్వం బోనస్ ప్రకటించడమే కారణం | దొడ్డు రకం వరి సాగుపై విముఖత**

**పెట్టుబడి ఖర్చులు పెరిగే అవకాశం**

సాధారణంగా దొడ్డు రకాలతో పోలిస్తే సన్న రకం వరి పంట సాగుకు పెట్టుబడి ఖర్చు అధికంగా ఉంటుంది. సన్నరకాలకు తెగుళ్ల తాకిడి ఎక్కువ ఉంటుంది. నివారణ కోసం పురుగుమందుల పిచికారి ఎక్కువ సార్లు చేయాల్సి ఉంటుంది. దిగుబడి దొడ్డు రకంతో పోలిస్తే తక్కువే ఉంటుంది. ప్రభుత్వ బోనస్ ప్రకటనను దృష్టిలో ఉంచుకొని సన్న రకరకాల వైపు అడుగు వేస్తున్నారు.

**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం న్యూస్):**

రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ లో సన్న రకాల వరి సాగు గణనీయంగా పెరిగే అవకాశముంది. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 లు బోనస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఖరీఫ్ వరిధాన్యం కొనుగోళ్ల నుంచి ఇది అమల్లోకి రానుంది. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగవనుండగా రైతులు సన్న రకం వరి విత్తనాలు అధికంగా కొనుగోలు చేస్తున్నారు. ప్రధానంగా 1224, 1282 సన్న రకాలకు డిమాండ్ పెరిగింది. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి మద్దతు ధర కంటే రూ.500లు బోనస్ ప్రకటించడంతో రైతులు ఇటువైపే మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ అని ప్రకటించినప్పటికీ ఏయే రకాలకు ఇది వర్తిస్తుందన్నది ఇప్పటివరకు స్పష్టత లేదు. రైతులు మాత్రం సన్న రకాల అన్నింటికీ బోనస్ వర్తిస్తుందని అనుకుంటున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం వ్యవసాయ అధికారులతో నిర్వహించిన సమావేశంలోనూ సన్న రకాలకు బోనస్ అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది.

▸▸2లో..

**దొడ్డు రకాలకు దూరం**

రాష్ట్రవ్యాప్తంగా 60లక్షల ఎకరాలకు పైగా వరి సాగవనుండగా ఈసారి సన్నారకాలే అధికంగా ఉండే అవకాశం ఉంది. గత కొన్నేళ్లుగా రైతులు దొడ్డు రకం పండించారు. 1001, 1010, ఐఆర్-64,118 వంటి రకాలను రైతులు సాగు చేసేవారు. విత్తనాల కొరత నెలకొని రైతులు అధిక ధరలకు కొనుగోలు చేయడానికి వెనుకాడేవారు కాదు. కానీ ఈ ఖరీఫ్ లో పరిస్థితి పూర్తిగా మా రిపోయింది. దొడ్డు రకం వరి పంటలు వేసేందుకు రైతులు వెను కాడుతున్నారు.

## ఓటమితో దిష్టి తీసినట్లు అయ్యింది

- జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్
- కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేసామన్న బాధలో ప్రజలు
- భారాసను తిరిగి గెలిపించాలని కోరుకుంటున్న తెలంగాణ
- త్వరలోనే ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వస్తాయి
- పలు జిల్లాల నేతల సమావేశంలో కెసిఆర్

**పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**గజ్వేల్,జూలై3(నినాదం):**

భారాస విజయ ప్రస్థానంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమితో దిష్టి తీసినట్లైందని మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లా నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతోందని ధ్వజమెత్తారు.

▸▸2లో..



### ఝార్కండ్ సీఎం చంపై సోరెన్ రాజీనామా..

**ఝార్కండ్,జూలై3(నినాదం):**



ఝార్కండ్ ముఖ్యమంత్రి పదవికి చంపై సోరెన్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. రాంచీలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు చంపై సోరెన్ తన రాజీనామాను సమర్పించారు. దీంతో ఝార్కండ్ ముక్తి మోర్చా అధ్యక్షు డు హేమంత్ సోరెన్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడానికి మార్గం సుగమం అయ్యింది.బుధవారం తెల్లవారుజామున చంపై సోరెన్ ఇంట్లో కూటమి నాయకులు, ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జేఎంఎం శాసనసభాపక్షనేతగా హేమంత్ సోరెన్‌ను ఎన్నుకోవాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

## కవిత కస్టడీ పొడిగింపు
### మనీష్ సిసోడియాకు కూడా అదే వర్తింపు
### 25 వరకు పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు



వివరాలు 2లో..



**జులై 12వరకు కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు**




## వ్యసనాలకు బానిసలైతే మోసాలకు గురవుతారు

**సైబర్ కేటుగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ఏసీపీ వెంకటరమణ**

**సైబర్ నేరాలు, డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన**

**గోదావరిఖని, జూలై3(నినాదం):**

చెడు వ్యసనాలకు బానిసలయితే సైబర్ మోసాలకు గురవుతారని రామగుండం సైబర్ సెక్యూరిటీ ఏసిపి ఎం వెంకటరమణ అన్నారు. పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ గోదావరిఖని లోని కాకతీయ జూనియర్ కళాశాల లో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.దీనికి ఏసిపి వెంకటరమణ ముఖ్యాతిధిగా హాజరై విద్యార్థులకు అవగాహణ కల్పించారు. రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. రోజు రోజుకూ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై దృష్టి సారించినట్లు ఏసిపి చెప్పారు. దీనిలో భాగంగానే గంజాయి, డ్రగ్స్ పై తగిన అవగాహన కల్పిస్తున్నామన్నారు.

▸▸2లో.



## విలీన మండలాలు
# విభజన చట్టంలో లేవు

**మొదటిపేజీ తరువాయి**

హరీష్ రావు కల్లిబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ తప్పిదాలు ఆయన్ని వెంటాడుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ డ్రామాలు ఆపాలన్నారు. త్వరలోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. గత సర్కార్ లక్ష కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీపై మాటతప్పేది లేదన్నారు. తాము ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. రైతు భరోసాపై కూడా కసరత్తు జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని చెప్పారు. ప్రజలు కట్టిన ప్రతీ పైసా రాష్ట్రాభివృద్ధికే ఉపయోగిస్తామన్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేసిన భారాస నేతలు మమ్మల్ని రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉంది. రైతు భరోసా మొత్తంతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రజలు కట్టిన పన్నులు ఎక్కడా వృథాగా పోకూడదనే ప్రతి పైసా జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నాం. రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీలో మా సొంత నిర్ణయాలు ఉండవు. అన్ని జిల్లాల్లో ప్రజలందరితో చర్చించిన తర్వాత ఓ నివేదిక తయారు చేస్తాం. దానిపై అసెంబ్లీలో చర్చ పెట్టిన తర్వాత విధివిధానాల ఖరారు ఉంటుంది. సంపద సృష్టించి ప్రజలకు పంచాలన్నదే మా ఆలోచన. రైతులు, పన్ను చెల్లింపుదారులు, మీడియా మిత్రులతో మాట్లాడి దీనిపై నిర్ణయం తీసుకుంటాం అని భట్టి తెలిపారు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై సర్వాత్ర ఆసక్తి నెలకొంది. ఈనెల 6వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం కానున్నారు. అయితే గురు శిష్యులు భేటీ కాబోతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి గురుశిష్యులు కాదని.. సహచరులని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని రేవంత్ చాలాసార్లు చెప్పారన్నారు. చంద్రబాబు ఏపీ సీఎం, రేవంత్ తెలంగాణ సీఎం అని తేల్చిచెప్పారు. చంద్రబాబు, రేవంత్ గురుశిష్యులు అనే వారివి అవగాహనలేని మాటలని కొట్టిపారేశారు. పదేండ్ల పెండిరగ్ సమస్యలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# సన్న రకాల వైపే రైతుల మొగ్గు

**మొదటిపేజీ తరువాయి**

దీనిపై పది రోజుల్లో ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం ఉందని తెలిసింది. మరోవైపు ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో పండించే సన్న ధాన్యంతో బియ్యం కొరత తీరుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**బహిరంగ మార్కెట్లో సన్న బియ్యానికి డిమాండ్**

మరోవైపు బహిరంగ మార్కెట్లో సమయానికి డిమాండ్ ఉంది. ధాన్యానికి క్వింటాలకు రూ.2500 ల దాకా ధర పలుకగా బియ్యానికి రూ.6 వేల నుంచి రూ. 7500 ల దాకా ధర ఉంది. ఈ నేపథ్యంలో అమ్ముకోవడానికి ఇబ్బంది ఉండదనే ఉద్దేశంతో సన్నాల వైపు ఆసక్తి చూపుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులకైనా అమ్ము కోవచ్చని రైతులు భావిస్తున్నారు. లేదంటే ధాన్యం మర పట్టించి బియ్యం కూడా అమ్ముకునే అవకాశం కూడా ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే బోర్లు, బావుల కింద రైతులు వరి నారు పోసిన రైతులు సన్నాలను ఎంచుకున్నారు. వరుణుడు ముఖం చాటేయడంతో చెరువుల కింద మాత్రం వరి నార్లు పోయడం కొంత ఆలస్యమైంది. ఇప్పటికే 50 శాతం పైగా రైతులు విత్తనాలు కొనుగోలు చేశారు. ఇందులో అధిక శాతం బీపీటీ, ఆర్ఎన్ఆర్,1224, 1282, జేజే ఎల్, తదితర రకాలు ఉన్నాయి. సన్న రకాల డిమాండ్ పెరగడంతో విత్తన కంపెనీలు కూడా 25 కిలోల సంచికి రూ.100-120 ల దాకా ధరలు పెంచాయి.

# కలెక్టర్ విధులకు ఆటంకం

**మొదటిపేజీ తరువాయి**

జడ్పీ సమావేశం నుంచి తన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా వెళ్తున్నారంటూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మంగళవారం అడ్డుకున్నారు. ఆమె వెళ్లే మార్గంలో నేలపై బైఠాయించి నిరసన తెలిపారు. కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జడ్పీ ఛైర్‌పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన జరిగిన చివరి సర్వసభ్య సమావేశానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఇతర అధికారులు హాజరయ్యారు. జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలతోపాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల హుజూరాబాద్ నియోజకవర్గంలో మండల విద్యాధికారులతో ఎమ్మెల్యే హోదాలో తాను విద్యాశాఖ ప్రగతిపై సమీక్ష నిర్వహించానని.. అందులో పాల్గొన్న ఎంఈవోలకు జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు మెమోలు జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యేతోపాటు భారాస జడ్పీటీసీలంతా డీఈవోను సస్పెండ్ చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. దీనిపై కలెక్టర్ సమాధానం చెప్పాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. సభలో ఆందోళన పెరుగుతుండడంతో కలెక్టర్ పమేలా సత్పతి తన కుర్చీలో నుంచి లేచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించగా ఎమ్మెల్యే ఆమె ఎదుట నేలపై బైఠాయించారు. కొద్దిసేపు పోలీసులకు ఆయనకు మధ్య వాగ్వాదం జరిగింది. కలెక్టర్ వెళ్లిన తర్వాత సభలో ఎమ్మెల్యే, కాంగ్రెస్ జడ్పీటీసీ సభ్యులు పరస్పర విమర్శలు చేసుకున్నారు.

# కౌశిక్ రెడ్డిపై కేసు దుర్మార్గం

**మొదటిపేజీ తరువాయి**

ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు భయపడరన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండిరచారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను బెదిరించే ఉద్దేశంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా పాలనంటే ప్రశ్నించే ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టటమేనా..? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ మేరకు ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలను జడ్పీ సమావేశం దృష్టికి తీసుకురావటమే కౌశిక్ రెడ్డి చేసిన నేరమా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలతోపాటు తరగతి గదులలో పారిశుద్ధ్య నిర్వహణ, వసతుల కల్పనపైన మండల విద్యాధికారితో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించటం తప్పా అని ప్రశ్నించారు. ఈ సమావేశానికి ఎందుకు హాజరయ్యారంటూ మండల విద్యాధికారులకు డీఈవో అక్రమంగా నోటీసులు ఇవ్వటమేమిటని అన్నారు. ప్రభుత్వాధికారి అయిన డీఈవో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలాగ వ్యవహరిస్తున్నారనే అంశాన్ని జడ్పీ సమావేశంలో కౌశిక్ లేవనెత్తారని కేటీఆర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేగా తనకున్న అధికారాల మేరకు సమావేశం నిర్వహించటానికి కూడా హక్కు లేదా..? అని ప్రశ్నించారు. దళిత బంధు చెక్కుల పంపిణీతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రిలో కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, మహిళల కోసం అదనంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్టును నియమించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ అడిగారని, ఇది కూడా నేరమేనా..? అని కేటీఆర్ నిలదీశారు. జడ్పీ సమావేశంలో కలెక్టర్ పట్టించుకోకపోవటంతో నిరసన తెలిపే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక ప్రజాప్రతినిధికే నిరసన తెలిపే హక్కు లేదా అని కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేసిన అంశాలపై దృష్టి పెట్టాల్సింది పోయి ప్రతిపక్షాల నోరు మూయించాలనే కుట్రతో అక్రమ కేసులకు తెరతీస్తున్నారన్నారని విమర్శించారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితోనే ఈ కేసు పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసు బనాయించటం దుర్మార్గ పూరిత చర్య అని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే కేసును ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కౌశిక్ రెడ్డి నియోజకవర్గం లోనే ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నారని, ప్రభుత్వ పెద్దల అవినీతి బాగోతం, అక్రమాలను బయటికి తెస్తున్నారని, అందుకే కేసుల ద్వారా ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసున్నారని విమర్శించారు.

# హాథ్రస్ ఘటనలో 121కి చేరిన మృతుల సంఖ్య

**మొదటిపేజీ తరువాయి**

కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించి తర్వాత ఎస్సైగా ప్రమోషన్ పొందాడు. 12 పోలీస్ స్టేషన్లతో పాటు, స్థానిక ఇంటిలిజెన్స్ యూనిట్‌లో కూడా పనిచేశారు. భోలే బాబా భక్తుల్లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు ప్రముఖ నాయకులు కూడా ఉన్నారని విచారణలో గుర్తించారు. ఘటనా స్థలంలో డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ టీం పరిశీలించాయి. గత కొన్ని రోజులుగా హాథ్రస్ జిల్లా ఫుల్‌రయీ గ్రామంలో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి నిన్నే చివరి రోజు. దీంతో బాబాను దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రమాదాని ప్రధాన కారణం.. బాబా పాదాల దగ్గర మట్టిని సేకరించేందుకు భక్తుల ఎగబడ్డారు. దీంతో.. ఒకరిపై ఒకరు పడి తొక్కిసలాట జరిగింది. ఊపిరాడక చాలా మంది మృతి చెందారు. అయితే.. మొదట మృతుల సంఖ్య ఇంత పెద్ద మొత్తంలో ఉంటుందని ఎవరూ ఊహించలేదు. కానీ.. తొక్కిసలాట జరిగిన దగ్గర మృతదేహాలను వెలికితీస్తే పదుల సంఖ్యల వస్తూనే ఉన్నాయి. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించగా.. కొంతమంది చికిత్స పొందుతూ మృతి చెందారు.మంగళవారం (జూలై 2) భోలే బాబా గంటన్నరపాటు ఈ కార్యక్రమం నిర్వహించాడు. ఆ తర్వాత బయలుదేరిన సమయంలో ఆయన పాదాలను తాకడానికి భక్తులు ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట జరిగింది. మైదానం చిత్తడిగా ఉండటంతో మరింత ప్రమాదకరంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రౌండ్‌లో.. దానికి కెపాసిటీకి మించి భక్తులు వచ్చారు. భక్తులకు సరిపడా ఏర్పాట్లు కూడా లేవు. నిన్న సాయంత్రం మూడున్నర గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సత్సంగ్ నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. యూపీ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల పరిహారాన్ని ప్రకటించింది. లోక్ సభ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే ఈ ఘటన జరిగింది. సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తున్నపుడే ఘటన గురించి తెలియడంతో ఆయన వెంటనే సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు కేంద్రం ప్రభుత్వం తరుపున 2 లక్షల రూపాయల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవేదన వ్యక్తం చేశారు. తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇండియా కూటమి శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గోవాలని రాహుల్ గాంధీ సూచించారు. ప్రతీఏటా భోలే బాబా సత్సంగ్ పేరుతో ఒక కార్యక్రమం నిర్వహిస్తాడు. గతంలో కూడా భోలే బాబా నిబంధనలను ఉల్లంఘించాడు. 50 మందితో సత్సంగ్ నిర్వహించేందుకు నామమాత్రపు అనుమతులు తీసుకుని.. 50 వేల మందితో నిర్వహించాడు. ఈసారి 80 వేల మందితో సత్సంగ్ నిర్వహించేందుకు అనుమతులు తీసుకోగా.. రెండున్నర లక్షల మందికి పైగా హాజరయ్యారు. తొక్కిసలాట జరిగి.. వచ్చినవారిలో అనేకమంది మరణి



స్తుండగా.. ఆధారాలను అంతం చేసేందుకు కుట్రపన్నినట్లు తెలుస్తోంది. సత్సంగ్ నిర్వాహకులలో ఐదు గురిపై కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ చేశారు. కానీ.. వారిలో భోలేబాబా పేరులేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషాదకరమైన ఘటనపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ''ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఘోర ప్రమాదంపై అత్యంత హృదయపూర్వక సంతాపాన్ని అంగీకరించండి'' అని పుతిన్ సందేశాన్ని రాయబార కార్యాలయం జోడిరచింది. ''ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర మనోవేదనకు గురిచేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను'' అని విదేశాంగ మంత్రి జైశంకర్ ట్వీట్ చేశారు.

# అమెరికాలో బెరిల్ హరికేన్ భీభత్సం

### గంటకు 150 కిలోమీటర్ల వేగంతో తీవ్రమైన గాలులు
### చాలా ప్రాంతాల్లో తీవ్ర నష్టం, ప్రాణ నష్టం

**బార్బిడోసియా:** అమెరికాలో బెరిల్ హరికేన్ మంగళవారం భీభత్సం సృష్టిసంచింది. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో తీవ్రమైన గాలులతో వీయడంతో చాలా ప్రాంతాల్లో తీవ్ర నష్టం, ప్రాణ నష్టం జరిగింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఇంతటి భారీ బెరిల్ హరికేన్ ఇదేనని అక్కడి అధికారులు వెల్లడిరచారు. బార్బిడోసియాతో పాటు సైయింట్ లూసియా, గ్రెనడా వంటి ప్రాంతాలపై ఎక్కువగా బెరిల్ హరికేన్ పంజా విసరడంతో పూర్తిగా ఇళ్లు ధ్వసం అయ్యాయి. కరేబియన్ ద్వీపకల్పంలో ఒక్కటైన ఐలాండ్ అనే ప్రాంతంలో దాదాపు 3000 వేల గృహాలు ఉన్నాయి. బెరిల్ హరికేన్ భీభత్సం సృష్టించడంతో సుమారు ఆ ప్రాంతం అంతా కనుమరుగైందనే చెప్పాలి. తుఫాను ప్రభావంతో ఈ దీవిలో కనీసం 6మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ వృక్షాలు నేలకూరాయి.బార్బిడోస్ లోని బ్రిడ్జిటౌన్లు అక్కడ ప్రాంతాలు జలమయమయ్యాయి. సెయింట్ విన్సెంట్ లోని భీకరమైన గాలులతో ఇళ్ల పైకప్పులు ఎగిపోయాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అధికారులు వెల్లడిరచారు. ఆగ్నేయ ద్వీపాలలోని రెస్క్యూ సిబ్బంది గ్రెనడాలోని కారియాకౌ ద్వీపంలో సహాయక చర్యలు చేపడుతున్నారు. తుఫాను ప్రభావంతో జమైకాలోని కింగ్‌స్టన్‌కు తూర్పు-ఆగ్నేయంగా 480 కి.మీ. గంటకు 240 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, గంటకు 35 కి.మీ వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతోందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తుఫానులో చిక్కుకున్న అనేక ప్రాంతాలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.తుఫాను ప్రభావంతో తీవ్రమైన నష్టం జరిగింది. ఇది మళ్లీ పునర్‌నిర్మాణానికి ఎక్కువ డాలర్లు ఖర్చు అయ్యే అవకాసం ఉందని పూర్తిగా మళ్లీ యథావిదిస్థానానికి తీసుకురావాలంటే ఏడాది కాలం పడుతుందని అక్కడి ప్రభుత్వం అంచనా వేసింది. ఇదిలా ఉంటే.. అక్కడ భీకర బార్బడోస్ తుఫానులో చిక్కుకుపోయిన టీమ్ ఇండియాను తీసుకువచ్చేందుకు బీసీసీఐ స్పెషల్ ఫ్లయిట్ ను పంపించింది.

# ఇరు రాష్ట్రాల ముఖ్యంత్రుల చర్చలు
### ఏర్పాట్లను పరిశీలించిన భట్టి

హైదరాబాద్: విభజన సమస్యలపై ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంల మధ్య భేటీ జరగనుండడంతో ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 6న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ లో ప్రజాభవన్ లో భేటీ కానున్న నేపథ్యంలో సమావేశ ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు. సిఎస్ శాంతి కుమారి, ఇతర అధికారులతో కలసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే చర్చించాల్సిన అంశాలపై నివేదికను సిఎస్ సిద్దం చేశారు. భట్టితోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధ విభాగాల అధికారులు ప్రజా భవన్ ను సందర్శించారు. సజావుగా ఏర్పాట్లు చేయాలని ఆయా విభాగాల అధికారులకు ఆయన సూచనలు చేశారు.



## వ్యసనాలకు బానిసలైతే
# మోసాలకు గురవుతారు

**మొదటిపేజీ తరువాయి**

ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు పెరుగుతుండటంతో ఈ మోసాలు పెరుగుతున్నాయని వారి ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని సూచించారు. చిన్న పాటి విషయాలకే ఒత్తిడికి లోనై క్షణికావేశంలో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. తర్వాత తన కుటుంబ సభ్యులు పడే బాధను విద్యార్థులకు గుర్తుచేసారు. ఎలాంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. మంచి నడవడికపైనే జీవితం ఆధారపడిఉందని, యువత చెడు వ్యసనాలకు అలవాటుపడి చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని ఎసిపి గుర్తు చేశార. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది వెంకటేష్, కుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటమితో దిష్టి తీసినట్లు అయ్యింది



**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేశామనే విషయం ప్రజలకు అర్థమైందన్నారు. భారాసను తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తితో ఉన్నారని, ఆ విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణ కూడగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తనను కలిసేందుకు ముందస్తు సమాచారంతో మాత్రమే రావాలని సూచించారు. వారానికి రెండు నియోజకవర్గాల పేర్లు చెబుతానని, చెప్పిన వాళ్లు మాత్రమే వస్తే వారితో మనస్ఫూర్తిగా మాట్లాడతానని తెలిపారు. రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయగాథలు లేవని.. తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే కాదని, ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎలాంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం తనను కలిసేందుకు మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ అస్థిత్వమే ప్రమాదంలో పడిన దిక్కుమొక్కు లేని చివరిదశ ఉద్యమకాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన, అటునుంచి పదేండ్ల ప్రగతి పాలన దాకా తాను ఎదుర్కున్న కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణను అష్ట దిగ్బంధనం చేసిన సమైక్యవాద శక్తులు, వారి మీడియాతో సహా సమస్త రంగాలు.. వాళ్లు రాసిందే రాత గీసిందే గీతగా నడిచేదని గుర్తుచేశారు. అత్యంత శక్తివంతమైన ఆంధ్రా వ్యవస్థలను తట్టుకుంటూ, తెలంగాణ వ్యతిరేకతకు, సమైక్యవాదానికి సింబాలిక్‌గా ఉన్న నాటి పాలకుడు చంద్రబాబు నాయుడును ఎదిరించి నిలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. అలాంటి సమైక్యవాద కుటిల వ్యవస్థలనే బద్దలుకొట్టి తెలంగాణను సాధించి.. కలబడి నిలబడిన తెలంగాణ సమాజం, భవిష్యత్తులో ఎలాంటి ప్రతిబంధక పరిస్థితులనైనా అధిగమిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం మనకు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందని కార్యకర్తల జై తెలంగాణ నినాదాల నడుమ కేసీఆర్ ప్రకటించారు. శత్రువుల ప్రత్యర్థుల కుటిల యత్నాలను అధిగమిస్తూ అప్రతిహతంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ విజయ ప్రస్థానంలో నిన్నటి ఓటమితో దిష్టి తీసినట్టయిందని, తిరిగి పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణను కూడగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన అలవిగాని హామీలు అమలు చేయడం చేతగాక పలురకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు, ఓటేసి పొరపాటు చేశామని నాలుక కరుసుకుంటున్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో మున్నెన్నడూ లేనివిధంగా ప్రశాంతమైన పాలన ద్వారా పదేండ్లపాటు సంక్షేమం అభివృద్ధిని అందిస్తూ అన్ని తీర్లా అండగా నిలబడ్డ బీఆర్ఎస్ పార్టీని తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా నడస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగబడే రోజులు త్వరలోనే రానున్నాయని స్పష్టం చేశారు. తన చేష్టలతో తానే ప్రజల చేత ఛీ కొట్టించుకోవడమే 50 ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ, ఈ నేపథ్యంలో ప్రజలు అనతికాలంలోనీ కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని సోదాహరణలతో కేసీఆర్ వివరించారు. 'మరికొద్ది రోజుల్లోనే టార్చ్‌లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని' కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేస్తూ, అప్పడిదాక ఓపికతో ప్రజా సమస్యలపైన పోరాడుతూ వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తక్కెళ్ల పల్లి రవీందర్ రావు, కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జీవన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీతా రెడ్డి, నలమోతు భాస్కర్ రావు, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, బూడిద భిక్షమయ్య గౌడ్, కంచర్ల కృష్ణారెడ్డి, తిప్పన విజయ సింహా రెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# కవిత కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ :**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. ఢల్లీ లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో జులై 25వ తేదీ వరకు కవిత, మనీష్ సిసోడియా కస్టడీ పొడిగిస్తున్నట్లు రౌస్ అవెన్యూ కోర్టు వెల్లడిరచింది. ఈడీ కేసులో బుధవారంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఢల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జ్యూడిషిల్ కస్టడీ ముగిసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవిత, మనీష్ సిసోడియాను కోర్టు ముందు అధికారులు హాజరు పరిచారు. తదుపరి విచారణ జూలై 25వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా గత మూడు నెలల నుంచి కవిత తీహార్ జైల్లో ఉంటున్నారు. ఢల్లీ మద్యం విధానం కేసులో కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌ను ఢల్లీ హైకోర్టు రెండు రోజుల క్రితం తిరస్కరించిన సంగతి తెలిసిందే. సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో ఊరట ఇవ్వాలని, బెయిల్ మంజూరు చేయాలని కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను న్యాయస్థానం తిరస్కరించింది. సీబీఐ, ఈడీ వాదనలతో న్యాయస్థానం ఏకీభవిస్తూ బెయిల్‌ను ఇవ్వలేమని చెప్పింది. హైకోర్టు బెయిల్ తిరస్కరించిన నేపథ్యంలో కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నది. ఢల్లీ మద్యం విధానం కుంభకోణంలో అరెస్టయి తిహాడ్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ దొరుకుతుందన్న ఆశలు అడియాసలుగానే మారుతున్నాయి. అయితే కవిత.. ఈడీ, సీబీఐ కేసులకు సంబంధించి ఆమె పెట్టుకున్న బెయిల్ పిటిషన్లను ఈ నెల 1న ఢల్లీ హైకోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మహిళ అనే కారణంతో కవితపై సానుభూతి చూపలేమని కోర్టు స్పష్టం చేసింది. ఒక విద్యావంతురాలిగా పలుకుబడి కలిగిన మహిళగా ఆమె చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన విషయాన్ని గుర్తుంచుకోవాలని ఢల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. కాబట్టి ఈ కేసులో కవిత పాత్రతో పాటు ఆమెకు వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాల ఆధారంగా ఆమెకు బెయిల్ ఇవ్వాలా.. వద్దా? అనే నిర్ణయముంటుందని వెల్లడిరచింది. ఈడీ సేకరించిన సాక్ష్యాలను బట్టి ఢల్లీలో కొత్త మద్యం విధానం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కవిత కూడా ఒకరని..ఈ కేసులో మరికొందరు నిందితులు కూడా ఆమె తరఫునే పనిచేశారని తేలిందని హైకోర్టు పేర్కొంది. ఫలితంగా ఆమెను ఓ నిస్సహాయ మహిళగా భావించలేమని కోర్టు స్పష్టం చేస్తూ ఆమె బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది.

**జులై 12వరకు కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు**

ఢల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మరోసారి నిరాశ ఎదురైంది. ఢల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్ కస్టడీ జులై 12 వరకు పొడిగిస్తూ రూజ్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాగా గత శనివారం సీబీఐ కేసులో కేజ్రీవాల్ కస్టడీని జులై 12 వరకు పొడిగిస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది. సీబీఐ కేజ్రీవాల్‌ను జూన్ 26న అరెస్ట్ చేసింది. ఈ ఉదయం, కేజ్రీవాల్ తనపై సీబీఐ కేసుకు సంబంధించి ఢల్లీ హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 41ను పాటించకుండా కేజ్రీవాల్‌ను అక్రమ కస్టడీలోకి తీసుకున్నారని ఆరోపిస్తూ బెయిల్ పిటిషన్‌ను గురువారం లిస్ట్ చేయాలని అతని న్యాయవాది రజత్ భరద్వాజ్ కోర్టును కోరారు. అయితే ఈ పిటిషన్‌పై స్పందించిన కోర్టు శుక్రవారం జాబితా చేసింది. మనీలాండరింగ్ కేసుకు సంబంధించి మార్చి 21న ఈడీ ఢల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది. గత నెల 20న రూజ్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు చేయగా ఢల్లీ హైకోర్టు స్టే విధించింది.

# ప్రజా స్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా...?

- ప్రతిపక్షాల గొంత నొక్కడం మంచి పద్ధతి కాదు
- కరీంనగర్ జిల్లా చరిత్రలో ఇప్పటివరకు ఇలాంటి కేసు నమోదు కాలేదు
- ఏవైనా సమస్యలు ఉంటే ప్రస్థావించే బాధ్యత మాపై ఉంటుంది
- మాజీ మంత్రి గంగుల కామలాకర్, శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి



**కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్):** మేము శాసనసభ్యులు. ప్రజలచే ఎన్నికయ్యం . ఏవైనా సమస్యలు ఉంటే ప్రస్తావించాల్సిన బాధ్యత మాపై ఉంటుందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.గంగుల మాట్లాడుతూ,నిన్న జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్కడ ఇటీవల జరిగిన ఎంఈఓ లను బాధ్యతలనుంచి తప్పించి విషయమై దళిత బంధు విషయాన్ని, ఆసుపత్రి విషయాన్ని ప్రస్తావించారు. తమ విధులకు ఆటంకం కలిగించారని జిల్లా పరిషత్ సీఈవో పోలీసులకు ఫిర్యాదు చేయడం క్రిమినల్ కేసు నమోదు చేయడం చాలా దురదృష్టకరం. కరీంనగర్ జిల్లా చరిత్రలో ఇప్పటివరకు ఇలాంటి కేసు నమోదు కాలేదు. నేను కూడా గతంలో మంత్రిగా పనిచేశాను. జీవన్ రెడ్డి కూడా మంత్రిగా పనిచేశారు. గతంలో జిల్లా పరిషత్ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జీవన్ రెడ్డి శ్రీధర్ బాబు ఎన్నో సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. గట్టిగా మాట్లాడారు. కానీ ఏనాడు మేము కేసులు పెట్టలేదు. కౌశిక్ రెడ్డి మాట్లాడింది, జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బయట కాదు. మాకు మాట్లాడే హక్కు లేదా ఎఫ్ఐఆర్ ఎలా చేస్తారు ప్రజా సమస్యలు సభ దృష్టికి తీసుకువస్తే గొంతు నొక్కేస్తారా అని మండి పడ్డ గంగుల కరీంనగర్ పోలీసు కమిషనర్ కు ఈ రోజు పిర్యాదు చేశాం ఈ విషయాన్ని ఆలోచించి విచారణ చేయాలి. ఎవరిది తప్పైతే వారిని శిక్షించాలి. విచారణ చేయాలని సిపి ని కోరాం. సిపి కూడా సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను సమానంగా చూడాలని సిపి ని కోరాం. సిపి పై నమ్మకం ఉంది న్యాయం చేస్తారని భావిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుతున్నాం.. సీఎం గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై కక్షసాధింపులు ఉండవని ప్రకటించారు. కానీ ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో జరుగుతున్నది ఏమిటి ప్రశ్నించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి ఈరోజు కరీంనగర్ పోలీసు కమిషనర్ను కలిసాము నిన్న కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశంలో మీడియా సాక్షిగా నేను కొన్ని ప్రశ్నలు లేవనెత్తాను హుజురాబాద్ లో నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించాను. దీనికి ఎంఈఓ లతోపాటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు హాజరయ్యారు. అయితే ఈ సమావేశానికి ఎలా హాజరయ్యారంటూ కరీంనగర్ డీఈవో ఎంఈఓ లకు నోటీసు అందజేశారు. ఇది చాలా బాధాకరం.గతంలో మంత్రిగా గంగుల కమలాకర్ ఉన్నప్పుడు కరీంనగర్ జిల్లా కేంద్రంలో పాఠశాలలో పున ప్రారంభమయ్యే ముందు విద్యాశాఖ రివ్యూ మీటింగ్ ప్రతి ఏడాది నిర్వహించేవారు. కానీ ఇక్కడ మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహించకుండా విద్యార్థుల సమస్యలు పాఠశాలలు గాలికి వదిలేశారు. కానీ నేను హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక బాధ్యత కలిగిన శాసనసభ్యునిగా సమీక్ష సమావేశం నిర్వహిస్తే విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటే ఎంఈఓ లకు నోటీసులు పంపించడం ఎంతవరకు సమంజసం కాదన్నారు.ఈ విషయమై నేను జిల్లా పరిషత్ సమావేశంలో ప్రస్తావిస్తే అధికారులు పారిపోయారు. అధికారులు మేము అడిగిన ప్రశ్నలకు సమాధాన చెప్పలేక పోతే ఎందుకు తప్పుడు పనులు చేస్తున్నారని ప్రశ్నిస్తున్న.. అధికారులు సమాధానం లేకనే అక్కడి నుండి నిష్క్రమించారు. ఇలాంటి పరిస్థితిని అధికారులు ఎందుకు కొని తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వాలు ఏవైనా ఉండొచ్చు కానీ అధికారులు నిబంధనల ప్రకారం చట్ట ప్రకారం ఈ విధంగా ఉంటే ఆ విధంగా చేయాలి,అధికారులు తమ మనస్సాక్షిగా ఈ విషయమై ఆలోచన చేసుకోవాలి జెడ్పీ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షత వహిస్తారు. చైర్మన్ ఆదేశాలు లేకుండా సీఈఓ ఎలా పోలీసులకు ఫిర్యాదు చేస్తారు.ఒక శాసనసభ్యునిగా అసెంబ్లీలో జిల్లా పరిషత్ సమావేశాల్లో నా గళాన్ని వినిపించే హక్కు, సమస్యలను ప్రస్తావించే బాధ్యత నాకు ఉంది దాన్ని మీరు ఎలా కాలరాస్తారా నేను సమస్యలనే జిల్లా పరిషత్ సమావేశంలో ప్రస్తావించాను. కూడా స్పీకర్ ని కలిసి ప్రివిలైజ్ మోషన్ డీఈవో పై సీఈవో పై మూవ్ చేస్తాను. ఈ విషయమై అసెంబ్లీలో కూడా లేవనెత్తుతా. ప్రభుత్వాన్ని నిలదీస్తాం.ఖచ్చితంగా మాజీమంత్రి గంగుల కమలాకర్ వినోద్ కుమార్ ల నాయకత్వంలో పోరాడతాం అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Canara Bank (A Government of India Undertaking) सिंडिकेट Syndicate
దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ (1179): రీజనల్ ఆఫీస్ సౌత్, సాయిబాబా టెంపుల్ దగ్గర, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, టెలిఫోన్: 040-23438701, cb1179@canarabank.com

**వాహనాల ఆఫ్‌లైన్ వేలం అమ్మకపు నోటీసు**

కెనరా బ్యాంక్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్, హైదరాబాద్, తెలంగాణ-500060 వారిచే వేలం వేయబడుతున్న దిగువ తెలిపిన వాహనములను కొనుగోలు చేయుటకు ప్రజల నుండి ఆఫర్లు కోరబడుతున్నవి.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా రుణగ్రహీత(ల)కు మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా అధీకృత అధికారి, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ వారికి తనఖాపెట్టబడిన/చార్జ్ చేయబడిన మరియు వారిచే నిర్మాణాత్మకముగా మరియు భౌతికముగా వారు స్వాధీనముచేసుకొనబడిన చరాస్తు/లను; వారు పొందిన రుణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున శ్రీ మద్రికంటి శ్రీనివాస్ రావు (రుణగ్రహీత) & జక్క సీతారాం రెడ్డి (హామీదారు) నుండి కెనరా బ్యాంక్ యొక్క దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌కు రావలసిన బకాయి మొత్తం రూ. 5,30,556.89 వసూలు చేసుకొను నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన దిగువ పేర్కొనబడిన వాహనమును "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" అక్కడ ఏది ఉంటే అది" మరియు "ఏదున్నదో అది మొత్తం" ప్రాతిపదికన 19.07.2024న బ్రాంచ్ ఆవరణములో విక్రయించబడును (03.07.2024 నాటికి ఒప్పందం బకాయిలు మరియు తదుపరి వడ్డీ అదనము). వాహనము యొక్క వివరాలు దిగువ వివరించబడినవి.

| లాట్ నెం. | వివరములు | రిజర్వు ధర | బయానా మొత్తం |
|---|---|---|---|
| 1 | VOLKSWAGEN VENTO 1.5 TDI MT - HIGHLINE BSIV - 10/2016 Chasis No: MEXK16606HT059183 Engine Number: CWX142381 Registration No: TS 11 EK 0018 | రూ. 3,00,000/- | రూ. 30,000/- |

1. పైన తెలిపిన బయానా మొత్తం డిపాజిట్ తేది: 18.07.2024న సా. 04.00 గం॥లకు లేదా అంతకంటే ముందుగా జమచేయవలెను. ఖాతా నెం. 209272434, IFSC కోడ్: CNRB0001179, కెనరా బ్యాంక్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్, హైదరాబాద్‌కు డిపాజిట్ చేయవలెను.
2. దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్, సాయిబాబా టెంపుల్ ప్రక్కన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060 వారిచే వాహనము యొక్క ఆఫ్‌లైన్ వేలం 19.07.2024న సా. 04.00 గం॥ల నుండి 05.00 గం॥ల మధ్య నిర్వహించబడుతుంది.
3. బిడ్డు దాఖలు ముందే వాహనము తనిఖీ చేసుకొని తమంతట తాము సంతృప్తి చెందడం ఆసక్తి గల బిడ్డరుదే బాధ్యత.
4. బిడ్డు దరఖాస్తుతో పాటు ఉద్దేశించిన బిడ్డరు కెవైసి పత్రాలను సమర్పించవలెను.
5. పైన పేర్కొన్న రిజర్వు ధర నుండి వేలం పాట ప్రారంభమవుతుంది. బిడ్డరు తమ ఆఫర్‌లను రూ. 5000/- గుణిజాలతో పెంచుకోవాలి. ఆఫ్‌లైన్ వేలం ద్వారా ముగిసిన తరువాత అత్యధిక బిడ్డు (రిజర్వు ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డరు విజయవంతమైన బిడ్డరుగా ప్రకటించబడతారు. సెక్యూర్డ్ రుణదాతచే నిర్ధారించబడిన తరువాత విజయవంతమైన బిడ్డరుకు అనుకూలంగా నిర్ధారించబడుతుంది.
6. విజయవంతమైన బిడ్డరు ఆఫ్‌లైన్ వేలం తేదీ నుండి 2 రోజులలోపు మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. లేనియెడల బయానా మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఎట్టి పరిస్థితులలోను తిరిగి చెల్లించబడదు.
7. అధీకృత అధికారి ఆఫ్‌లైన్ వేలం యొక్క నిబంధనలు మరియు షరతులను ఎటువంటి కారణం తెలియజేయకుండా వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా మార్పుటకు హక్కును కలిగి ఉంటారు.
8. తదుప రివివరాల కోసం దయచేసి అధీకృత అధికారి, కెనరాబ్యాంక్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్, ఫోన్ నెం. 7382932171 వద్ద సంప్రదించవచ్చును.
9. వాహనం డెలివరీ అయ్యే వరకు పార్కింగ్ చార్జీలు బిడ్డరే భరించవలెను.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 03.07.2024 — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

HDB FINANCIAL SERVICES
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1. ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించబడినదని సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసును రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా రుణగ్రహీతలైన మీకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన చెల్లించవలసిన రుణ బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో కంపెనీకి రావలసిన వడ్డీ మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం రాబట్టుకొనుటకు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద తమకు గల పూర్తి హక్కులు వినియోగించుకొని క్రింద తెలిపిన సెక్యూరిటీలపై తగు విధముగా వ్యవహరించుటకు మీ పై ముందుకుసాగును. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు నోటీసు అందజేయడమైనదని ప్రత్యేకంగా తెలియజేయాలసిన అవసరం లేదు.

| క్ర.సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నెం. | ఎన్‌పిఏ తేది/ డిమాండ్ నోటీసు తేది | తేది నాటికి రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1. హీర ఇంజనీరింగ్ వర్క్స్, ఇం.నెం. 18-3-498/11, లక్ష్మీ నగర్, అలియాబాద్, సంతోషి మాత టెంపుల్ దగ్గర, హైదరాబాద్-500023, తెలంగాణ. 2. ఆగిళ్ళ రేణుకు, ఇం.నెం. 18-5-852, మైకాల్ బండ, లాల్‌దర్వాజ, సెయింట్ అర్విందో స్కూల్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500065. 3. నాగిళ్ళ శ్రీధర్, ఇం.నెం. 18-5-852, మైకాల్ బండ, లాల్‌దర్వాజ, సెయింట్ అర్విందో స్కూల్ దగ్గర, హైదరాబాద్- 500065, తెలంగాణ. | 9911683 | ఎన్‌పిఏ తేది: 04.05.2024 డిమాండ్ నోటీసు తేది: 13.06.2024 | తేది: 12.06.2024 నాటికి రూ. 27,72,480.22 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥. |

**సెక్యూరిటీల షెడ్యూల్-1:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, లాల్‌దర్వాజ బయటివైపు, మైకాల్ బండ వద్ద బ్లాక్ నెం. 5 & వార్డు నెం. 18లో ఐ.ఎ.సి.సి. నందు 181.34 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 152.04 చ॥మీ॥ల విస్తీర్ణము నందు 350 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో కలిగి ఉన్న మున్సిపల్ ఇంటి నెం. 18-5-852 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి గృహము నెం. 18-5-853, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** పొరుగువారి గృహము ఇం.నెం. 18-5-851, పడమర: రోడ్డు.

తేది: 03.07.2024, ప్రదేశం: హైదరాబాద్. — సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాడి దిష్టి బొమ్మ దహనం

**కౌశిక్ రెడ్డినీ భరతం పడతాం : బీసీ సంఘాల హెచ్చరిక**



**కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్):** బీసీ సంఘాల ఆధ్వ ర్యంలో స్థానిక తెలంగాణ చౌక్‌లో పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్య గౌడ్ ఆధ్వర్యంలో తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి పర్శరాం గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ, బాధ్యతగల ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి పాడి కౌశిక్ రెడ్డి అగ్ర వర్ణాల అహంకారంతో జిల్లా పరిషత్ సమావేశంలో బీసీ. ప్రజా ప్రతినిది అయిన గీకురు రవీందర్ ను అసభ్య పదజాలంతో ఒక బాధ్యతగల ఎమ్మెల్యే కాకుండా ఒక వీధి రౌడీలా ప్రవర్తించి ఇష్టాను సారంగా మాట్లాడడం జరిగింది, వెంటనే బీసీ ప్రజాప్రతి నిధులకు క్షమాపణ చెప్పాలని బీసీ సంఘాల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. జనాభాలో 50% ఉన్న బీసీలు ఓట్లు వేస్తేనే ఎమ్మెల్యే గా గెలిచారు అలా గెలిపించిన బీసీ కులాలను అవమానపరచడం దురదృష్టకరం బీసీలంతా ఏకమై ఇలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనే వరకు పోరాటం చేయా లని, ఆయన ఎమ్మెల్యే పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయా లని బీసీ సంఘాల ద్వారా గవర్నర్ గారిని కలిసి కోరడం జరు గుతుంది. వెంటనే బీసీలకు క్షమాపణ చెప్పాలని లేదా నాలుక కొస్తామని నీ ఇంటిని ముట్టడిస్తామని, బయట రోడ్లు ఎక్కకుం డా చేస్తామని బీసీ సంఘాలు హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి మాచర్ల అంజయ్య గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు జి.ఎస్. ఆనంద్, రంగు సంపత్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్లు రాజు, ప్రధానకా ర్యదర్శి దొగ్గలి శ్రీధర్, ఉపాధ్యక్షులు పెంట శ్రీనివాస్, మంతెన కిరణ్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు సంజీవ్, బీసీ సంఘాల నాయ కులు గొడిశేల రమేష్ గౌడ్, బొయిని ప్రశాంత్, తల్లపల్లి మహేష్. అజయ్, గోపాతి రాకేష్, జక్కులసందీప్ బిసి సంఘాల పాల్గొన్నారు.

**DOCUMENT LOST**

I, AFROJAHMAD MOHAMMED submitted that I have obtained original house registered documents No. 7072/2018. D.No. 9-4-134/B/27/B/3/1, Nadeem Colony, Tolichowki, Hyderabad was lost me on 15-06-2024 while I was travelling from Seetharam puram, Miryalaguda to RTC Busstand, Miryalaguda on my brother motor cycle and I lost those documents on the way. If anybody found please contact.
✆ 8790270006

## పదవికే విరమణ కాని.. ప్రజల సేవకు కాదు

**ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్**



**కేసముద్రం, జులై 3 (నినాదం న్యూస్):** పదవి కే విరమణ కాని.. ప్రజల సేవకు కాదు అని కేసముద్రం ఎంపీపీ వోలం చంద్రమోహన్ అన్నారు, బుధ వారం నాడు మండల పరిషత్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమా వేశం కు ఎంపీపీ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు. 2019 లో జరిగిన ఎంపిటిసిల ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులకు నేటితో వారి పదవీ కాలం ముగు స్తున్నందున వారికి మండల పరిషత్ వారు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చంద్ర మోహన్ మాట్లాడుతూ తన పదవికి సహకరించిన కేసముద్రం ప్రజలకు, మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్‌కి, ఎంపిటిసి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను అని ఎంపీపీ పేర్కొన్నారు. పదవికి మాత్రమే విరమణ చేస్తున్నాను కానీ ప్రజాసేవకు కాదు అని తెలిపారు. మరియు అభివృద్ధి కొరకు అధికా రులకు సలహాలు సూచనలు ఇచ్చుటకు అందరికంటే ముందుటానని ఎంపీపీ చంద్రమోహన్ తెలిపారు. తమకున్న కొన్ని నిధులని రాజకీయాలకు అతీతంగా సమానంగా అభివృద్ధి చేశానని ఎంపీపీ తెలిపారు.అయినా వున్నదంట్లో పనులు చేయటానికి తమకు సహకరించిన ప్రతి అధికారికి కృతజ్ఞతలు ఎంపీపీ చంద్ర మోహన్ తెలిపారు మరియు ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎవరినైనా వృత్తి రీత్యా కానీ ప్రవృత్తి రీత్యా కానీ నొప్పించి ఉంటే మీ సోదరుడిగా భావించి అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను అని ఎంపీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కు విశిష్ట అతిదిగా జడ్ పిటీసి శ్రీనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఎంపిటిసిలు అంద రికీ మండల పరిషత్ వారిచే సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏపిఓ, మండల పరిషత్ సిబ్బంది, మరియు ఎంపిటిసిలు నాయకులు భద్రాద్రి, నల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మీరు కాళ్లు మొక్కితే నేను మొక్కుతాను!

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, జులై 3 (నినాదం న్యూస్):** మా కార్యకర్తలను అసభ్య పదజాలంతో దూషించి వారిపై కేసులు పెట్టినందుకు క్షమాపణలు కోరుతూ వారి కాళ్ళు మొక్కితే నేను మీ మొక్కుతా అంటూ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు. ఆమె ఇంటి వద్ద ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తన పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని తనని చిన్నచూపు చూస్తూ అవమానిస్తున్నారని అన్నారు. డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, నియోజవర్గ ఇన్చార్జి శ్యాం నాయకులు తన గెలుపును జీర్ణించుకోలేక పోతున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారిక సమావేశాలలో ఏ హొదాతో హాజరవుతున్నారని ప్రశ్నించారు. నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో వీరి ఆధిపత్యానికి అడ్డు వస్తారని, సీనియర్ నాయకులను పార్టీ నుంచి వెళ్లగొట్టారని తెలిపారు. మా పార్టీ నాయకులు గానీ కార్యకర్తలు గానీ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కను విమర్శించలేదన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారిక ప్రోగ్రాంలో ఎమ్మెల్యేని సభాధ్యక్షురాలుగా ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారిక సమావేశాల షెడ్యూల్ జిల్లా కలెక్టర్ కాకుండా, శ్యామ్ నాయక్, విశ్వ ప్రసాద్ రావు లు షెడ్యూల్ తయారు చేస్తున్నారని అన్నారు. ఆదివాసుల మధ్యన గొడవలు సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై ఇన్చార్జి మంత్రి సీతక్కకు తెలిపామని ఆమె అన్నారు. మా పార్టీ నాయకులను కార్యకర్తలను విశ్వ ప్రసాద్ రావు అసభ్య పదజాలంతో దూషించారని తెలిపారు. మేము స్త్రీలం కదా మాతృమూర్తులం కాదా అని ప్రశ్నించారు. డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద రావు సూటిగా మమ్మల్ని ఏమనకుండా ఆదివాసి మహిళ నాయకురాలను ముందు పెట్టి ప్రెస్ మీట్ లు పెట్టి విమర్శిస్తున్నారని అన్నారు. మా కార్యకర్తలను క్షమాపలను అడిగితే నేను క్షమాపణ అడుగుతా అని అన్నారు. 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, ఎప్పుడు కూడా నీచ రాజకీయాలు చేయలేదని తెలిపారు. మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నామని ఎవరిని కూడా ఇబ్బంది పెట్టలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాటుపడుతున్నారని విమర్శించారు. మా కార్యకర్తలను దూషించారు కాబట్టే మేము కూడా దూషించాల్సి వచ్చిందని తెలిపారు. ఆదివాసి గిరిజన మహిళ ఎమ్మెల్యే అయినా నన్ను కించపరుస్తూ నామీద పెత్తనం చెలాయించాలని చూస్తున్నారని, అటువంటి వాటిని సహించేది లేదన్నారు. నియోజకవర్గంలో ప్రతి చిన్న పనికి సీతక్క రాగలుగుతారని ప్రశ్నించారు. నాపై ఎంత కక్షపూరితంగా వ్యవహరించడం అవసరమా అని అన్నారు. ఆత్రం సుగుణ అధికార పార్టీలో ఉన్నందున ప్రోటోకాల్ లేకున్నా ప్రతి సమావేశానికి హాజరవుతున్నారని తెలిపారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. ఆమెకు రాజకీయంలో అ ఆ లు కూడా తెలియవని ఆమె నన్ను విమర్శించే స్థాయి కాదని అన్నారు. ఆదివాసి గిరిజన మహిళ అయి ఉండి ఆదివాసి ఎమ్మెల్యే, దిష్టిబొమ్మను దగ్ధం చేయడం దిష్టిబొమ్మను చెప్పుతో కొట్టడం, ఎటువంటి సంస్కారమని, ప్రశ్నించారు. ఇన్చార్జి మంత్రి సీతక్క ప్రారంభించిన మూడు కస్తూర్బా పాఠశాలలు, పల్లె దవాఖానాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిధులు కేటాయించి నిర్మించినవేనని తెలిపారు. ఆత్రం సుగుణకు ఆదివాసి మహిళా నాయకులకు ఆదివాసీల సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు తెలియవా అంటూ ప్రశ్నించారు. ఇదేవిధంగా మమ్మల్ని విమర్శిస్తే రాబోయే కాలంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ఈ సమావేశానికి హాజరైన ఆదివాసి గిరిజన మహిళ నాయకురాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోవా లక్ష్మి దిష్టిబొమ్మను దహనం చేయడం దిష్టిబొమ్మను చెప్పుతో కొట్టడం వ్యక్తిగతంగా విమర్శించడంపై ఆదివాసి గిరిజన సమాజం క్షమించదని అన్నారు. ఈ విషయమై ఆదివాసి సంఘాలు చర్చించుకొని, చర్యలు ఉంటాయని తెలిపారు. ఏం తప్పు చేసిందని కోవలక్ష్మి ఇంటిని ముట్టడిస్తేరని ప్రశ్నించారు. ఆదివాసి మహిళా అయినా కోవలక్ష్మి పై రాజకీయ కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారని, ఆదివాసీలలో విభేదాలు సృష్టించడం సబబు కాదని తెలిపారు.

**IN THE COURT OF THE IV SENIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT COURTS AT L.B.NAGAR**

I.A.NO. 1521 OF 2019
IN
O.S.NO. 1188 OF 2019

**BETWEEN:**
CANARA BANK
Rajendranagar Branch
Rajendranagar Mandal,
Ranga Reddy District.
.... Petitioner/Plaintiff

**AND**
SARANGA RAVI KUMAR
...Respondent/Defendant

TO
SARANGA RAVI KUMAR, S/o Laxmaiah Saranga, Aged about 34 years, Occ: Driver, R/o H.No.8-7-12/1/2/A, Padmashalipuram, Opp. to Sai Grammer School, Kattedan, Rajendranagar Mandal, Ranga Reddy District-500005.

Take notice that the Petitioner/ Plaintiff filed Suit against you for recovery of Rs.3,04,700-00ps., and the suit was dismissed for default on 31-10-2019 and the Petitioner/plaintiff filed Set-aside Petition under Order 9 Rule 4 of C.P.C Vide I.A.No.1521/2019 for setting aside the dismiss for default order on 31-10-2019 and the I.A. stands posted to 01-08-2024 for your appearance before the above Court and if you fail to appear in person or by an Advocate on 01-08-2024 at 10-30 A.M before the above Court, you will be set ex-parte and the I.A.No.1521/2019) will be decided in your absence.

**(BY ORDER OF THE COURT)**
R.MANI KUMAR & P.SUSEELA
Advocates
H.No.3-4-376/6/2, Basanthnagar Colony, Lingampally, Kachiguda, HYDERABAD-500027.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT : MALKAJGIRI.**
**O.S.NO. 373 OF 2024**

**BETWEEN:**
**VULLENGLA SUNITHA** and others
...PLAINTIFFS
**AND**
**1.THE TAHASILDAR,**
MALKAJGIRI MANDAL.
**2.ALL CONCERNED** ...DEFENDANTS
To,
**ALL CONCERNED**

**NOTICE**

Please take notice that the Plaintiffs herein has filed the above suit to Declare them as legal heirs of Late Vullengla Sudhakar and the above matter is posted on **24.07.2024** by the Hon'ble Court to receive the objections of persons opposing if any.

If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, may put forth their objections before the Hon'ble Court on **24.07.2024 at 10:30 A.M.** either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.

Hence, this NOTICE,

**[ BY ORDER OF THE COURT ]**
Sd/- **J. GOVARDHAN REDDY, KATTA. SNIGDHA, Advocates**
#104, Monte-Cristo Apts, Vayupuri, Sainikpuri, Secunderabad -500094.

# చొప్పదండిలో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని బిజెపి మహాధర్నా

**చొప్పదండి జులై 3 (నినాదం న్యూస్):** చొప్పదండి మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వం చెపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే పూర్తీ చేయాలని బీజేపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఎంపీటీసీలు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, తోట కొటేష్, గొల్ల గట్టయ్య , రాజాన్నల రాజు పాల్గొన్నారు. ఆనంతరం పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నికల ముందు అట్టహాసంగా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి కొంతమేర పని పూర్తిచేసి దాదాపు పని నిలిచిపోయి మూడు నెలల సమయం గడిచి పోయిందని. ఈ సెంట్రల్ లైటింగ్ పనులు గత ప్రభుత్వం హయంలో రెండు సంవత్సరాల క్రితం మేర మొదలు పెట్టి మధ్యలోనే నిలిపి వేయడం వలన పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, భారీ వెహికిల్స్ వెళ్లలేక బండ్లపై వెళ్లేవారికి కూడా చాలా ఇబ్బందిగా మారి ప్రమాదాలు కూడా జరగుతున్నవని, ఉన్న రోడ్డులో మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయడం వలన పట్టణ ప్రజలు ఇబ్బంది పడి క్రాస్ చేసేటప్పుడు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇలా చేయడం వలన రోడ్డు ఇరుకుగా మారిపోయిందని రానున్న వర్షాకాలంలో కూడా రహదారి బురదమయంగా మారి వాహానాలు పోవడానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. కావున వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించి ప్రయణానికి అనుకూలంగా మార్చగలరని,వెంటనే సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులు పూర్తీ చేయకపోతే రానున్న రోజుల్లో పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, మంద శ్రీరామ్, గుండేటి శివకృష్ణ, తాడురి శివకృష్ణ, అనుకారీ సాయి కృష్ణ,వడ్లురి సుధాకర్, జిట్ట కుమార్, బోడిగే సురేష్, గుర్రం సమరసింహ రెడ్డి, దొంతిసరపు సంపత్,ఎలిగేటి వికాస్, గంగు సంపత్, ఎలిగేటి గంగారాం,స్వర్గం కళ్యాణ్, సాంబమూర్తి ,ఆదిత్య, శ్రీకాంత్, రాజు, పవన్ ,మహేష్, తాటిపల్లి సంతోష్,రాకేష్ పొన్నాల అజయ్ పాల్గొన్నారు.



## సంపాదకీయం

# పార్లమెంట్ ప్రతిష్ఠను దిజార్చరాదు !

లోక్‌సభలో విపక్షాల బలం పెరగడంతో సమస్యలపై చర్చకు అవకాశం వచ్చింది. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై చర్చ చేయడానికి కార్యాచరణతో ముందుకు రావాలి. బలమైన విపక్షంగా కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వానికి వణుకు పుట్టించేలా పనిచేయాలి. అంతేగానీ హిందువులను నిందించడం లేదా, గోలచేయడం ద్వారా ప్రజల సమస్యలను ప్రస్తావించలేదు.పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లో పనితీరు ముఖ్యం. అయితే అందుకు భిన్నంగా విపక్ష నేతలు వ్యవహరిస్తూ..పార్లమెంట్‌ను అపహాస్యం చేస్తున్న తీరు గర్హనీయం. పద్దతులు, సంప్రదాయాలు కొనసాగించాల్సిన విపక్షం అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణం కాక మరోటి కాదు. విపక్ష నేత రాహుల్ హిందువులను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలు దారుణం. ఈ దేశం ఎంతగా గాయపడ్డదో..ఎంతగా చితికి పోయిందో చరిత్ర చదివి తెలుసుకోవాలి. ప్రధాని అన్నట్లుగా రాహుల్ నిజంగానే పిల్ల చేష్టలు చేస్తున్నారు. ఆయనకు హుందాతనం లేకుండా పోయింది. హిందువులను ఉగ్రవాదులుగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన తీరు దుర్మార్గం. హిందువుల ఉగ్రవాదులు అయితే ఈ దేశంలో దాడులు జరిగేవి కావు. ముస్లింలు, కుషాణులు, బ్రిటిషర్లు, ఫ్రెంచ్ , డచ్చ్ వారు ఇక్కడకు వచ్చే ధైర్యం చేసేవారు కాదు. భారతీయులు శాంతికాముకులు కనుకనే వీరంతా దాదాపు 15,16 శతాబ్దాలు పాలించారు. ఇక్కడ ఆలయాలను ధ్వంసం చేసినా, మతమార్పిడులు చేసినా, మానభంగాలు చేసినా, ఆస్తులను ధ్వంసం చేసినా, నలందా లాంటి విశ్వవిద్యాలయాలను తగులబెట్టినా సహించారు. దేశాన్ని ముక్కలు చేసినా సహించారు. ఇవన్నీ చరిత్ర. కాల్పనికం కాదు. వీటిని రాహుల్ చదివి అర్థం చేసుకోవాలి. కుటుంబ పరంగా అందలం దక్కించుకున్న రాహుల్ భారతీయులు గురించి తెలుసుకోవాలి. పార్లమెంటులో ఏదేని అంశంపైనా చర్చకు ఓ పద్దతి, నిబంధనలు ఉంటాయి. వాటిని గుర్తించి చర్చ చేయించేలా, ప్రభుత్వాన్ని నిలదీయాలి. కానీ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని సమాధానం ఇస్తున్న సమయంలో చేపల మార్కెట్లో లాగా నినాదాలు చేయడం, అల్లరి చేయడం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ప్రధాని ప్రసంగం వినడం ఇష్టం లేకపోతే పార్లమెంటును వీడాలి. అంతేగానీ గోలచేయడం దారుణం.చివరకు పెద్దల సభలో కూడా గోలచేసిన తీరు క్షంతవ్యం కాదు. లోక్‌సభలో గంటల పాటు గోల చేస్తున్నా..వారిని రాహుల్ వారించక పోవడం రాహుల్ పిల్లచేష్టలకు పరాకాష్టగా చూడాలి. ప్రధాని, మంత్రుల, విపక్ష సభ్యులు అంతా కూడా పార్లమెంటులో చిత్తశుద్దితో పనిచేయాలి. సమస్యలను పరిష్కరించకున్నా ఫర్వాలేదు. కానీ వాటిపై చర్చకు ఆస్కారం ఇవ్వాలి. దేశంలో ఉన్న సమస్యలు కనీసం ప్రజలకైనా తెలియాలి. ప్రజలు ఏయే సమస్యలు ఎలా ఎదుర్కొంటున్నారో పార్లమెంటులో చర్చ ద్వారా దేశ ప్రజలు గుర్తించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు ఎన్నడూ జరగనన్ని నేరాలు, ఘోరాల సంఘటనలు దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ అనేకం జరుగుతన్నాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ఇవన్నీ ప్రస్తావించాల్సి ఉండేది. నీట్ పైనా ప్రస్తావించారు. వీటికి ప్రధాని సమాధానం ఇస్తున్న సమయంలో నిలదీసే అవకాశం కూడా ఉంది. కానీ విపక్షం అలా చేయకుండా గోలతో పార్లమెంటును మార్కెట్‌కన్నా అధ్వాన్నంగా చేశారు. స్కూళ్లో పిల్లలు అల్లరి చేస్తే టీచర్లు దండస్తారు. ఇక్కడ వీరిని ఎవరు దండిరచాలి. ఇలాంటి వారు పార్లమెంట్ సభ్యులుగా అర్హులా అన్నది తేల్చాలి. ఇలాంటి వారిపై కఠినచర్యలు తీసుకోక పోవడంపై మార్పు కానరావడం లేదు. పార్లమెంట్ అంటే మోడీ లేదా విపక్ష పార్టీలకో సంధించిన వ్యవహారం కాదు. ఇది దేశ ప్రజల ఆస్తి. వీరు సమస్యలను చర్చించి పరిస్కరించాలని ప్రజలు ఎన్నుకుని పంపారు. దేశం అనేకానేక సమస్యలు ఎదుర్కొంటోంది. వాటిపైన చర్చచేయాలి. ఎవరు బాధ్యులో ఎవరు బాధ్యులు కాదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఐటి,ఇడి దాడుల పైనా చర్చించాలి. అక్రమా లను నిలదీయాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. ప్రధాని మోడీ చెప్పిన లెక్కలపై కసరత్తు చేసి,నిజాలు బయట పెట్టాలి. అలాగే రాష్ట్రాలకు నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బులపైనా జవాబుదారీ తనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇచ్చాయో సిఎంలు ప్రకటించాలి. నిధులపై చర్చ చేయాలి. ఆ నిధులను ఇతర పథకాలకు మళ్లించడం జరిగితే వాటిపైనా చర్చించాలి. ప్రజలను మోసం చేస్తూ ఎంతకాలం ఇలా పరస్పర విమర్శలు చేసుకోవడం తగదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తోంది. ఎంపిలు కూడా చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేక పోవడంతో కేంద్రం కూడా ఉదాసీనంగా ఉంటోంది. ప్రధాని మోడీ తన ప్రసంగంలో అనేకానేక అంశాలను ప్రస్తావించారు. అందులో సత్యాలు, అర్థ సత్యాలు కూడా ఉన్నాయి. సమస్యలపై చర్చ ద్వారా వీటిని ఎండగట్టవచ్చు. బడ్జెట్ సమావేశాలు ముమ్మందు రాబోతున్నాయి. ఈ సమయంలో కూడా చర్చ చేయవచ్చు. అలాగే ఆర్థికరంగాన్ని దివాళా తీయిస్తున్నా నగదు బదిలీ పథకాల ను ఎంతమాత్రం కొనసాగించడం సరికాదు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, నీట్ అవినీతి వంటివన్నీ చర్చకు అర్హమైన అంశాలే. అయితే వీటిపై చర్చ సాగాలి. ఎలాచేస్తే చర్చకు వస్తుందో పార్లమెంట్ సభ్యులు తెలుసుకోవాలి. గోల చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావు. రాజకీయ లబ్ది నెరవేరదు కూడా. అందువల్ల బలమైన విపక్షం బలహీనమైన పనులు చేయరాదు. గోలచేయడ మానుకోవాలి. పార్లమెంటును సద్వినియోగం చేసుకోవాలి. అప్పుడే ప్రజలు విశ్వసిస్తారు.

# మీరెటువైపు ?

### కవి, గాయక, రచయితలకు కష్టజీవుల ప్రశ్న

గత 10 సంవత్సరాలుగా మోడీ బీజేపీ పాలనలో భారతదేశం లోని పరిస్థితులను గమనిస్తే ప్రపంచం లోనే గొప్ప ప్రజాస్వామ్య దేశం అని చెప్పుకునే మనదేశంలో పూర్తిగా అప్రజాస్వామిక పాలన నడుస్తున్నది.1947 లో అనేక త్యాగాల ఫలితంగా దేశములోని అధికార మార్పిడి జరిగే స్వాతంత్ర్య ఉద్యమం ఆకాంక్షల స్ఫూర్తితో రచించుకున్నరాజ్యాంగం సగటు మానవుని స్వేచ్ఛ స్వాతంత్ర్యము సమానత్వము సామ్యవాద అనే లక్ష్యంతో ఆశయాలతో ముందుకు పోవాల్సిన భారతదేశ పాలన వ్యవస్థ రోజు రోజుకు గాడి తప్పి చివరకు దేశం ఫాసిజం వైపు అడుగులు వేస్తున్నది. మధ్య భారత దేశంలోని అటవీ ప్రాంతంలో ఆదివాసులు నివసించే ప్రాంతం లో ఖనిజ సంపదను అదాని,అంబానీ, మిట్టల్, జిందాల్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు విచ్చలవిడిగా తవ్వకాలకు బీజేపీ ప్రభుత్వం అనుమతులు ఇచ్చి ఆదివాసులని నిర్వాసితులు చేస్తున్నారు.రాజ్యాంగం లోని 5వ,6వ షెడ్యూల్, పెసా చట్టం, గ్రామసభ తీర్మానాలు అమలుకాకుండా తమ జీవించే హక్కును హరించడాన్ని ఖనిజతవ్వకాలను, తరలించడాన్ని శాంతియుతంగా, ప్రజాస్వామిక నిరసన పోరాటలతో ఆదివాసులు ప్రతిఘటిస్తున్నారు. వీటిని అణచి వేయడానికి ఈ అటవీప్రాంతంలో దాదాపు2 కిలోమీటర్ల కు ఒక సైనిక క్యాంపులను నిర్మించి ఆదివాసులపై సరిహద్దుల్లో ఉండాల్సిన సైనికులతో, ప్రత్యేక రాష్ట్ర పోలీస్ బెటాలియన్ ద్వారా దాడులు అరెస్టులు, జైల్ నిర్బంధాలు తీవ్ర అణచివేతతో బ్రిటిష్ కాలం నాటి అటవీ ప్రాంతాల్లో సాగించిన మారణ హోమం కంటే చాలా హెచ్చుస్థాయిల్లో అణిచివేత కొనసాగిస్తున్నది బీజేపీ కేంద్ర, రాష్ట్ర డబుల్ ఇంజిన్ సర్కార్ చత్తీస్గఢ్ లో .డిసెంబర్ 2023 నుండి ఆపరేషన్ కగార్ అనే అత్యంత పాశవిక అణచివేత పద్ధతిని ప్రవేశపెట్టినారు. దీనిలో భాగంగా ఆదివాసీ గ్రామాలపై డ్రోన్ దాడులు, హెలికాప్టర్ తో బాంబు దాడులు, చేస్తూ ఆదివాసులను వారికి అండగా ఉంటున్న మావోయిస్టు ఉద్యమ కారులను ఏరివేత పేరుతో అంతర్జాతీయ సహజ న్యాయ సూత్రాలను కూడా పాటించకుండా చత్తీస్గఢ్ లో బస్తర్ రీజియన్, కాంకేర్, నారాయణ పూర్,కాంకేర్ లో 1 జనవరి 2024 నుండి జూన్ చివరి వరకు 150 మంది ఆదివాసులను మరియు మావోయిస్టు లను బూటకపు ఎన్కౌంటర్ల ద్వారా క్రూరంగా చంపినారు.నిజానికి ఆదివాసులు ఎవరికోసం వారి ప్రాణాలను అర్పిస్తున్నారు అన్న ప్రశ్నలకు జవాబులు సాధారణ ప్రజలకు కూడా అర్థమవుతున్నది.ఆదివాసుల త్యాగాలను విశ్లేషిస్తే అనేక కారణాలు బయటకు వస్తాయి.ప్రజలందరికీ చెందాల్సిన సహజ వనరులు పిడికెడు మంది చేతుల్లో కేంద్రి కృత మై ఉన్న ఖనిజ సంపద వికేంద్రీకరణ కావాలని పర్యావరణం విధ్వంసం కాకుండా ఉండటానికి అడవి సంపదను రక్షించుకోవాలని, రాజ్యాంగంలో పేర్కొన్న ఆదివాసుల హక్కులు కాపాడాలని ఒక నూతన మానవుని ఆవిష్కరణ జరగాలనే లక్ష్యంతో త్యాగాలు ముడిపడి ఉన్నాయని అర్థమవుతుంది. ఇలాంటి లక్ష్య సాధన దిశలో త్యాగాలతో ముందుకు ఆదివాసులు వెళుతున్నప్పుడు దేశంలో ఉన్న బుద్ధి జీవులు కవులు గాయకులు,కళాకారులు ఎటువైపు నిలబడాలని ,ఈ సమాజం సమానత్వంగా ఉండాలని రచనలు చేస్తున్న వైపుగా ఆలోచించ వలసిన సమయం .

దేశం ఆ వైపు ప్రజాస్వామిక దిశలోకి ప్రయాణం చేయవలసిన బాధ్యత కవులు, రచయితలపై ఉంటుంది.

నేడు పాలకులు ప్రజల బాగోగులు చూడవలసిన వారు ప్రజలను నానా ఇబ్బందుల గురిచేయడమే కాకుండా ఆదివాసులను మనుషులుగా గుర్తించకపోవడం మనిషిగా మానవత్వం ఉన్న వారు సిగ్గు పడాల్సిన పరిస్థితి. బ్రిటిష్ వారు భారతదేశాన్ని దురాక్రమణ చేసి పాలిస్తున్న కాలంలో చాలామంది రచయితలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తమ గళం విప్పి అనేక రకాల రచనలు చేసి ప్రజలను చైతన్య పరిచారు. ఆ క్రమములోని తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో షోయాబుల్లా ఖాన్ లాంటి అనేక మంది రచయితలు ఎందరో ప్రజల పక్షాన నిలబడినారు. కవులు రచయితలైన కాళోజి ,బందగి, సుంకర,సుద్దాల హనుమంతులాంటి తదితర రచయితలు సైతం రచయితలారా మీరుఎటు వైపు అంటే అనుచబడే ప్రజల పక్షాన అన్యాయనికి, గురవుతున్న ప్రజల పక్షాన, బలహీనుల పక్షాన,మైనార్టీల పక్షం అంటూ,ఎలుగెత్తి చాటుతూ నిలబడినారు . కానీ నేడు మధ్య భారతంలో ఇక్కడ రాజ్యం ఆదివాసుల పైన జరుపుతున్న నర మేధం చూస్తే ఆరు నెలల పసికందుల మొదులు కొని పండు ముసలమ్మ వరకు విడిచిపెట్టకుండా హత్యలతో రక్తపుటేరులు పారిస్తున్నారు.దేశ మూలవాసులుగా,ఈ సంపదను దోపిడిని కొనసాగకుండా ఇక్కడి కార్పొరేట్ మరియు ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న విపత్కర పరిస్థితుల్లో భవిష్యత్ తరాలకు ఖనిజ సంపాదన కాపాడుతున్న ఆదివాసులను రచయితలు ఎలా అర్థం చేసుకోవాలి. దేశంలో ఉన్న రచయితలుగా 'కష్టజీవి' కి ఇరువైపులా వున్న కవిగా ఉన్న మనం ఆదివాసుల పక్షాన, కష్టజీవుల పక్షాన అక్షరాలతో యుద్ధం చేసే బాధ్యత మనపై ఉందని అవైపుగా నిలబడదాం..



**బాలసాని రాజయ్య**
**విప్లవ రచయితల సంఘం**
**ఉమ్మడి జిల్లా కన్వీనర్ కరీంనగర్**
**9441970025**

# వృద్ధాప్యానికి భరోస కరువేనా..!

**వృద్ధాప్యంలో ఆర్థిక అభద్రత,అనారోగ్యం వెరిసి భరోసా లేని బతుకులు**
**మానవీయ స్పృహ, సామాజిక బాధ్యతలు విస్మరిస్తున్న కుటుంబాలు, బంధువులు, సంతానం, ప్రభుత్వాలు**

మన దేశం వివిధ రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి.వృద్ధులు వారి కుటుంబాల,సమాజం కోసం జీవితకాలమంతా సర్వస్వం దార పోసినారు.జీవన చరమాకంలో వృద్ధులకు ఆర్థిక భద్రతలోపించి, అనారోగ్య సమస్యలు చుట్టుముట్టమట్టడంతో.. కుటుంబాల వేధింపులు పెరుగుతున్నాయని ఆర్థిక స్వాతంత్రం లభించక నిస్సయిలుగా ఉంటున్నారని తెలుస్తోంది. ఇలా వృద్ధాప్యం భారంగా మారుతుంది. అత్యధిక కుటుంబాలు వయోవృద్ధులను ఆరోగ్యం పట్ల ఆదరణ కరువుతోందని, ఆర్థిక స్థోమత లేకపోవడంతో పాటు వయసుతో పాటు మీద పడే వ్యాధులకు తోడు అకస్మాత్తుగా వచ్చే ఆరోగ్య సమస్యలు వృద్ధాప్యాన్ని నరకప్రాయం చేస్తున్నాయి. దేశంలో వృద్ధుల పరిస్థితి దారుణంగా ఉంది.వివిధ రకరకాల అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వ దావాఖానాల్లో సౌకర్యాలు లేక ప్రైవేట్ కు వెళ్లడానికి డబ్బులు లేక చాలా అవస్తలు పడుతున్నారు. ఈ అంశాలపై "ఏజ్ వెల్ సంస్థ" ఒక సర్వేను నిర్వహించింది,ఆ సర్వేలో దేశంలో వృద్ధుల పరిస్థితి పై సంచలనాత్మక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్తంగా పది వేల మందికిపైగా వృద్ధులపై ఏజ్ వెల్ అనే సంస్థ ఈ ఏడాది ఏప్రిల్ లో సర్వే చేపట్టి రిపోర్టును బహిర్గతం చేసింది.ఆ వివరాలు ఇలా పట్టణ ప్రాంతాల్లో 5,259 మంది వృద్ధులు, గ్రామీణ ప్రాంతాల్లో 4,741 మంది వృద్ధులు ఈ సర్వేలో పాలుపంచుకొని సంచలన విషయాలు వెల్లడించారు. 24 శాతం మంది వృద్ధులకు కుటుంబ సభ్యుల ఆదరణ కరువైందని, కుటుంబ సభ్యులు దూరంగా ఉండటంతో వృద్ధుల్లో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయన్నారు. సర్వేలో పాల్గొన్న వృద్ధులు38.5శాతం తమ ఆరోగ్యం బాగలేదని,అనేకసమస్యలు ఉన్నాయన్నారు.ఎంతో అభివృద్ధి చెందిన దేశం అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు అందించే వైద్యం అంతంత మాత్రమే. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాలంటే డబ్బులు లేవు దాంతో వృద్ధులు పుట్టేడు రోగాలతో మంచానికే పరిమితం అవుతున్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ దావాఖానాలకు ఖర్చు పెడుతున్న నిధులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. పేదలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్య పై శ్రద్ధ చూపడం లేదని సర్వే తేలింది." ఏజ్ వెల్" సంస్థ నిర్వహించిన సర్వేలో పట్టణాల్లో 48.6శాతం, గ్రామాల్లో 62 శాతం మంది వృద్ధులు అనారోగ్యంతో బాధపడుతున్న ఆసుపత్రిలో వెళ్లడం లేదు. ఇది ఇలా ఉండగా ఓవైపు తల్లిదండ్రులను వారి కుటుంబాలు,సంతానం, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో అనారోగ్య సమస్యలతో వృద్ధులు బాధపడు తున్నారు. కొందరు పిల్లలు తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో చేర్చి వదిలేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో 48.6% మంది వృద్ధులు అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నా దవాఖానాకు వెళ్ళడం లేదు. అందుకు ప్రధాన కారణం ఆర్థిక పరిస్థితులు అని తెలిసింది. గ్రామాల్లో వృద్ధులు పరిస్థితి మరింత దారుణంగా ఉంది. పల్లెల్లో 62 శాతం మంది వృద్ధులు ఆస్పత్రి దరిదాపుల్లోకి కూడా వెళ్లడం లేదని ఈ సర్వే వెల్లడించింది.

ఇదిలా ఉంటే దేశంలో వృద్ధాప్య సవాళ్లపై" వెల్ఫేస్ ఇండియా" అనే మరొక సంస్థ అధ్యయనం చేసింది. అధ్యయనం దేశంలో వృద్ధుల ఆర్థిక భద్రత లోపించిందని హెల్పిజీ ఇండియా సంస్థ నివేదిక వెల్లడించింది. వీరు "భారతదేశంలో–వృద్ధాప్యం, సంసిద్ధత సవాళ్లు" పేరిట ఈ సంస్థ తాజాగా ఈ నివేదిక విడుదల చేసింది.దేశవ్యాప్తంగా 20 ప్రథమ, ద్వితీయ శ్రేణి నగరాల్లోని వృద్ధుల వారి సంరక్షకుల సామాజిక, ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకొని అధ్యయనం చేసినట్లు సంస్థ తెలిపింది. వృద్ధాప్యంలో సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు. దేశంలో 71 శాతం మంది వృద్ధులకు కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి ఆర్థిక భరోసా లభించడం లేదు. పురుషులతో పోలిస్తే మహిళలకు సరైన ఆదాయం లేకపోవడంతో ఆర్థిక అభద్రతాభావం ఎక్కువగా ఉంటుంది. 29 శాతం మందికి వృద్ధాప్య పింఛను లాంటి సామాజిక భద్రత పథకాలు అందుతున్నాయి. పేద వర్గాలకు ఆర్థిక భద్రత సరిపడాల లేదని వారు స్పష్టం చేస్తున్నారు. 90% పైగా వృద్ధుల సామాజిక సంఘాల్లో ఎలాంటి సభ్యత్వం లేదు. ఏడు శాతం మంది వృద్ధులు వేధింపులు ఎదుర్కొంటున్నారు. మరో ఆరు శాతం మంది దీనిపై మాట్లాడేందు నిరాకరించారు. 15% మందికి మాత్రమే ఆసుపత్రిలో వృద్ధులకు సంబంధించిన వైద్య సేవాలపై అవగాహన ఉంది. 31 శాతం మంది వృద్ధులకు ఆరోగ్య భీమా ఉంది. 80 ఏళ్ల వయసులో సగం మంది మూడు కన్నా ఎక్కువ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ప్రతీ ముగ్గురిలో ఒకరు అనారోగ్య సమస్యలతో.. కొన్నిసార్లు మంచానికి పరిమితం అవుతున్నారు. భవిష్యత్తు కాలంలో 60 ఏళ్లు దాటిన వారి జనాభా దేశంలో గణనీయంగా పెరగనుంది. 2050 నాటికి జనాభా వీరి శాతం ప్రస్తుతం ఉన్న 10 శాతం నుంచి 20.8 శాతానికి చేరనుంది. అదే సమయంలో కుటుంబాల్లో వృద్ధులను చూసుకునే సభ్యుల సంఖ్య తక్కువగా ఉండబోతుంది. కొందరు వృద్ధులు పని చేసేందుకు ఆసక్తిగా ఉన్న కొందరు సరైన అవగాహన, అవకాశాలు లేవు. వైద్య సదుపాయాలు, సామాజిక రక్షణ, టెక్నాలజీ దూరంగా ఉంటున్నారు. వృద్ధులకు రోజువారి కార్యకలాపాల నిర్వహణలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు .సరుకుల కోసం దుకాణాలకు వెళ్లడం, మందులు వేసుకోవడం, ఇంట్లో పనులు చేసుకోవడం, ఫోన్ కాల్ చేయడం, మరుగుదొడ్డి వినియోగం, నడక, స్నానం చేయడం దుస్తులు వేసుకోవడం, పడుకోవడం నిద్ర లేవడం ఇలాంటి అనేక సమస్యలను సవాళ్లను ఎదుర్కొంటున్నారు.


ఇలా వృద్ధాప్యంలో దేశంలో ఆర్థిక భద్రత కరువడం, అనారోగ్య సమస్యలు, వ్యాధులు వెంటాడి జీవిత చరమాంకంలో దయనీయంగా మారుతుంది. కాబట్టి సామాజిక బాధ్యతతో కుటుంబాలు,బంధాలు బంధుత్వాలు ,ప్రభుత్వాలు వీరి రక్షణకు ,చైతన్యం, అవగాహన పెంచి బాధ్యతలు వ్యక్తి నుంచి వ్యవస్థలు సామాజిక స్పృహతో చూడవలసిన బాధ్యత సమాజం పాలకులపై కుటుంబ వ్యవస్థ పై ఉందనేది గమనించండి..



**మేకిరి దామోదర్,సామాజిక విశ్లేషకుడు,వరంగల్,**
**ఫోన్:9573666650**

# కాలంతో పాటే పరుగెత్తాలి!

కాలం బలమైనది. దానికి ఆగేశక్తి లేదు. పరుగెత్తుతూనే ఉంటుంది. అందుకే కాలం గిర్రున తిరిగిందన్న ప్రయోగం చేస్తుంటాం. కాలను గుణంగా నడచుకోవడం అలవర్చుకోవాలి. మనం కాలాన్ని సద్వినియోగం చేసుకోవడానికి దినచర్యను చక్కగా అవలంబించాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఏ వేళ ఏ పనిచేయాలో, ఆ వేళ ఆ పని చేయడమే కాలాన్ని సద్వినియోగం చేసుకోవడమని గుర్తించాలి. కాలం కలిసివచ్చినప్పుడు స్పందించకపోతే, మనిషి కోసం కాలం ఆగదు. నీటి ప్రవాహం సాగిపోయిన తరవాత ఆ నీటిని పట్టుకోవడం సాధ్యం కాదు. కాలం మనిషికి ఎన్నో సదవకాశాలను ప్రసాదిస్తోంది. వాటిని అందుకోకుండా జాప్యం చేస్తే భవిష్యత్తు శూన్యమే అవుతుంది. నిన్నటి పని మొన్ననే చేసి ఉండటం, నేటి పనిని నిన్ననే పూర్తి చేయడం, రేపటి పనిని నేడే పూరించడం కార్యసాధకుడి లక్షణం.నిజంగా కాలం మించి పోతోంది. అప్రమత్తంగా ఉండకపోతే అవకాశాలు కళ్లముందే పరుగెత్తిపోతుంటాయన్నది వాస్తవం. బాల్యంలో చక్కగా చదువుకోకుండా ఆటపాటలతో, వ్యసనాలతో కాలాన్ని గడిపేవారికి యౌవనం అందంగా కనిపించదు. అదొక రాక్షసిలా భయపెడుతుంది. ఎంత వద్దనుకున్నా వార్ధక్యం ముంచుకొనివస్తూనే ఉంటుంది. ఏ ప్రాయంలో ఏది శ్రేయస్కరమో నిర్ణయించుకొని, అమలు చేయవలసిన అగత్యం మనిషికి ఎంతైనా ఉంది. అన్నీ చేజారిపోయిన తరవాత బాధపడేకంటే, సకాలంలో మేల్కొనడం లాభదాయకం.



# భారత క్రికెట్‌లో ఇక కొత్త రక్తం

### మరింత బలోపేతానికి ఇదే సమయం

న్యూఢిల్లీ,జూలై3(నినాదం):

భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం పటిష్టంగా ఉంది. మహిళా జట్టు సహితం పటిష్టంగా ఉండడం విశేషం. యువ క్రికెటర్ల రాకతో ఇప్పుడు బలమైన జట్టుగా ప్రపంచంలో నిలిచింది. ఇటీవలి టీ ట్వంటీ వరల్డ్ కప్ గెలవడంతో ఇది నిరూపితం అయ్యింది. ఇప్పుడు దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, కోహ్లీలు తప్పుకోనుండడంతో కొత్తవారికి మంచి అవకాశం వచ్చే ఛాన్ వచ్చింది. ధోనీ కూడా ఇప్పటికే తప్పుకున్నారు. ఈ ముగ్గురు దిగ్గజాల స్థానాన్ని భర్తీ చేసేందుకు కొత్త కుర్రాల్లు పోరాటపటిమను కనబర్చాలి. గతేడాది ప్రపంచ కప్ అందినట్టే అంది అందకుండా పోయింది. ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో చిత్తుకాక తప్పలేదు. అద్భుతమైన ఆటతీరు, ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం చేజారిపోకూడదన్న కసి, తీవ్రమైన ఒత్తిళ్లలోసైతం చక్కటి మనోనిబ్బరాన్ని ప్రదర్శించగల ఆటగాళ్ల పరిణతి భారత్‌ను రెండోసారి పొట్టి క్రికెట్‌లో జగజ్జేతగా నిలిపాయి. టి`20 ప్రపంచకప్‌లో భారత్ చిరస్మరణీయమైన విజయం సాధించింది. ఏడు నెలల క్రితం వన్డే ప్రపంచకప్‌లో వరుస విజయాలతో ఫైనల్‌కు చేరుకుని, కంగారూల చేతిలో పరాజయం పాలైన బాధ నుంచి కోలుకుని, ఈ టోర్నీలో టీమిండియా అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించింది. భారత జట్టు కోచ్ రాహుల్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్‌కోహ్లీ, రవీంద్ర జడేజా టి`20 నుంచి నిష్క్రమణకు ఇదే మంచి తరుణంగా భావించి రిటైర్మెంట్ ప్రకటించారు. సాధారణ, అద్భుత విజయాలెన్నో సాధించినా? విశ్వవిజేతగా నిలవడం ఎప్పుడూ ప్రత్యేకమే. 1983లో కపిల్‌దేవ్ నేతృత్వంలో వన్డే ప్రపంచకప్, మహేంద్రసింగ్ ధోనీ నాయకత్వంలో 2007లో టి`20లలో, 2011లో వన్డేల్లోనూ ప్రపంచ ఛాంపియన్‌గా భారత్ నిలిచింది. 2013లో ఇంగ్లండ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీతో ఆ కొరత కూడా తీరింది. 37 ఏళ్ల వయసులో అత్యధిక వయసున్న కెప్టెన్‌గా టి`20 ట్రోఫీని సాధించిన రోహిత్ శర్మ భారత్‌కు ప్రపంచ కప్ అందించిన మేటి కెప్టెన్లు కపిల్, ధోనీ సరసన చేరాడు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ మంచి ఫామ్‌లో ఉన్నా .. ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో భంగపాటుకు గురైంది. కెప్టెన్‌గానే కాకుండా, ఆటగాడిగానూ రోహిత్ శర్మ జట్టు విజయాల్లో కీలకంగా వ్యవహరించాడు. అద్భుత ఆటగాడు విరాట్ కోహ్లీ ఈ టోర్నీలో వరుస మ్యాచ్‌ల్లో విఫలమైనా, కీలకమైన మ్యాచ్‌లో అత్యుత్తమ ఆటతీరు కనబరిచాడు. 76 పరుగులు చేసి భారత్ విజయానికి గట్టి పునాది వేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుని తన 14 ఏళ్ల టి`20 కెరీర్‌కు తుది వీడ్కోలు పలికాడు. ఘోర రోడ్డు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయట పడిన రిషబ్ పంత్ మునుపటి స్థాయిలో బ్యాటింగ్‌లో, కీపింగ్‌లో తన సత్తా చాటాడు. జస్ప్రీత్ బూమ్రా ఫైనల్లోనూ ప్రత్యర్థులను తన బంతులతో బెంబేలెత్తించాడు. బౌండరీ దాటుతున్న బంతిని చేజిక్కించుకుని ప్రత్యర్థి బ్యాట్స్‌మన్‌ను అవుట్ చేసిన సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ క్యాచ్ ఆటను మలుపు తిప్పింది. అద్భుత ఆటగాళ్లు రోహిత్, కోహ్లీల వెలితిని యువ ఆటగాళ్లు భర్తీ చేసి మరిన్ని విజయాలను చేకూర్చడానికి ఇదే మంచి అవకాశం. ఈ ఇద్దరు తప్పుకోవడంతో కొత్త రక్తం ఎక్కించడానికి అవకాశం వచ్చింది. ఇదో సవాల్‌గా భారత్ క్రికెట్ మరింత బలంగా తయారు కావాల్సి ఉంది.

## సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైనును కలిసిన బిజెపి నేత మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 3 (నినాదం న్యూస్)**
బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంఛార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైలు నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను బుధవారం కలిసి పలు రైల్వే సమస్యలపై చర్చించారు. అందులో భాగంగా సుచిత్ర రైల్వే స్టేషన్ కు, సుచిత్ర వైపు రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు ఎంఎం టీస్ రైళ్ళ సంఖ్య పెంచి నిత్యం వందల సంఖ్యలో ప్రయాణించే ఉద్యోగులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొంపల్లి అండర్ పాస్ రోడ్డు చాలా సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్నదని అయోధ్య చౌరస్తా వద్ద మేడ్చల్ - మియాపూర్ రోడ్డు పై రైల్వేగేటు వల్ల నిత్యం ట్రాఫిక్‌కి అంతరాయం కలుగుతున్న విషయాలను అయన దృష్టికి తీసుకెళ్లారు. అండర్ స్ /ఆర్‌ఓబి ని నిర్మించాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను కోరారు. దేనిపై స్పందించిన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ త్వరలోనే క్షేత్ర స్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్స్ మల్లారెడ్డి ప్రకటనలో వివరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, కో-కన్వీనర్ శివాజీ రాజు జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, గరిగే శేఖర్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సతీష్ సాగర్, చండి శ్రీనివాస్, ప్రసాద్, చక్రాధర్ తదితులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

- విద్యార్థి,యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ




**మహేశ్వరం, జూలై 3 (నినాదం న్యూస్)**
దేశంలో విద్యా రంగం పట్ల పరీక్షల నిర్వహణ పట్ల పేపర్ లీకేజీల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ "జులై 4న కెజి టూ పిజి దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్" ను విజయవంతం చేయాలని విద్యార్థి,యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు కోరారు. బుధవారం మలక్ పెట్ లో బంద్ పోస్టర్ ను విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. చైతన్య యాదవ్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ మాట్లాడుతూ నీట్, యూజీసీ నెట్ పరీక్ష పేపర్ల లీకేజీ వలన నష్టపోయి ఆందోళన చెందుతున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు పూర్తిస్థాయి భరోసా కల్పించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది రాసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వామే బాధ్యత వహించాలని, పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, నేషనల్ టెస్ట్ ఏజెన్సీ ఎన్.టి.ఏ ను రద్దు చేయాలని, పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు షేక్ మహమూద్, అనీల్ కుమార్, వంశి, రాహుల్, దశరథ్, అంజి పాల్గొన్నారు.

## పాఠశాల్లో మౌలిక సదుపాయాలపై కార్పొరేటర్ సమీక్ష

**కుత్బుల్లాపూర్, జూలై 3 (నినాదం న్యూస్)**



జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాఠశాలలోని మౌలిక సదుపాయాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్‌తో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సంరక్షణ కోసం కావలసిన ప్రహరీ గోడ, మరుగుదొడ్లు, ఆటస్థలం తదితర అంశాలపై ఆయన చర్చించారు. అనంతరం కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం తాను కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ గౌడ్, ప్రకాష్, విఠల్, నరసయ్య, సిహెచ్ దాసు, ఖలీల్, ఖయుం, గోవర్ధన్, ఉపాధ్యాయులు, మైపాల్, చంద్రకళ, శైలజ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, జూలై 3 (నినాదం న్యూస్)**



శ్రీ ఎస్‌పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ (సంఘం) అధ్యక్షుడు రాజ్ కుమార్ మేనకోడలు, మేనల్లుళ్ళ కోసం ఏర్పాటుచేసిన ఆఫ్ సారీ,(పట్టు పంచల) శుభకార్యంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు అందజేశారు.

## ఎడిఫై కిడ్స్ ది ఫస్ట్ స్టెప్ ప్రీ స్కూల్ ప్రారంభం

- పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కోర్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి

**మల్కాజిగిరి, జులై 3(నినాదం న్యూస్)**



నేరేడ్ మేట్ డివిజన్ పరిధిలోని సరస్వతి కాలనీలో ఎడిఫై కిడ్స్ ది ఫస్ట్ స్టెప్ ప్రి స్కూల్ ను బుధవారం నిర్వహకులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు, క్రమశిక్షణతో మెలిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిఫై కిడ్స్ ది ఫస్ట్ స్టెప్ ప్రి స్కూల్ నిర్వాహకులు ప్రిన్సిపల్ రేబాక మోహన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంతురావు, చిందం శ్రీనివాస్, శ్యామ్, సుమన్ గౌడ్, గంగాధర్, రాజు, కుమార్, ఎల్లయ్య, సర్వే నరేష్, శోభ, ప్రమీల, జయమ్మ, ఉమ, పరిమళ, ఆర్తి, నవనీత, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్కూలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్యేని కలిసిన దేవాలయ కమిటీ సభ్యులు

**మల్కాజిగిరి, జులై 3(నినాదం న్యూస్)**



బోనాలకు నిధులు మంజూరు చేయాలని పలు దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్స్ లోని కాలనీ, బస్తీలకు చెందిన పలు దేవాలయాల కమిటీ సభ్యులు బుధవారం బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆషాడం మాస బోనాల పండుగను ఘనంగా జరుపుకునేందుకు నిధులు మంజూరు చేయించాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతం లో వచ్చిన అన్ని దేవాలయాలకు నిధులు మంజూరు అయ్యేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, సురేష్ , సంపత్, పోచయ్య,, నవీన్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విడుదలైన ఖైదీలు

# సమాజంలో సత్ప్రవర్తనతో మెదగాలి

**డిజి సౌమ్య మిశ్రా**



**కాప్రా, జులై 3: (నినాదం న్యూస్)**
విడుదలైన ఖైదీలు సమాజంలో సత్ప్రవర్తనతో మెదగాలని జైల శాఖ డీజీ సౌమ్య మిశ్రా అన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో పలువురు ఖైదీల మంచి ప్రవర్తన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఖైదీలను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 213 మంది ఖైదీలను విడుదల చేశారు. విడుదలైన వీరందరికీ ఉపాధి అవకాశాలకు జైళ్ల శాఖ ప్రత్యేకంగా జాబ్ మేళాను బుధవారం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా చర్ల పెల్లి కేంద్ర కారాగారంలో విడుదలైన ఖైదీలను ఉద్దేశించి డిజి సౌమ్య మిశ్రా, మాట్లాడారు. విడుదలవుతున్న ఖైదీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ జైళ్ళ శాఖ చరిత్రలో నేడు ఓ మైలు రాయి లాంటిదని అన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఖైదీల కుటుంబ సభ్యులు ప్రజావాణిలో తమ కుటుంబ సభ్యుల విడుదలకు చొరవ చూపాలని దరఖాస్తులు ఇచ్చారన్నారు. ఈ వినతులను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి ఒక హై లెవెల్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం గైడ్లైన్స్ ప్రకారం.. ఈ హైలెవెల్ కమిటీ ఒక లిస్ట్ తయారు చేసిందన్నారు. ఆ లిస్టును కేబినెట్కు పంపామని.. కేబినెట్ ఆమోదం పొందిన తరువాత.. గవర్నర్ కూడా ఆమోదించారని డీజీ తెలిపారు. దీంతో ఖైదీల విడుదలకు హోంశాఖ సెక్రటరీ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. 205 మంది యావజ్జీవ కారాగర శిక్ష అనుభవించిన ఖైదీలు.. 8 మంది స్వల్ప కాలిక శిక్ష పడిన ఖైదీలు బుధవారం విడుదలయ్యా రని డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. విడుదలవుతున్న ఖైదీలందరికీ జీవితంలో ఇది రెండో అవకాశం అని, ఈ అవకాశాన్ని ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని హితవు చెప్పారు. జైళ్లలో కేవలం శిక్ష మాత్రమే కాదు.. శిక్షణ కూడా ఇచ్చామన్నారు. ఖైదీలకు పలు వృత్తి విద్య నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. జైలులో ఖైదీలు తయారు చేసే వస్తువులకి మార్కెట్లో డిమాండ్ ఉందన్నారు. జైలుకు వచ్చిన వారిలో నిరక్షరాస్యులను సైతం అక్షరాస్యులుగా మార్చమ న్నారు. జైలులో చదువు కుని కొందరు ఖైదీలు పట్టభద్రులు అయ్యారని.. గోల్డ్ మెడల్ కూడా సాధించారని డీజీ చెప్పారు. కాగా, ఖైదీలు విడుదల అయ్యాక వారికి ఉపాధి ఎలా? అనే అంశంపై సీఎం, గవర్నర్ అడిగారని డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. 70 మంది ఖైదీలకు జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకుల్లో ఉపాధి కల్పించామన్నారు. శిక్షకాలంలో ఇస్తున్న జీతం కంటే.. ఎక్కువ జీతం ఇస్తున్నామని తెలిపారు. ముగ్గురు మహిళా ఖైదీలకు జైళ్ల శాఖ స్టోర్లలో ఉద్యోగాలి చ్చామని డీజీ తెలిపారు. ఇప్పటి వరకు విడుదలైన ఖైదీలలో మూడో వంతు ఖైదీలకు ఉపాధి కల్పి ంచామని వివరించారు. అంతేకాదు.. జైలు నుంచి విడుదలయ్యాక ఉపాధి దొరక్కపోతే ఖైదీలు తమను సంప్రదించొచ్చని.. ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తామని, డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. కొంతమంది మహిళా ఖైదీలు తమకు కుట్టు మిషన్ ఇస్తే ఉపాధి పొందుతామని అడిగారన్నారు. అడిగిన వారందరికీ కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విడుదలైన ఖైదీలు మంచి పౌరులుగా ఉండి సమాజ సేవలో పాలుపంచుకోవాలని సూచించారు. డీజీ. విడుదలవుతున్న ఖైదీల పట్ల కుటుంబం, సమాజం సానుభూతితో ఉండాలని కోరారు. విడుదల అవుతున్న ఖైదీలకు ఇదే ఆఖరి అవకాశం అని స్పష్టం చేశారు. అలాగే జైలు నుంచి విడుదలవుతున్న ఖైదీలకు తమ స్వగ్రామా లకు వెళ్లడానికి ఉచిత రవాణా సౌకర్యం కల్పిం చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. రాజేష్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (అడ్మిన్), తెలంగాణ, హైదరాబాద్ ఎన్.మురళీ బాబు, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (వెల్ఫేర్), తెలంగాణ, హైదరాబాద్: డాక్టర్ డి.శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, హైదరాబాద్ రేంజ్, ఎం. సంపత్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, వరంగల్ రేంజ్, సంతోష్ కుమార్ రాయ్, సూపరింటెండెంట్ ఆఫ్ ప్రిజన్స్, సెంట్రల్ జైలు, ఎన్. శివ కుమార్ గౌడ్, జైళ్ల సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు, హైదరాబాద్‌బీ టి.కళాసాగర్, జైళ్ల సూపరింటెండెంట్, ఖైదీల వ్యవసాయ కాలనీ, వరంగల్ ఖైదీలకు కౌన్సెలింగ్ చేసిన అకెళ్ళ రాఘవేంద్ర, మోటివేషన్ స్పీకర్ శ్రీమతి జాస్తి రాజేశ్వరి ఫ్యామిలీ కౌన్సిలర్‌సైకాలజిస్ట్, విడుదలైన ఖైదీల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# అంగన్వాడీల బలోపేతానికి ప్రత్యేక చర్యలు

**శిశు సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 3 నినాదం న్యూస్ :**
అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటందని శిశు సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అంగన్వాడీలలో అందిస్తున్న పౌష్టిక ఆహారం, పూర్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నపిల్లలకు బోధించే పాఠ్య ప్రణాళిక, ఆటపాటలపై సిడిపి ఓలు, సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ప్రత్యేక కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడిల లో గతంలో మాదిరిగా కాకుండా పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా పిల్లలకు ఆటలు, పాటలతో పాటు ప్రాథమిక విద్యగా బోధనలుగా వించాలన్నారు. షామ్ (అతి తీవ్ర లోప పోషణ) మామ్ (తీవ్ర లోప పోషణ) పిల్లలను గుర్తించి వారికి వారికి కావలసిన పౌష్టిక ఆహారంతో పాటు బాలామృతాన్ని పిల్లలకు కచ్చితంగా ఇచ్చే విధంగా చూడాలన్నారు. గ్రామాల వారిగా ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎంలతో పాటు రాష్ట్రీయ బాల స్వాత్యా బృందాలతో కలిసి అంగవైకల్యం, బుద్ధి మాంద్యం పిల్లలను గుర్తించి 21 రకాల వైద్య



సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆమె తెలిపారు.
జిల్లాలో 1079 మంది అంగవైకల్యం గలవారుగా నమోదు చేసుకోవడం జరిగిందని, నెల రోజులలోపు సదరం క్యాంప్ లను నిర్వహించి గుర్తింపు కార్డులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగవైకల్యంతో కూడుకున్న వ్యక్తులకు ఖాళీలను గుర్తించి రిజర్వేషన్ల ప్రాతిపదికన అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమె తెలిపారు. బుద్ధి మాంద్యం, బదిరుల సౌకర్యార్ధ నిమిత్తం మండల కేంద్రాల్లో భవిత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ కేంద్రంగా బుద్ధి మాంద్యం పిల్లలకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణతోపాటు పున రావాసాన్ని కల్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లి, శివ రెడ్డి పేటలోని అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక కార్యదర్శి ఆకస్మిక తనిఖీ గావించారు. ఈ సందర్భంగా పిల్లలకు అభ్యసిస్తున్న పాఠ్యాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్,డిఆర్డిఓ శ్రీనివాస్, డిఎం హెచ్ఓ పల్వాన్ కుమార్, డిసిహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ డిడబ్ల్యుఓ వెంకటేశ్వరమ్మ లు పాల్గొన్నారు.

# డిసిపి ఐపిఎస్ పాటిల్ కాంతిలాల్‌కు ఘన సన్మానం

**మహేశ్వరం, జులై 3 (నినాదం న్యూస్)**
హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాటిల్ కాంతి లాల్ సుభాష్‌ను పలువురు మంగళవారం నాడు కలిసి సన్మానించారు. ఆయనను హైదరాబాద్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ జనరల్ సెక్రెటరీ ఆల్ జోన్స్ శ్రీ కిషన్ శర్మ, సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఖాజా ఘజిఉద్దీన్, జాయింట్ సెక్రెటరీ ఐజాజ్ ఖ్వుఅదిరి, మహమ్మద్ రిజ్వాన్, ఎం.కే అసిఫుద్దిన్, జి సుభాష్ కుమార్, సంతోష్ నగర్, మాదన్నపేట్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, సౌత్ జోన్ పీస్ కమిటీ తెలంగాణ స్టేట్ జర్నలిస్టు సింగ్, వివేక్ సింగ్, అన్వర్ హుస్సేన్, మహమ్మద్ సోయెబ్ ఉద్దీన్, బిపిన్ సింగ్, మహమ్మద్ ఇషాఫ్, వహుద్దీన్, అయూబ్ ఖాన్, సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు పీస్ కమిటీ అండ్ బిఆర్ఎస్ చింతల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ సలీం ఖాజా స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అడ్వాన్స్ గా ఆషాడ బోనాలు శుభాకాంక్షలు తెలిపారు.



పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుతూ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భముగా డిసిపి మాట్లాడుతూ.. శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కల గకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహి ంచుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య లున్న సంపదిత పోలీసు అధికారుల దృష్టికి తీసు కురావాలన్నారు. పీస్ కమిటీ యువత ముందు ండాలన్నారు. స్థానిక సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పలువురు సభ్యులు అభిమానులు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టిగా కృషి

- **జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 3 నినాదం న్యూస్:**
మత్తు పదార్థాల నిర్మూలనకై సమిష్టిగా కృషి చేయాలనీ, గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవని , అన్ని శాఖల సమిష్టి కృషితోనే మత్తు పదార్థాలను జిల్లాలో సమూలంగా నిర్మూలించాలని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుదీర్ కుమార్ అన్నారు. బుధవారం విసి కాన్ఫరెన్సు హాలు నందు ఎక్సైజ్, విద్యాశాఖ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, రెవెన్యూ, అగ్రికల్చరల్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో మత్తు పదార్థాల నివారణ, పండించడం, రవాణా పై తీసుకోవలసిన నిర్ణయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతూ వెళ్లాలని, జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల నందు ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులలో మత్తు పదార్థాలపై, వాటి వల్ల కలుగు అనర్థాలపై అవగాహనను కల్పించాలని, ప్రతి ఆంటీ డ్రగ్ కమిటీల నందు పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రుల



భాగస్వామ్యంతో ఐదుగురికి తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకై ప్రత్యేకంగా ర్యాలీలు, వ్యాసరచన పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల హాస్టల్లో నందు ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి వినియోగదారులకు కౌన్సిలింగ్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమాజంలో మరియు విద్యా సంస్థల నందు, మత్తు పదార్థాలపై ఎటువంటి సమాచారం ఉన్న పోలీసు అధికారులకు సూచించాలని తెలిపారు. గ్రామాలను గంజాయి విక్రయదారుల ఆశలో పడి రైతులు గంజాయిని పండిం చినట్లయితే ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధి చేకూరదని, కేసులు నమోదు చేయబడతాయని అన్నారు. ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాలలో గంజాయి విక్రయ దారులు ప్రయాణిస్తున్నట్లు, వికారాబాద్ జిల్లాలో గంజాయిని తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు, వాటిని అడ్డుకు కునేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అప్ర మత్తంగా ఉంటూ ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తూ అడ్డుకుంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి రైతులకు చైతన్య పరిచడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి కార్యక్రమాలపై, వారి దినసరి చర్యల పై పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు. ఈ సమావే శంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిప్యూటి డిఎంహెచ్ఓ జీవరాజ్, అబ్కారి శాఖ సుపరింతెన్డేంట్ శ్రీనివాష్ రెడ్డి , సిఐ వెంకటేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఇన్చార్జిగా జడ్పీ సీఈఓ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 3 నినాదం న్యూస్:**



వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఇన్చార్జిగా జడ్పీ సీఈఓ సుధీర్‌ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం నాడు నియమి ంచారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహన అధికారిగా ఉన్న సుధీర్ కు అదనంగా అదనపు కలెక్టర్ ఇన్చార్జిగా బాధ్యతలనిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## కులాంతర వివాహితలకు ఎమ్మెల్యే మర్రి ఆర్థిసాయం



**మల్కాజిగిరి, జులై 3(నినాదం న్యూస్)**
మల్కాజిగిరి డివిజన్ కృపా కంప్లెక్స్‌కి చెందిన తాళ్లూరి పవన్ రాజేష్ (ఒసి) సీమల పుష్పాలత (ఎస్సీ ) కులాంతర వివాహం చేసుకొని ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ ఇన్సెంటివ్ క్యాష్ అవార్డు ఎస్సీ సంక్షేమశాఖ కి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 2 లక్షల 50 వేల (రూ.2,50,000)విలువగల ఫిక్స్ డిపాజిట్ బాండ్ పత్రాలను బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులాంత వివాహం చేసుకున్న వాళ్ళు ఈ అవకాశాన్ని సద్విని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీకర్ రెడ్డి, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## అమనగల్లు ఎస్ఐ శ్రీనివాసులుకి విజయ్ రాథోడ్ శుభాకాంక్షలు




**మహేశ్వరం, జులై 3 (నినాదం న్యూస్)**
రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల గురువారం బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఐ శ్రీనివాసులు ను బుధవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన ఆరాధ్యదైవం అయిన శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహరాజ్ చిత్రపటాన్ని అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ... నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐ శ్రీనివాసులు కు శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మండలంలో ఉత్తమ సేవలు అందించి మండలాన్ని ప్రగతి పథంలో తీసుకువెళ్లాలని శాంతి భద్రతల విషయంలో మండలాన్ని కాపాడాలని కోరుకు న్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నేతలు శ్రీను, తెనాలి, భాస్కర్, కిషన్, జయందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీని సన్మానించిన జంటుపల్లి వెంకట్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 3 నినాదం న్యూస్:**
తాండూర్ నియోజకవర్గ పరిధిలోని యాలాల్ మండల ఎంపీపీగా బాలేశ్వర్ గుప్తా ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పలువురు సన్మానించారు. పదవి కాల వీడుకోలు మహోత్సవంలో పాల్గొని అభినందించిన బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్, బిజెపి సీనియర్ నాయకులు పటేల్ విజయ్ కుమార్, తాండూరు పట్టణ మాజీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మండల కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, దేవనూర్ మాజీ సర్పంచ్ ఆకుల శివకుమార్ తదితరులు ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్ మాట్లాడుతూ మండల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ ఐదేళ్ల కాలం పాటు విజయవంతంగా పదవి కాలం పూర్తి చేసుకున్న మండల బాడీ సభ్యులను అభినందించారు.



## లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీజ**



**ములుగు జూలై 3 నినాదం న్యూస్ :** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. బుదవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీజ వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి శ్రీజ విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యను అభ్యసించడంలో మెలుకువ లు నేర్చుకోవాలని జీవిత ఆశయం కోసం సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని, ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును మాత్రం పక్కనపెట్టకూడదని, విద్యార్దులు బట్టి బట్టే విధానాన్ని కాకుండా విషయాన్ని అర్థం చేసుకుంటూ చదుకోవాలని, టీచర్స్ కూడా విద్యార్దులకు అదే విధంగా విద్యను బోధించాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్నా అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని, ఉపాధ్యాయ బృందం సమయపాలన పాటించాలని విద్యార్థుల పట్ల , విద్య భోధన , విద్యార్దులకు అందించే ఆహారం విషయం లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా శంకర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్**



**కాప్రా /జవహర్ నగర్ జూలై 3 నినాదం న్యూస్ :** జవహర్ నగర్‌లో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ జన్మదినం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, కేక్ కట్ చేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు, బీఆర్ఎస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షుడు, భాష ఓని కొండల్ ముదిరాజ్, నంగునూరు అశోక్ గుప్తా, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ సభ్యులు విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్ల వినయ్ కుమార్, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొని శంకర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి'



**ఇల్లందు,జూలై3(నినాదం న్యూస్):** నీట్,నెట్ పరీక్షల పేపర్ల లీకేజీలను నిరసిస్తూ నేడు దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పట్టణ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల కళాశాలలో బంద్ నోటీసులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజ్ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అప్రజాస్వా మ్యంగా విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా చేపడుతున్న దేశవ్యాప్త బంద్‌కు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భయ్యా అభిమన్యు,పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు సాయి కుమార్, మౌనిక,లక్ష్మి, నిర్మల,పూజిత,కల్పన,రమ్య పాల్గొన్నారు.

## డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా

**- కార్పొరేటర్ నిహారిక గౌడ్**



**కాప్రా / జవహర్ నగర్, జులై 3: నినాదం న్యూస్ :** డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని 28వ డివిజన్ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయం పక్కన కార్పొరేషన్ సహాయంతో మూడు లక్షల రూపాయలు నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో జవహర్ నగర్ అభివృద్ధి చెందుతుందని 28 డివిజన్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ , జమాల్పూర్ నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లె పుల శ్రీకాంత్ యాదవ్, రమేష్ చారీ, సింగన్న, బాలరాజు, దేవేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, రాజు బూడిద వెంకటేష్, చెన్నా రెడ్డి, శ్రీమాన్,శ్రీనాధ్, మిట్టు బిక్షపతి, ఎమ్. మంజుల విజయ లక్ష్మి సుధా, రవి భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

**-ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం**



**చేవెళ్ల జులై 03 (నినాదం న్యూస్) :** చేవెళ్ల ప్రాథమిక సహకార సంఘం కార్యాల యంలో బుధవారం సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అధ్యక్షత ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి గీతా రెడ్డి హాజరయ్యారు. రైతుభరోసాపై రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. 10 ఎకరాల్లో సాగు చేసిన రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, సాగుచేసిన చేయకున్న పది ఎకరాల రైతులకు ఇవ్వాలని కొందరు రైతులు తెలుపగా 5 ఎకరాల రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, వాటితోపాటు సబ్సిడిపై విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇవ్వాలని రైతులు తమ అభిప్రాయాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, ఏడీఏ రమాదేవి, వ్యవసాయ మండల అధికారి తులసి, ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు, డైరెక్టర్లు పాటి దామోదర్ రెడ్డి. పైండ్ల మధుసుధన్ రెడ్డి. బండారు సువర్ణ. మద్దెల లక్ష్మమ్మ, అంజి రెడ్డి, నర్సింలు, రాములు, శ్యామలయ్య, సీఈఓ వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

## సంపత్ కుమార్ కుంటుంబాన్ని పరామార్శించిన ఎమ్మెల్యే బండారి



**కాప్రా, జులై 3(నినాదం న్యూస్)** చర్లపల్లి డివిజన్‌కి చెందిన బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు సంపత్ కుమార్ తల్లి హైమావతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయంను తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి బుధవారం సంపత్ వాళ్ళ ఇంటికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న హైమావతిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పలకరించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ నాయకులు నేమురి మహేష్ గౌడ్, జై, తదితరులు పాల్గొన్నారు.

# వృక్షాలతోనే ఆరోగ్యం

- సత్తుపల్లిలో ఘనంగా వనమహోత్సవం
- హాజరైన పొంగులేటి, కొండా సురేఖ
- పాల్గొన్న ఆశ స్వచ్ఛంద సంస్థ సభ్యులు



**సత్తుపల్లి, జూలై 3 (నినాదం న్యూస్)** భవిష్యత్ తరాలకు మంచి చేయాలంటే, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సత్తుపల్లి మండలం గొల్లగూడెంలో వన మహోత్సవంలో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అటవీశాఖచే గొల్లగూడెంలోని అటవీ భూమిలో 33,320 మొక్కలు నాటే కార్యక్రమం మంత్రులు చేపట్టారు. అనంతరం అటవీశాఖచే ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తుల స్టాల్, ఫోటో ప్రదర్శనను మంత్రులు తిలకించారు. అనంతరం మంత్రులు సత్తుపల్లి లోని జలగం వెంగళరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల చేరుకొని, వనమహోత్సవంపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మనిషి మనుగడ కు పచ్చదనం ఎంతో ముఖ్యమని అన్నారు. ఆరోగ్యంగా పూర్వం వందేళ్లు బ్రతికారంటే దానికి చెట్లే కారణమన్నారు. మొక్క నుండి చెట్టు వరకు మనిషికి ఎంతో అవసరమైనదని తెలిపారు. పచ్చదనం గొప్పతనం ప్రతిఒక్కరికి తెలియాలన్నారు. పచ్చదనం లోకి వెళ్తే, ఒత్తిడికి దూరమై ప్రశాంతత చేకూరుతుందన్నారు. మొక్క నుండి చెట్టుకు ఎదగాలంటే ఎంతో శ్రమ అవసరమని, అదే చెట్టును నరకాలంటే ఒక్క క్షణం చాలని ఆయన అన్నారు. పచ్చని చెట్లను పెంచితే తప్ప, మనిషికి మనుగడ లేదని మంత్రి అన్నారు. గడచిన 20 సంవత్సరాలుగా ఆశ ఫౌండేషన్ పేరుతో చేపడుతున్న స్వచ్ఛంద కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలన్నారు. రాష్ట్రంలో 20 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకొని, ప్రతి జిల్లాకు ఒక లక్ష్యం పెట్టినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో 14 వేల నర్సరీల్లో 22 కోట్ల మొక్కలను సిద్ధం చేశామన్నారు. ప్రతి శాఖకు లక్ష్యం మేరకు మొక్కలు నాటుటకు ఏర్పాట్లు చేశామన్నారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంతమని, వాతావరణ కాలుష్యం ఎంతో ఉంటుందని అన్నారు. గ్లోబల్ వార్మింగ్ పెరిగితే వర్షాలు పడవని, పంటలు పండక, ఆహార కొరత ఏర్పడుతుందని అన్నారు. కోనసీమ పచ్చదనానికి ఎంతగా ప్రాముఖ్యత పొందిందో, తెలంగాణా కోనసీమలా అంతే ప్రాముఖ్యత పొందాలన్నారు. అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులకు కళాశాల, పాఠశాలల విద్యార్థులు జాతీయపతాకం చేతబూని స్వాగతం పలికారు. ఎన్ సిసి విద్యార్థులు స్వాగతం పలుకగా, కొమ్ముడోలు కళాకారులు నృత్యంతో అలరించారు. పచ్చ పచ్చని పల్లె పాటకు పాఠశాల విద్యార్థినులు వేసిన నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. అనంతరం వనమహోత్సవం పై అవగాహనకు చేపట్టిన ర్యాలీని మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, సైన్స్, టెక్నాలజీ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి అహ్మద్ నదీమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కొత్తగూడెం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, సత్తుపల్లి బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ కె. మహేష్, ప్రకృతి కవి జయరాజ్, మట్టా దయానంద్, మువ్వా విజయ్ బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఉనికి కోసమే అఖిలపక్షం ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం

- 25 ఏళ్లు గుమ్మడికి,5 ఏళ్లు హరిప్రియకి రైతులు గుర్తుకు లేరా
- కాంగ్రెస్ తోనే అన్ని రకాల అభివృద్ధి సాధ్యం
- ఎమ్మెల్యే కోరం కనకయ్య వ్యాఖ్యలు



**ఇల్లందు, జూలై3 (నినాదం న్యూస్)** ప్రతిపక్షాలు తమ ఉనికి కోసమే ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పేరుతో మంగళవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో రోళ్లపాడులో పర్యటించిన సంఘటనపై ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పందించారు. బుధవారం తన క్యాంప్ కార్యాల యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో కేవలం ఉనికి కొరకే అఖిలపక్షం ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్ట్ 2016లోనే ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన జరిగిందని,రెండు జిల్లాలకు నీళ్లు ఇస్తామన్న కేసీఆర్ లక్షలాది ఎకరాల్లో నష్టం జరిగే విధంగా నిర్ణయం తీసుకుంది కూడా కేసీఆర్ఏ అని మండిపడ్డారు. తాను ఓడిపోయాక 5 ఏళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా కొనసాగిన హరిప్రియ, గతంలో 25 ఏళ్లు కొనసాగిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య రైతులకు నష్టం జరుగుతుంటేఎక్కడికి పోయారని ఘాటుగా విమర్శించారు. గత ప్రభుత్వంలో డిపిఆర్ చూపుతూ ప్రజలను మోసం చేస్తున్నారని,ఇప్పటికైనా అఖిల పక్షం నాయకుల దృష్ప్ చారాన్ని మానుకోవాలన్నారు. రైతులకు నష్టం జరగకుండా చూసే ప్రభుత్వం కాంగ్రెస్ దే అని ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి నీళ్లు అందించి సస్యశ్యామలంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యంగా ఎమ్మెల్యేగా తన బాధ్యత అని పేర్కొన్నారు. గత ఎమ్మెల్యే చేతకాక మాపై విమర్శలు చేయడం తగదని, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని హెచ్చరించారు. అవసరమైతే రైతుల కొరకు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌తో మాట్లాడి నియోజకవర్గంలో రైతులకు నష్టం జరగకుండా చూస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంపీపీ చీమల నాగరత్నమ్మ,వైస్ ఎంపీపీ మండల రాము,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్,పులి సైదులు,నాయకులు మడుగు సాంబమూర్తి,ఆముదాల ప్రసాద్ పాల్గొన్నారు.ం

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసిన సట్టు వెంకటేశ్వర్లు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 3(నినాదం న్యూస్)** ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, చింతకాని మండల బిసి సెల్ అధ్యక్షుడు,సట్టు వెంకటేశ్వర్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట కొత్తపల్లి బసవ్వయ్య.తదితరులు పాల్గొన్నారు.

## నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి

**- ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి**
**- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు**



**ఆళ్లపల్లి జూలై 3 నినాదం న్యూస్** ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి అని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాలలో టిపిటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు వై నాగేశ్వరరావు అధ్యక్షత సమావేశం వహించగా టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు మాట్లాడారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ఈ నెల 6న గిరిజన సంక్షేమ కమిషనర్ హైదరాబాద్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. సుమారు పన్నెండు సంవత్స రాలుగా పదోన్నతులు, ఆరు సంవత్సరా లుగా బదిలీలు,పన్నెండు సంవత్సరాలుగా ప్రత్యక్ష నియమాకాలు లేవు. 2013-14సంవత్సరములు కన్వర్ట్ చేయబడిన ఆశ్రమ పాఠశాలలకు నేటికి పోస్టులు మంజూరి చేయబడలేదు,పది హేను సంవత్సరములుగా సిఆర్టిలు శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులు ఆందోళ న ఉద్యమాలు చేయవలసిన సమయం ఆసన్న మైదన్నారు. మండలం నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలోకదిలి,గిరిజన సంక్షేమ కమిషనర్ హైదరాబాద్ కార్యాలయం ముందు జరుగు నిరసన ప్రదర్శన ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరం రాంబాబు, జి. జోగయ్య, కల్తీ. వసంతరావు, వేల్పు. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం మానవాళి మనుగడకే ప్రమాదకరం

**◆లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు**



**ఖమ్మం, జూలై 3,( నినాదం న్యూస్ ):** ప్లాస్టిక్ వాడకం మానవాళి మనుగడకే అత్యంత ప్రమాదకరమని లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు, ప్రభుత్వ వైద్యులు బొలికొండ శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వాడక నిషేధ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ క్లబ్, ఫిమేల్ యోగ క్లబ్‌లతో కలిసి ప్లాస్టిక్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన విధానంలో ప్లాస్టిక్ వాడకం అత్యంత హానికరమైనదని అన్నారు. ప్లాస్టిక్ వాడకం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులు మట్టిలో కలిసిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుందని ప్లాస్టిక్ వాడకం వలన మనంతట మనమే మన ప్రాణాలకే ముప్పు కలిగించుకుంటున్నామన్నారు. ప్రజలు బజారుకు వచ్చినప్పుడు ఇంటి నుండి గుడ్డ సంచులు తెచ్చుకోవాలన్నారు. ప్లాస్టిక్‌ను వాడటం నిషేధం విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలన్నారు. అనంతరం వారు కాటన్ చేతి సంచులను ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి ఏ గోవిందరావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరరావు, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీదేవి, యోగా పరివార్ అధ్యక్షులు శ్రీలతారెడ్డి, కార్యదర్శి ప్రతిమ, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ డిపిసి రావు, కార్యదర్శి ఖాదర్ బాబు, సభ్యులు రమేష్, పుల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**ఇల్లందు,జూలై3(నినాదం న్యూస్)** పట్టణంలోని మైనారిటీ జూనియర్ కళాశాలలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సందీప్ కుమార్ మాట్లాడుతూ..మండల ప్రాంతంలో ఫైబర్ నేరాలకు కొంతమంది వ్యక్తులు మోసపోయిన విషయాన్ని వివరించారు.సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఏలాంటి ఇబ్బంది ఎదురైనా 100కు ఫోన్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# బొగ్గు గనులు వేలం పాటను నిలుపుదల చేయండి

**- ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ డిమాండ్**




**మణుగూరు జూలై 3(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో తలమానికంగా ఉన్న సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ పేరుతో వేలంపాటిసి ఎందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక లాభాల బాటలో నడిచే సింగరేణి బొగ్గు గనులను విచ్ఛిన్నం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. లాభాల్లో నడిచే సింగరేణికి ప్రోత్సకాహాలు ప్రకటించాల్సిన కేంద్ర ప్రభుత్వం వేలంపాటలు పేరుతో కార్మికుల గుండెల్లో దడ పుట్టిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో సింగరేణి రూపురేఖలే మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ ప్రైవేటీకరణ గనులు వేలంపాటిన విషయాన్ని రాష్ట్రంలో ప్రతి కార్మికుడు ప్రతి పౌరుడు ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గ చర్య వేలంపాటకు వ్యతిరేకంగా అన్నియునులు కలిసి ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 12వ తారీకు నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తామని అన్నారు. ఐదో తేదీ నుంచి కలెక్టర్ కార్యాలయం ముందు అన్ని కార్మిక సంఘాలు కలిసి ఐక్యంగా ఆందోళన సిద్ధంగా ఉండాలని అన్నారు. అలాగే 10 వ తారీఖున అన్ని జిఎం కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించాలని, 18వ తారీఖున హైదరాబాదులో జరిగే వేలంపాట ప్రాంతంలో సింగరేణి పరిరక్షణ కోసం అన్ని యూనియన్లు మహాధర్నా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో తలమానికి ఉన్న సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ కాకుండా రాష్ట్ర బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఐక్యంగా పోరాటం నిర్వహించాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సింగరేణి సంస్థను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పోలు గదపాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో మిరియాలు రంగయ్య సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య చారి ఏఐటీయూసీ బ్రాంచ్ అధ్యక్షులు రాంగోపాల్ సుధాకర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### గనుల వేలాన్ని నిరసిస్తూ ఆందోళనలు




**ఇల్లందు,జూలై3(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్రంలో బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ ఎఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేయనున్నట్లు ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్,ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ తెలిపారు.బుధవారం జేకేఓసి,జీఎం కార్యాలయంలో ఫీట్ మీటింగ్‌లను నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 5 నుంచి 12 వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఆందోళన కార్యక్రమాల్లో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.క్లర్క్ స్టాఫ్ ఇంఛార్జి షెక్ ముస్తఫా,ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.సుందర్,ఫిట్ కార్యదర్శులు సంజీవ చారి,లచ్చిరామ్,సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మ దహనం



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలోని సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు కోల్ బ్లాకుల వేలాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఖండించారు. బుధవారం పట్టణంలోని బుగ్గ వాగు బ్రిడ్జి వద్ద పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ శ్రేణులు,టీబీజీకేఎస్ నాయకులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిబిజీకేఎస్ ఇల్లందు బ్రాంచి ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్,కాంతారావు,ఉద్యమ నాయకులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు బొగ్గు గనులను వేలం వేయడానికి శ్రీకారం చుట్టడం దురదృష్టకరమన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వాలు అనుసరి స్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బెల్ట్ ప్రాంతాలైన ఆరు జిల్లాల్లో దశలవారీగా ఆందోళన చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసి సింగరేణి మను బడును కాపాడుకుంటామని దీమా వ్యక్తం చేశారు. నాయకులు సిలివేరి సత్యనారాయణ,పరుచూరి వెంకటేశ్వర్లు,అబ్దుల్ నబీ,గిన్నారపు రాజేష్,సత్తాల హరికృష్ణ,దేరంగుల పోషం,ఎస్కే కాజా,ఆదూరి రవి, బి.సత్యనారాయణ, చాంద్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అన్ని సౌకర్యాలు కల్పించాలి





- **వసతి గృహాల అధికారులకు తల్లికున్నంత ఓర్పు ఉండాలి**
- **విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం**
- **కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**నల్గొండ బ్యూరో, జులై 3(నినాదం న్యూస్)** ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ విద్యనభసించే విద్యార్థులు అందరూ దారిద్ర్యరేఖకు దిగువనున్న వారే ఉంటారని,హాస్టల్‌వార్డెన్‌గా పనిచేసే అధికారులకు తల్లికున్నంత ఓపిక ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయా వరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో అన్ని సంక్షేమ హాస్టళ్ల వెల్ఫేర్ అధికారులు, కేజీబీవీ పాఠశాలలు, మోడల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, సంబంధిత జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. హాస్టల్లను సరైన విధంగా నిర్వహించాలని, హాస్టళ్లలో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని, ఎక్కడ తాగు నీటి కలుషితం లేకుండా చూసుకోవాలని, అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం వంట సామాగ్రి సరఫరా చేస్తున్నది. లేనిది చూడాలని, అన్ని హాస్టళ్లలో నిర్దేశించిన ప్రకారం సీట్లు భర్తీ చేయాలని ,ఎక్కడైనా హాస్టల్ సీట్లకు డిమాండ్ ఎక్కువగా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు."హాస్టల్ ఇల్లు లాంటిది. హాస్టల్ నిర్వహణ చాలా కష్టతరమైనప్పటికీ ప్రభుత్వం పేద విద్యార్థులకు సేవ చేసే భాగ్యాన్ని మనందరికి కల్పించింది. ప్రభుత్వమిచ్చిన అన్ని సౌకర్యాలు కల్పించి వారిని బిడ్డల్లాగా చూసుకోవాలి" అని కలెక్టర్ చెప్పారు.

జిల్లాలో హాస్టళ్ళు, కేజీబీవీలు, మోడల్ స్కూల్‌లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు తన దృష్టికి రాకూడదని, ఎట్టి పరిస్థితులలో హాస్టల్ నిర్వ హణ పట్ల నిర్లక్ష్యం వహించకూడ దని, భోజనం విషయంలో ఎక్కడ రాజీ పడవ ద్దని, హాస్టళ్లలో ఎక్కడైనా చిన్నచిన్న మరమ్మ తులు ఉంటే తక్ష ణమే చేయించాలని, సాధ్యం కానివి జిల్లా అధి కారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని, ఆ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని, హాస్టళ్ల లో సమస్యలను తొలగిస్తామని, అవసరమైన సౌకర్యాలని కల్పిస్తామని, తద్వారా వారికి నాణ్య మైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని, తాగునీటిపైన ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని, హాస్టళ్ళు, కేజీబీవీ పాఠశాలలు, మోడల్ స్కూల్‌లకు నాణ్యమైన బియ్యం వచ్చేలా చూస్తామని, తాగునీరు, శానిటేషన్ సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని, అలాగే తక్కిన విషయాలపై సైతం జిల్లా అధికారులు తనకు దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర,సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ఇంచార్జ్ అధికారులు పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర రావు, హౌసింగ్ పిడి రాజ్‌కుమార్,డిఈఓ భిక్షపతి,. జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి విజయేందర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు,కెజిబివి పాఠశాలలు,మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాల్స్, తదితరులు హాజరయ్యారు.

## ప్రభుత్వం దృష్టికి రైతుల అభిప్రాయాలు

**జిల్లా సహకార అధికారి ఎస్. పద్మ**



**కోదాడ, జూలై 3(నినాదం న్యూస్):** రైతు భరోసా పథకం పట్ల రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సహకార అధికారి ఎస్. పద్మ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ ఓరుగంటి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 47 సహకార సంఘాల్లో గత నెల 29 నుండి నేటి వరకు రైతులతో సమావేశాలు నిర్వహించామని ఈ సమావేశాల్లో రైతులు రైతు భరోసా నిధులు 5 ఎకరాలకే పరిమితం చేయాలని, మరికొందరు 10 ఎకరాలకు వరకు ఇవ్వాలని, చిన్న ఉద్యోగస్తులకు వర్తింపజేయాలని, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములు, సాగుకు పనికి రాని భూములకు వర్తింప చేయకూడదని ఇలా భిన్న రకాలైన అభిప్రాయాలను తెలియపరచారని వాటన్నింటినీ నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా, వైస్ చైర్మన్ బుడిగం.నరేష్,సీఈఓ మంద.వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రావు,గుజ్జ బాబు,పార్వతి,శెట్టి. శ్రీనివాసరావు,చంద్రమౌళి, కమతం. వెంకటయ్య, పుల్లయ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్**



**కోదాడ,జూలై 3(నినాదం న్యూస్):** యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించి పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల. అంజన్ గౌడ్ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక సీసీ రెడ్డి స్కూల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కార్ వరల్డ్ వీల్ ఏలైన్మెంట్ షోరూమ్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ కొలువుకై వేచి చూస్తూ సమయం వృధా చేసుకోకుండాయువత తమకున్న నైపుణ్యాన్ని బట్టి స్వయంఉపాధిలో రాణించాలన్నారు.ఆటోమొ బైల్ వంటి అనేక రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని వాటన్నింటినీ సద్వినియోగం చేసుకొని జీవితంలో ఆర్థికంగా స్థిరపడాల న్నారు.అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వం´రావు జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు ముడియాల. సతీష్ రెడ్డి, నజీర్ మల్బూర్,శ్రీను, సతీష్,ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాలను సందర్శించిన కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 3 (నినాదం న్యూస్)** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 16వ డివిజన్ ధర్మారం లోని పశు వైద్యశాలను సందర్శించి పశువులకు లంబి స్కిన్ (దద్దుర్లు) వ్యాధి సోకకుండా టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి రమేష్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, డాక్టర్ రామ్ మోహన్, డాక్టర్ డి నాగరాణీ, జె వి ఓ పశు వైద్యశాఖ సిబ్బంది, గోదాసి రాజు, ఆరే సాంబశివుడు, గొడిశాల వేణు, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన అదనపు కమిషనర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 3 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ వరంగల్ బల్దియా ఇన్చార్జి అదనపు కమిషనర్, ఇంచార్జి సెక్రెటరీగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన కాశీబుగ్గ డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి నీ ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగాగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ అదనపు కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మండలానికి రూ.50 కోట్లు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- **వేం చలువతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు**



**కేసముద్రం, జూలై 3, (నినాదం న్యూస్):** మండల ప్రజలు యెంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ డిగ్రీకళాశాలకు ప్రభుత్వం బుదవారం పచ్చ జెండా ఊపింది. గత ఎన్నో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతూ మహబూబాబాద్ కు వెళ్లి డిగ్రీ చదివే విద్యార్థుల ను దృష్టి లో పెట్టుకొని, వారు ఇక ఇబ్బందులు పడకూడదని కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కు ప్రయత్నించిన వేం నరేందర్ రెడ్డి కి మండల ప్రజలు రుణపడి వుంటారని పుర ప్రముఖులు పేర్కొన్నారు. అలాగే రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 75కోట్లతో నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తుందని, 25 కోట్లు అమ్మినాపురం నుంచి విలేజి కేసముద్రం దర్గా వరకు మరో 25 కోట్లు కేసముద్రం బైపాస్ రోడ్డు మరో 25 కోట్లు గూడూరు మండలానికి కేటాయించారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లను సంప్రదిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేకపూజలు



**చింతపల్లి, జూలై 3 (నినాదం న్యూస్)** హైదరాబాదులోని కర్మన్ ఘాట్ లో కొలువుతీరిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఎమ్మెల్యే బాలు నాయక్,ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, పార్టీ జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్, గునురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన వేడుకలు



**చింతపల్లి, జూలై 3 (నినాదం న్యూస్)**దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.బాణాసంచా కాల్చి, నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సవాల మధ్య ఎమ్మెల్యే బాలు నాయక్ చేత కేకు కట్ చేయించారు. రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బాలునాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ తన జన్మదిన శుభ సందర్భంగా మండ లంలోని వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చి, తనకు శుభాకాం క్షలు అందజేసిన కార్యకర్తలకు, నాయకు లకు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, కొండూరు పవన్ కుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, జంగిటి నరసింహ యాదవ్ ,హరిలాల్ నాయక్,రవి నాయక్,పార్టీ మండల నాయకులు యాచారం యాదయ్య గౌడ్, ఎరుకల వెంకటయ్య గౌడ్,గుండ్లపల్లి నరసింహారెడ్డి, కాసారపు శ్రీనివాస్, కాయితి జితేందర్ రెడ్డి, డి శ్రీనివాస్ యాదవ్, సరస్వతీ శత్రుఘ్నరాజు, దొంతం దోతి రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్,ఉప్పు శ్రీశైలం, చెట్టుపల్లి రాములు, గుండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాస భాస్కర్, బి.జంగయ్య గౌడ్, కేశగోని రవీందర్ గౌడ్,ఉజ్జిని నరేందర్ రావు, ఎండి జహంగీర్, ఎండి. రియాజ్ పాషా, ఎలిమినేటి నరసింహ, నల్లబెల్లి సదానందం,ఎస్ కే సలీం పాషా, గోవింద్ రవి, గోవింద్ యాదగిరి, గుణమోని కొండల్ యాదవ్, చెట్లపల్లి హరి ప్రసాద్, ముచ్చర్ల సాయి, ఈరటి మల్లేశం, చాట్ల కిషన్, కంబాలపల్లి యాదగిరి, గునమోని శ్రీశైలం యాదవ్, నాగమల్ల గిరి, తిరుమలాపురం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 3 (నినాదం న్యూస్) :** ఆత్మకూరు మండలం ఎస్సీ బాలుర వసతి గృహంలో మృతి చెందిన ఏడవ తరగతి విద్యార్థి శ్యామ్ మృతి పట్ల సమగ్ర విచా రణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు . బుధవారం ఏరియా ఆసుపత్రి వద్ద విద్యార్థి బంధువులతో కలిసి ధర్నాను నిర్వహించారు. విద్యా ర్థి మృతి పట్ల అనేక అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా ఆసుపత్రికి తరలించడం ఏమిటని ప్రశ్నించారు. వార్డెన్ ఉండకపోవడం, కేర్ టేకర్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే వార్డెన్ సస్పెండ్ చేసి విద్యార్థి కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు కిరణ్, బానోతు వినోద్ కుమార్ ,జిల్లా నాయకులు వినయ్, ప్రవీణ్ ,వెంకట్ ,శివ, వంశీ, ఇతరులు పాల్గొన్నారు.

## భద్రాచలం.. వేములవాడకు
# నూతన బస్‌లు ప్రారంభం

**ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ ముఖ్యసలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్**




**కేసముద్రం, జూలై 3, (నినాదం న్యూస్):** కేసముద్రం నుండి నూతన బస్సులను వేములవాడ మరియు భద్రాచలానికి ముఖ్యమంత్రి సహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి ప్రారంభించారు. వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలం, వేములవాడ భక్తులకు ఈ బస్సులు ఎంతో ఉపయోగం అని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షుడు రావుల మురళి, పిసిసి సభ్యులు దస్రు నాయక్, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,బండారు దయాకర్, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, చిదరాల వసంతరావు, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి బలు నాయక్,ఎండి తాజోద్దీన్, అయుబ్ ఖన్,కమాల్,నవాజ్,బాదవత్ శంకర్,బాదవత్ సుమన్,బానోత్ నరేష్, శ్రీను,ఆగే చిన్న వెంకన్న,బనిశెట్టి వెంకటేష్, భూలోక్ రెడ్డీ,సమీర్, అభీ, అరుణ్, నూరోద్దీన్, తోట సుధాకర్, శ్రవణ్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్, పోలపల్లి వెంకటరెడ్డి,కొమరయ్య, కొండా సురేశ్, బెలియ, సట్ల శ్రీనివాస్, కార్యకర్తలు, మండల నాయకులు, జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీ ఎంపీటీసీలకు ఘనంగా వీడుకోలు


**ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ వీడుకోలు పలికిన ఎమ్మెల్యే**




**డోర్నకల్, జులై 3(నినాదం న్యూస్):** మరిపెడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎంపీపీ ఎంపీటీసీలకు ఆత్మీయ వీడుకోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ఎంపీపీ,వైస్ ఎంపీపీ,ఎంపీటీసీలకు శాలువతో సన్మానించి సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ రిజర్వేషన్ లో భాగంగా ఎంపీపీ,జడ్పిటిసి,మున్సిపల్ చైర్ పర్సన్ మహిళలు రాజకీయంగా ఎదగడానికి,సేవ చేయడానికి అవకాశం రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అనైతిక కారణాల వలన పదవి కాలం పెంచలేదన్నారు.గత ఐదు సంవత్సరాలు మరిపెడ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు అభివృద్ధి పనులు చేశారని,మరో అవకాశం వస్తే ప్రజలకు మళ్లీ సేవ చేసే భాగ్యం కలగాలన్నారు.ప్రజా ప్రతినిధులు లేరనే భావనలో అధికారులు ఉండకుండా రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చూసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శారద రవీందర్ నాయక్,మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర రవి,వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి,ఎంపీడీవో రామారావు,ఎంపీ ఓ పూర్ణచందర్ రెడ్డి,ఏపీవో మంగమ్మ, ఏవో వీరా సింగ్, పంచాయతీ ఏఈ శ్రీనివాస్, ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, కార్యదర్శిలు ఇంకా తదితరులు పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు. ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు నాయక్ మాట్లాడుతూ మరిపెడ మండల ప్రజలకు ఐదు సంవత్సరాలు సేవ చేసే భాగ్యం కల్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్,మాజీ గ్రంథాలయ చైర్మన్ నవీన్ రావుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.మేము చేసిన అభివృద్ధిలో భాగస్వామ్యమైన ఎంపీటీసీలకు, గ్రామ సర్పంచులకు,ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు..

## ప్రాణం తీసిన ప్రేమ పెళ్లి..

- **లోకజ్ఞానం లేక ప్రేమ పేరుతో మోసపోయిన అమ్మాయి**
- **ఉరేసుకుని ఆత్మహత్య ..**
- **న్యాయం చేయాలని కోరుతున్న తల్లిదండ్రులు**



**డోర్నకల్ జులై 03(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం డిఎస్సార్ జెండాల తండా గ్రామపంచాయతీ ఆముదాల గడ్డ తండాలో దారుణం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బాదావత్ పార్వతి కోటియా దంపతుల కుమార్తె అనూష ఖమ్మంలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతుంది.జెండాల తండాకు చెందిన భూక్యా సురేష్‌కు గతంలో పెండ్లి అయి ఓ కుమారుడు కూడా ఉన్నారు. అయినా కూడా ప్రేమ పేరుతో అమ్మాయిని లొంగదీసు కుని లేచిపోయి పెళ్లి చేసుకున్నారు.మొదటి భార్య బంధువులు ఈ అమ్మాయిని తీవ్రంగా హింసించడంతో తట్టుకోలేక పుట్టింటికి వెళ్ళిపోయింది.రెండు మూడు రోజుల క్రితం తిరిగి రావాలని అమ్మాయిని కోరగా నిరాకరించడంతో కోపంతో అమ్మాయిని కొట్టిన భర్త సురేష్ మనస్థాపానికి గురై అనూష ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.గతంలో కూడా భూక్యా సురేష్ పై అనేక కేసులు ఉన్నాయని అమ్మాయి తరపు బంధువులు తల్లిదండ్రులు తెలిపారు. స్థానికులు పోలీసులకు ఫోన్ చేసి తెలుపగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు ను విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామన్నారు.

## సిపిని కలిసిన నూతన ఇన్స్‌స్పెక్టర్లు



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 3 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ మహిళా పోలీస్ స్టేషన్ 2, వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్లుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సువర్ణ, రామకృష్ణ ఇన్స్‌స్పెక్టర్లు బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్ఛాలను అందజేశారు. నీజాయితీ విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించాలని పోలీస్ కమిషనర్ నూతన ఇన్స్ స్పెక్టర్లుకు తెలిపారు.

## ఘనంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ కందుల కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు

**కోదాడ,జూలై 3(నినాదం న్యూస్):** కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు బుధవారం ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు.ముందుగా పట్టణంలోని పిసిసి డెలిగేట్ చింత కుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి నివాసంలో పట్టణ అధ్యక్షులు వంగ´వీటి. రామారావు తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ కోటేశ్వరరావు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించి ప్రజా ప్రతినిధిగా రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింత కాలం వారు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షాబుద్దీన్, గంధం. యాదగిరి, కొండల్ రెడ్డి,రజనీకాంత్,బాగ్దాద్, మాతంగి. బసవయ్య,ముస్తఫా, ధావల్,సైదులు తదితరులు పాల్గొన్నారు.





**మున్సిపల్ కార్యాలయంలో కందుల కోటేశ్వర రావు జన్మదిన వేడుకలు**

మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల,కమిషనర్ రమాదేవి,కౌన్సిలర్ తో కలిసి కార్యాలయం ఎదుట కేక్ కట్ చేసి కోటేశ్వరరావుకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంధం. యాదగిరి, షాబుద్దీన్, షఫీ, సూర్యనారాయణ, సుశీల రాజు, పెండెం. వెంకటేశ్వర్లు,నిరంజన్, రమేష్, కర్రి. సుబ్బారావు, ఖాజా మొయినుద్దీన్,మదర్,పంది. తిరుపయ్య,సానిటరీ ఇన్ స్పెక్టర్ యాదగిరి, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 02 (నినాదం న్యూస్)** ప్రైవేట్ ఆసుపత్రుల్లో కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అత్యధికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖ పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పేదవారు ప్రసవాలు కొరకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వెలకు వేలు డబ్బులు వృధా చేసుకుంటున్నారని తద్వారా వారి ఆర్థిక స్థితిగతులు దెబ్బతింటున్నాయని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలోని ప్రతి గర్భిణితో మాట్లాడుతూ వారికి ప్రభుత్వ ఆసుపత్రిపై అవగాహన నమ్మకం కల్పించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళే ప్రతి వంద మంది గర్భిణుల్లో 75 శాతం డిజేరియన్ చేస్తున్నారని తెలిపారు. అదే ప్రభుత్వ ఆసుపత్రిలో 40 శాతం ప్రసవాలు సీజెరియన్ ద్వారాజరుగుతున్నాయన్నారు. దీనిని మరింత తగ్గించాల్సిన అవసరం ఉందని దానికి తోడు ప్రైవేట్ ఆసుపత్రికి కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిపించేందుకు కృషి చేయాలన్నారు. ఎ.ఎన్ సి. ల సంఖ్య పెంచాలని ప్రతి గర్భిణికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ.ఎన్.సి నమోదు చేయించి ప్రసవం జరిగే అంచనా తేదినీ నమోదు చేయాలన్నారు. గర్భిణీలకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తూ రక్తహీనత లేకుండా వైద్యం అందించాలన్నారు. ప్రతి పిహెచ్‌సిలో ఉండాల్సిన అన్ని రిజిస్టర్‌లు నిర్ణీత ప్రోఫార్మాలో ఉండాలని ఆదేశించారు. గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రులు, డాక్టర్లపై నమ్మకం కల్పించాలని అందుకు ఆశా వర్కర్లు, ఏఎన్‌యంలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమయపాలన పాటించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పక్కగా విధుల్లో ఉం డాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,దోమల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.డ్రైడే పకడ్బందీగా జరగాలని, జ్వరంతో వచ్చే రోగులకు రక్తపరీక్షలు నిర్వహించి ఎక్కడైనా డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా వంటివి వస్తె వెంటనే నియంత్రణ చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఏసీబీ వలలో గోపాల్పేట
## తహసీల్దార్ శ్రీనివాసులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 03 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల తహసిల్దార్ శ్రీనివాసులు బుధవారం ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు వివరాల్లోకి వెళితే గోపాల్పేట మండల పరిధిలోని పోలికపాడు శివారుకు చెందిన మూడవత్ పాండు తన భార్య సౌందర్య పేరు మీద 15 గుంటల పొలాన్ని నాన్ అగ్రికల్చర్‌గా చేసేందుకు మీ సేవలో అప్లై చేసుకుని తాసిల్దార్‌ను సంప్రదించగా తాసిల్దార్ శ్రీనివా సులు లంచం ఇవ్వాలని లేకుంటే పని చేయనని చెప్పడంతో పాండు నాయక్ ఏసీబీ అధికారులను సంప్రదించి 8000 లంచం శ్రీనివాసులు ఇవ్వడంతో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం పూర్తి విచారణ చేపట్టి నాంపల్లి కోర్టుకు ప్రొడ్యూస్ చేస్తామని ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్ తెలిపారు.

### అదనపు బాధ్యతలు స్వీకరించిన
## కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 3 (నినాదం న్యూస్):** జులై 4వ తేదీ నుండి వనపర్తి జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించనున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తన వ్యక్తిగత కారణాల వల్ల జులై 4 నుండి జులై 25 వరకు సెలవు పై వెలుచున్నందున వారి స్థానంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ను జిల్లా కలెక్టర్‌గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నేడు ఉత్తర్వులు జారి చేశారు. సెలవు అనంతరం తిరిగి ఆదర్శ్ సురభి వనపర్తి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## నేటి నుంచి ప్రజావాణి..

### కమిషనర్ ఎండి యూసఫ్



**మిర్యాలగూడ, జులై 3(నినాదం న్యూస్):** ఈనెల 4న ఉదయం 9 నుండి 12 గంటల వరకు మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోనీ 48 వార్డులలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కమిషనర్ ఎండీ. యూసుఫ్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వార్డు ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న రక్షిత మంచినీటి సరఫరా, పారిశుధ్యం, వీధిదీపాలు, రోడ్ల, ఆరోగ్య, సీజనల్ వ్యాధులు తదితర సమస్యలపై ఫిర్యాదులు తీసుకోవాలని కోరారు. వార్డులో ఉండే ఎఎన్ఎంలు, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్స్ హాజరు కావాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లను ఆహ్వానించాలని కోరారు. సమావేశంలో హెల్త్ అసిస్టెంట్ ఎ.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాధికారుల నిర్లక్ష్యంతో మూతపడ్డ పాఠశాల

**టీచర్లు లేక ఆరుబయటే పాఠశాల విద్యార్థులు**

**మూడు రోజుల నుంచి పాఠశాల మూత.. పట్టించుకోని అధికారులు**



**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 03 (నినాదం న్యూస్)** మూడు రోజుల నుంచి మూతపడ్డ పాఠశాలను మండల విద్యాధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్తులు వాపోతున్నారు వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలోని సూగురు గ్రామం లోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మూడు రోజుల నుంచి స్కూలుకు రావడం ఇంటికి పోవడం తప్ప విద్యార్థులు చదువును మండల విద్యాధి.కారులు విద్యార్థుల చదువు పట్ల పట్టిం చుకోకపోవడం విద్యార్థుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు వాపోతున్నారు ఇక్కడ పనిచేస్తున్న టీచర్ బదిలీల్లో భాగంగా రిలీవ్ అయి పెద్దమందడికి వెళ్ళింది ఇదే పాఠశాలకు తిప్పాయిపల్లి నుండి రావాల్సిన ఉపాధ్యాయుడు అక్కడ రిలీవ్ కాకపోవడంతో పాఠశాల విద్యా ర్థులకు ఇబ్బందులు తప్పడం లేదని తల్లి దండ్రులు వాపోతున్నారు నిత్యం పాఠశా లకు చెందిన ఒకే ఒక ఉపాధ్యాయురాలు బదిలీ కన్నా ముందు ఉన్న టీచరు ఉండడం మూలంగా ఏదో కారణం చేత సెలవు పెట్టిన చదువుకు ఇబ్బందులు వస్తున్నాయని తల్లిదండ్రులు పేర్కొంటు న్నారు.

ప్రాథమిక పాఠశాలలో దాదాపు 45 మంది విద్యార్థులకు గాను ఒకే ఒక టీచర్ ఉండడం విద్యార్థుల చదువుకు కష్టాలు తప్పడం లేదని విద్యార్థులు ఉన్న టీచర్లు లేక విద్యార్థుల ఆరు బయట ఆడుకుని ఇంటికి వస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు మండల విద్యాధికారి తప్పిదం మూలంగా ఇక్కడ పనిచేస్తున్న టీచరు ను రిలీవ్ చేయడంతో ఉన్న ఒకటి టీచరు వెళ్లిపోవడంతో మూడు రోజుల నుంచి స్కూలు మూతపడిందని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు వాపోయారు


## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**మిర్యాలగూడ జులై 3 (నినాదం న్యూస్):** మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన వెంటనే చేపట్టాలని కోరుతూ అధికార కాంగ్రెస్ పార్టీ చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్ తో ప్రత్యేకంగా సమావేశమై అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. జులై 1న(సోమవారం) జరిగిన అత్యవసర సమావేశం లో పొందపరిచిన సీల్డ్ వర్క్ తో పాటు గత ప్రభుత్వం హయాంలో మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో పనులకు ప్రాధాన్యత ఇవ్వని కాలనీలలో వర్షాకా లంను దృష్టిలో ఉంచుకొని అత్యవసర పనులను గుర్తించి చేపట్టాలన్నారు. మురికి కాలువల నిర్మాణం, రోడ్లపై గుంతలు పడిన చోట పూడ్చాలని, పలు కాలనీలలో విద్యుత్ స్తంభాలకు వీధిదీపాలు లేని చోట వెంటనే ఏర్పాటు చేయాలి అన్నారు. మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, మంచినీటి పైప్ లైన్ పనులు, కోతుల, కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని కమిషనర్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. వర్షాకాలం లో దోమల బారిన పడి ప్రజలకు విషజ్వరాలు వస్తునందున ముందస్తుగా దోమల నివారణ చర్యలను త్వరితగతిన చేపట్టాలన్నారు. తదితర సమస్యలను ఎజెండా లో పొందు పరిచి కౌన్సిలర్స్ సమావేశం నిర్వహించ వలసిందిగా కోరారు. కార్యక్రమ లో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి,ముదిరెడ్డి నర్సిరెడ్డి, గంధం రామకృష్ణ, క్రికెటర్ జానీ, జావీద్, పందిరి అనిత, కాంగ్రెస్ వార్డు ఇన్చార్జులు మొయిజ్,,చల్ల వెంకన్న, గోదాల జానికిరామ్ రెడ్డి, శ్రీనివాస్, అబ్దుల్లా, బెజ్జం నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు కోదాటి అనిల్ పాల్గొన్నారు..

# 14 ఏళ్లయినా రైతులకు అందని పరిహారం

- **భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించండి**
- **తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేసిన రైతులు**



**తుంగతుర్తి,జులై3(నినాదం న్యూస్):** దాదాపు పుష్కరకాలం దాటిన ఎస్సారెస్పీ 71 డిబిఎం ఉపకాలవ కు సంబంధించిన నష్టపరిహారం అందకపోవడం పై బుధవారం నాగారం మండలం వర్ధమాన కోట గ్రామానికి చెందిన రైతులు నాగారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2010 ఉపకాలవ నిర్మాణంలో భాగంగా తమ విలువైన భూములను కోల్పోయినా మనీ దీనికి సంబంధించిన అప్పటి ప్రభుత్వం అధికారులు నామ మాత్రంగా నష్టపరిహారం ప్రకటించినప్పటికీ చాలావరకు పంపిణీ చేయలేరు.అన్నిటికి మించి పట్టా భూములను కూడా అసైన్, బంచరాయి పలు రికార్డుల్లో నమోదు చేసి ఇన్నాళ్లు ప్రభుత్వ సహాయము అందకుండా చేశారు.అధికారుల నిర్లక్ష్యం రికార్డుల నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల రైతుబంధు,రైతు బీమా, బ్యాంకు రుణాలు కూడా నోచుకోలేని దుస్థితిలో ఎన్నో అవస్థలు ఎదుర్కొన్నాము. 1950,1956-1958 వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు చేతూవారి,కాస్త తదితర రెవెన్యూ రికార్డులను కలెక్టర్ నుండి తాసిల్దార్ వరకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎవ్వరు స్పందించలేరు.తీరా నిరాశ ఎదుర్కొన్న రైతులు తప్పని పరిస్థితుల్లో నూతన ప్రభుత్వం కు మరోసారి విజ్ఞప్తి చేశామనీ ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నష్ట పరిహారము అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు యరాల రామ్ రెడ్డి,ఆకుల వెంకటయ్య,బుర్ర యాదగిరి,మేడం శంకరయ్య, పూలమ్మ, వెంకన్న ఉన్నారు.

# ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు పెంచాలి

- **ప్రైవేట్ ఆస్పత్రులకు రోగులను పంపిస్తే కఠిన చర్యలు**
- **అవసరమైతే సీజ్ చేస్తాం: కలెక్టర్ నారాయణరెడ్డి**




**నల్గొండ బ్యూరో, జులై 3(నినాదం న్యూస్):** నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు వీలైనన్ని మరిన్ని మంచి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆసుపత్రి వైద్యులతో కోరారు. బుధవారం ఆయన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి లో వివిధ విభాగాల అధిపతులతో ఆసుపత్రి పని తీరుపై సమీక్షించారు.జిల్లా ప్రభుత్వ ప్రధానాఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద సేవలను పెంచా లని, అన్ని రకాల రోగులను ఆరోగ్యశ్రీ కింద చూడాలని, ఏఒక్క విభాగం నుండి రోగిని చూడలేదన్నమాట రాకుండా సేవలందించాలన్నారు. ప్రత్యేకించి ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వచ్చిన రోగులను ప్రైవేటు ఆసుపత్రిలో చూసినట్లుగానే చికిత్స అందించాలని , ఆస్పత్రి ప్రవేశంలోనే వారికి అవసరమైన సహాయం చేసేందుకు ప్రత్యేకించి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని ,ఇందుకుగాను ఇద్దరు మనుషులను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను ఎట్టి పరిస్థితులలో ప్రైవేట్ ఆసుపత్రికి పంపించకూడదని ,ఒకవేళ అలా పంపించినట్లయితే సంబంధిత డాక్టర్, హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ పై చర్య తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ ఆస్పత్రుల నుండి రోగం బాగా ముదిరిన తర్వాత చివరి క్షణాలలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ,అలా ఎవరైనా పంపించినట్లయితే సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రి పై సైతం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్యూటీ సమయంలో ప్రభుత్వ డాక్టర్లు ఏదైనా ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లయితే ఆ డాక్టర్ పై చర్య తీసుకోవడమే కాకుండా, సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రి పై సైతం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అలాంటి ఆస్పత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆస్పత్రులు డాక్టర్లను నియమించుకునే సమయంలో జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని, వీలైతే ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డిసిహెచ్ఎస్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లతో సంప్రదించి నియమించుకోవాలని చెప్పారు. ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అటెండెన్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని, సిబ్బంది ప్రవర్తనలో మార్పు రావాలని, వీలైనంతవరకు ప్రజలకు మంచి సేవలు అందించేందుకు చూడాలని చెప్పారు. ఆస్పత్రిలో ఉన్న సమస్యలను అధిగమిస్తూ ముందుకెళ్లాలన్నారు.ఆయా విభాగాలలో పని ఒత్తిడిని బట్టి సిబ్బందిని సర్దుబాటు చేయాలని, అందరూ టీం వర్క్ గా పని చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కింద సేవలు పొందేందుకు ప్రజలు ఆధార్ కార్డు తో పాటు , తెల్ల రేషన్‌కార్డు, ఆహార భద్రత కార్డు, ఒకవేళ హెల్త్ కార్డు ఉన్నట్లయితే హెల్త్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, పై కార్డులలో రోగి పేరు తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు. ఆయా విభాగాల వారీగా అధిపతులతో పనితీరును, సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సమస్యలన్నిటిని దశలవారీగా పరిష్కరిస్తామని, అందుబాటులో ఉన్న వనరులతో పనితీరు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర,, ప్రధాన ఆస్పత్రి పర్యవేక్షకులు నిత్యానంద్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి, ప్రభుత్వ ప్రధానాస్పత్రి విభాగాల అధిపతులు సమావేశానికి హాజరయ్యారు.

### చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే
## కేసులు నమోదు చేస్తాం



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 3 (నినాదం న్యూస్) :** ఆపరేషన్ ముస్కాన్ అవగాహన కార్యక్రమం నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో బుధవారం నిర్వహించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు పనిలో పెట్టుకోవడం, వారితో వెట్టి చాకిరి, భిక్షాటన చేయించ వద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం దేశం మొత్తం లో కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. చిన్న పిల్లలతో పనులు చేయిస్తే వారి పై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ చైతన్య, బచ్ పన్ బచావో టీం సోనీ, పవన్, విశ్వనాథ్, ఎస్సై సాయిరెడ్డి, సిబ్బంది వరలక్ష్మీ, నజ్మలు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి..

### కోఆర్డినేటర్ పోతుల రాజమల్లు..



**జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్):** ప్రజాగళం, ప్రజాకలం క్యూ న్యూస్ అధినేత జర్నలిస్ట్ గా తీన్మార్ మల్లన్న, రాష్ట్ర ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి ఆరోపణలు ఎండగడుతూ ఎక్కడ అవినీతి అన్యాయం జరిగిన ప్రజలకు తన క్యూ న్యూస్ ఛానల్ మరియు శరణార్థి తెలంగాణ పత్రిక ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలకు తెలియపరుస్తూ ప్రజల కు వారధిగా నిలుస్తూ ఎన్నో రకాల సేవలందించారని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చేదాక నిరంతరం శ్రమించాడని కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపు కొరకు కృషి చేశాడని తీన్మార్ మల్లన్న టీం జమ్మికుంట టౌన్ కోఆర్డినేటర్ పోతుల రాజమల్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న చేసిన సేవలను గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి గత వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ప్రకటించి గెలిపించుకున్న ఆయనను సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించబోయే మంత్రివర్గంలోకి సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధిష్టానం పరిశీలించి తీన్మార్ మల్లన్న కు స్థానం కల్పించాలని తీన్మార్ మల్లన్న టీం సొసైటీ జమ్మికుంట పట్టణ కోఆర్డినేటర్ పో తుల రాజమల్లు కోరారు.

## గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం



**సిర్పూర్,జూలై03(నినాదం న్యూస్):** గ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని డిఆర్డిఓ సురేందర్ అన్నారు. బుధవారం కౌటాల మండలకేంద్రంలో ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రతిని ధులు, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఎంపీపీ, జడ్పిటీసీ, ఎంపీటీసీ లను శాలువులతో పుష్ప గుచ్ఛాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాస్రుల్లాఖాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### దొడ్డి కొమురయ్య వర్ధంతి సభను
## జయప్రదం చేయండి..

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న.**



**తొర్రూరు జులై 03 (నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే దొడ్డి కొమురయ్య 78వ సభను ప్రజలు ప్రజాస్వామికవాదులు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగన్న, యాకన్న సంయుక్తంగా మాట్లాడుతూ 4వ తారీఖున ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.నిజాం రాచరిక భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాడే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వచించి భూస్వాముల చేతుల్లోంచి భూములను విడిపించి పేద ప్రజలకు పంచి పెట్టడంలో ప్రధాన పాత్ర పోషించిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య భూస్వాములు అంతరించి పోయిన కూడా నేటికీ భూమి కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతం అయి ఉందని పేదవాడు పెదవాడిగానే ఉండిపోతున్నడు.స్వతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచినా కూడా నేటికీ భూ సమస్యను పరిష్కరించిన ప్రభుత్వాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు తొర్రూరు డివిజన్ కార్యదర్శి గోడిశాల మనోజ్, వంశీ నాయకులు ఎల్లయ్య, రాములు, కొమురయ్య, మల్లయ్య, ఉపేంద్ర, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నంది గూడ్స్ ట్రావెల్ వెహికల్స్
## యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**తొర్రూరు జులై 3 (నినాదం న్యూస్):** నంది గూడ్స్ ట్రావెల్ వెకిల్స్ అసోసియేషన్ యూనియన్ తొర్రూరు డివిజన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ గౌరవ అధ్యక్షులుగా అమ్మాపురం ఎంపీటీసీ ముద్దం విక్రం రెడ్డి డివిజన్ అధ్యక్షులుగా ఐలయ్య ఉపాధ్యక్షులుగా సురేష్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ సభ్యులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.వారికి ప్రభుత్వం తరపున సహాయం అందే విధంగా కృషి చేస్తానన్నారు. యూనియన్ సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వారి వెంట ఉండి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. తనను డివిజన్ గౌరవ అధ్యక్షునిగా ఎన్నుకున్న యూనియన్ నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఇల్లంతకుంట ఎంపీపీ వీడ్కోలు సమావేశం

- ఎంపీపీ సరిగోమ్ముల పావని వెంకటేష్‌లను సన్మానించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
- పదవి లేకున్నా ప్రజల్లోనే ఉండండి
- మీకు అండగా నేను ఉంటాను
- వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే



**జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్)** :రాజకీయాల్లో ఎవరు ఎవరు శాశ్వతం కాదని అందరము ఎప్పుడో ఒకప్పుడు పదవి విరమణ పొందాల్సి ఉంటుందని పదవి లేకుండా ప్రజల్లోనే ఉండి ప్రజా సేవ చేయాలని ఇల్లంతకుంట ఎంపీపీ సరిగోమ్ముల పావని వెంకటేష్ ల వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పై విధంగా మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అధికారం ఇచ్చింది వారికి సేవ చేస్తారని అలాంటి ఉన్నతమైన పదవిలో మీరు ఐదు సంవత్సరాలు ఉండి మీరు అందించిన సేవలు ప్రజలు మర్చిపోరని భవిష్యత్తులో మరొక పదవిలో మీరు ఉండవచ్చునని అప్పుడు కూడా ప్రజల మెచ్చే విధంగా సేవ చేయాలని ఆయన కోరారు. ఐదు సంవత్సరాల కాలంలో మీరు నాకు మద్దతు తెలుపుతూ నా వెంట నడిచారు మీరు పదవి విరమణ పొందిన కూడా ప్రజాక్షేత్రంలో ఉండండి మీ వెంట నేను ఉంటాను అని వారికి భరోసా కల్పించారు. రాబోయే రోజుల్లో మళ్ళీ మనం అధికారంలోకి వస్తామని అప్పటివరకు ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో మండలంలోని ఎంపీటీసీ సభ్యులతో పాటు మాజీ సర్పంచులు ఎంపీడీవో ఎంపీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంద్రపల్లి విలాసాగర్ గ్రామాల
## అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాం

- మాకు సహకరించిన రెండు గ్రామాల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు
- ఎంపీటీసీ తోట కవిత లక్ష్మణ్




**జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్):** జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీలకు పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గంద్రపల్లి విలాసాగర్ గ్రామ ఎంపీటీసీ తోట కవిత లక్ష్మణ్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా మాకు అన్ని విధాలుగా సహకరించిన రెండు గ్రామాల ప్రజలకు మహిళలకు అధికారులకు నాయకులకు గ్రామపంచాయతీ సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామస్తుల సహకారంతో పలు అభివృద్ధి పనులు చేశామని మాకు అన్ని విధాల సహకరించిన అధికారులకు గ్రామస్తులకు ఈ సందర్భంగా మరొక సారీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు తెలిపారు. ఐదు సంవత్సరాలు ఎంపీటీసీగా బాధ్యతలు స్వీకరించి అందరి మన్ననలు పొందినామని ఈరోజు పదవీ విరమణ చేయడం బాధగా ఉన్నప్పటికీ అది ఎప్పటికైనా చేయాల్సింది అని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజలు మాపై చూపిన అభిమానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు ఈ సందర్భంగా అన్నారు. మా పదవి విరమణ కార్యక్రమానికి హాజరై మాకు సన్మానం చేసిన అధికారులకు ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ అచీవర్ అవార్డు గెల్చుకొన్న పారమిత విద్యార్థి




**కరీంనగర్, జులై 3 (నినాదం న్యూస్):** ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ అచీవర్ అవార్డు అందుకున్న ఎక్స్లోరికా పాఠశాల విద్యార్థిని స్థానిక నగరంలోని జ్యోతినగర్, ఎక్స్లోరికా పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని రిచెల్ ట్రినిటీ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ అచీవర్ అవార్డు గెలుచుకుని అద్భుతమైన ఘనత సాధించింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన ఈ యువ ప్రతిభ, టైటానిక్ చిత్రం నుండి "మై హార్ట్ విల్ గో ఆన్ అనే పాటను ఎలక్ట్రానిక్ కీబోర్డ్ సహాయంతో 1 నిమిషం 53 సెకన్లలో వాయించి ఈ అరుదైన రికార్డును నెలకొల్పింది. 9 సంవత్సరాల 11 నెలల వయస్సులో రెండు చేతులను ఉపయోగించి ఎలక్ట్రానిక్ కీబోర్డ్ వాయించడంతో ఈమె నైపుణ్యం ప్రతిభావం తులందరినీ ఆశ్చర్యపరిచింది. రిచెల్ ఈ అద్భుత విజయం చాలా మంది పిల్లలకు స్ఫూర్తినిస్తుంది. చిన్న వయస్సులోనే ఇంతటి ప్రతిభను ప్రదర్శించిన రిచెల్ భవిష్యత్తులో మరెన్నో ఘనతలు సాధించాలని పారమిత ఎక్స్ప్లోరికా పాఠశాలల చైర్మన్ డా. ఇ. ప్రసాద రావు అన్నారు. అలాగే ఈ విజయం సాధించిన రిచెల్ సంగీత ఉపాధ్యాయుడు జితుమణి శర్మ లను, డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, రాకేష్, ప్రాచీ, అనుకర్ రావు, వియుఎం. ప్రసాద్, రమణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ట ఘనంగా సత్కరించి అభినందించారు.

## అజాతశత్రువు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్



### నిస్వార్థసేవకుడిగా ప్రజల్లో గుర్తింపు
### జడ్పీటీసీగా జమ్మికుంట మండల ప్రజలకు విశేష సేవలు

**జమ్మికుంట, 3 జూలై (నినాదం న్యూస్)** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ముందుండి పోరాడిన విద్యావేత్త, కాకతీయ యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్. నాడు ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారు. అనంతరం ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టి ప్రజల కోసం పని చేస్తున్నారు. జమ్మికుంట జడ్పీటీసీగా నిస్వార్థ సేవకుడిగా పేరు గాంచారు. పార్టీలకతీతంగా అందరితోనూ ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అజాతశత్రువుగా పేరొందారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న లీడర్ జమ్మికుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న నాయకుడు శ్రీరామ్ శ్యామ్. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశారు. జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎప్పటికప్పుడు ప్రజాగొంతుకై నినదించారు. ప్రజా సమస్యలను సమావేశాలు వేదికగా వినిపించారు. 'దళిత బంధు' పైలట్ ప్రాజెక్టుగా హుజూరాబాద్‌లో అమలు చేయగా, నియోజకవర్గ పరిధిలో అర్హులకు అందేలా శ్రీరామ్ శ్యామ్ తన వంతు కృషి చేశారు. ఇసుక మాఫియా, మౌలిక వసతుల కల్పనతో పాటు తదితర ప్రజా సమస్యలపైన జడ్పీటీసీ సభ్యుడిగా జడ్పీ సర్వసభ్య సమావేశంలో తన వాణిని శ్రీరామ్ శ్యామ్ వినిపించారు. పదవీ కాలం ముగిసే సమయంలోనూ ఆయన ప్రజల కోసం గళమెత్తారు. 'దళిత బంధు' రెండో విడత కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. ఆ మేరకు 'దళిత బంధు' రెండో విడిత నిధులివ్వాలని డిమాండ్ చేస్తూ రాసి ఉన్న టీ షర్టు ధరించి సర్వసభ్య సమావేశానికి వెళ్లగా పోలీసులు అడ్డుకున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ..ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే శ్రీరామ్ శ్యామ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకుకు దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల, జూలై3(నినాదం న్యూస్):** జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు కు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యాధికారి బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మండల విధ్యాధికారులకు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు 05.09.2024 రోజున నిర్వహించనున్న "గురుపూజోత్సవం (ఉపాధ్యాయ దినోత్సవం) పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను "జాతీయ స్థాయి అవార్డు" కొరకు జిల్లాలోని అర్హత కలిగిన అన్ని కేటగిరీలలో గల ఉత్తమ ఉపాధ్యాయులను ఆన్‌లైన్‌లో http://nationalawardstoteachers. education.gov.inలో వారి వివరాలు నిర్ణీత నమూనాలో ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ అప్లికేషన్స్‌లో చివరి తేది: 15.07.2024లోగా అప్లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాధికారి తెలిపారు. ఆన్‌లైన్ అప్లోడ్ చేసినా ఒక సెట్‌ను కార్యాలయములో సమర్పించాలని విద్యాధికారి తెలిపారు.

## కుక్కల దాడిలో వృద్ధ దంపతులకు తీవ్ర గాయాలు

**హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలింపు**



**జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన రామ్ కనకమ్మ. 75 సంవత్సరాలు రామ్ బోషయ్య 80 సంవత్సరాలు గల వృద్ధ దంపతులు నాగారం గ్రామంలో నివసిస్తున్నారు. గత కొంతకాలంగా రామ్ కనకమ్మ. అనారోగ్యం పాలై మంచానికే పరిమితమయింది ఇట్టి క్రమంలో బుధవారం ఉదయం ఇంట్లో పడుకొని ఉన్న వృద్ధ దంపతుల మీద వీధి కుక్కలు ఒకసారిగా దాడి చేశాయి ఈ దాడిలో రామ్ కనకమ్మ కాలుకు పెద్ద గాయాలయ్యాయి. ఉదయం విషయం తెలుసుకున్న గ్రామస్తులు జమ్మికుంట 108 అంబులెన్స్ సర్వీస్ కు సమాచారం అందించడంతో హుటాహుటిన 108 అంబులెన్స్ సర్వీస్ నాగారం గ్రామానికి చేరుకొని. ప్రధమ చికిత్స చేసిన అనంతరం వృద్ధ దంపతులను హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు...

## పేదరిక నిర్మూలనే అదరణ సేవా సమితి లక్ష్యం

**పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన అదరణ సేవా సమితి**




**కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్):** ఈరోజు అదరణ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఇరవై ఒకటోవ డివిజన్ సీతారంపూర్ ప్రభుత్వ ప్రైమరి స్కూల్‌లో ఉన్న 40మంది విధ్యార్థులకు అవసరమైన స్కూల్ బ్యాగులను జిల్లా విద్య అధికారి సిచ్.వి. జనార్దన్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. జిల్లా విద్యా అధికారి సిచ్. వి. జనార్దన్ రావు మాట్లాడుతూ,అదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని రవిలు పేద విద్యార్థులకు చేస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం అని వారు కొనియాడారు. గత కొన్ని రోజులగా ఆదరణ సేవా సమితి వారు పేదప్రజల సహాయ కార్యక్రమాలు విద్యార్థులకు శుభ్రత పైన అవగాహన కార్యక్రమా లు అదేవిధంగా పేదరికంతో ఉన్నటువంటి విద్యార్థులకు ఉపయోగ స్టడీ మేటీరియల్స్ బుక్స్, బ్యాగులు, పెన్నులు, నోట్ బుక్స్ ఇలా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని వారు అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని రవి మాట్లా డుతూ, మా సంస్థ ద్వారా ప్రతి విద్య సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం వారికి అవసంమైన మెటీరియల్ అందిస్తామని మా సంస్థ పేద విద్యార్థుల కోసం అనునిత్యం సేవా చేయడం కోసం ముందుటామన్నారు. కార్యక్రమం జిల్లా విద్య అధికారి చేతుల మీదుగా చేయడం చాలా సంతోషకరమైన విషయం అని వారు కూడ ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం అనేక మంచి కార్యక్రమాలు చేస్తు ఈ కరీంనగర్ జిల్లాలో విద్య అభివృద్ధికి వారు కృషి చేస్తున్నారని వారు అన్నారుఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయురాలు ప్రసన్న, గుంజపడుగు హరిప్రసాద్, ఆదరణ సేవా సమితి సభ్యులు కర్రె రవి, గుంటీ మౌనిక, కర్రె లాస్య పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు బియ్యం పంపిణీ

- ప్రతిఒక్కరూ సేవ గుణం కలిగి ఉండాలి
- ప్రజా శివసేన సమితి అధ్యక్షుడు బోల్ల స్వామి




**జమ్మికుంట జులై 3 (నినాదం న్యూస్):** ప్రజా శివసేన సేవా సమితి ఆధ్వర్యంలో స్పందన అనాథాశ్రమంలో 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా శివసేన సేవా సమితి వ్యవస్థాప అధ్యక్షులు బోల్ల స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని, ముఖ్యంగా యువత ప్రతి ఊళ్లో ప్రతిపటనలో ప్రతివార్డులో యువత ముందంజలో ఉండి సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ముఖ్యంగా యువత కొందరు గంజాయికి బానిసవుతున్నారు. ప్రతి ఊళ్లో ప్రతి వార్డులో గంజాయిని తరిమికొట్టేందుకు ఉద్యమం యువత ప్రారంభించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిట్టల రాకేష్. సిరిమల్లా రాకేష్.ఏం మహేష్. నేదురి రాకేష్. కొమ్ము రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకర్షనీయంగా అల్ఫోర్స్ రెయిన్బో ఉత్సవాలు




**కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్ ):** ప్రాదమిక దశ విద్య చాలా ముఖ్యమైనదని నిర్మాణాత్మకమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ ఆకర్షణీయంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ రెయిన్బో ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు సృజనాత్మకంగా విద్యనందించడానికై పాఠశాలలో వివిధ పద్ధతులను అమలుపరుస్తున్నట్లు విజయం సాధిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో నూతనోత్తేజం కలుగుతుందని విద్య నేర్చుకుందామని ఆసక్తి ఉంటుందని చెప్పారు. పాఠశాల విద్య ప్రణాళికలో భాగంగా నేడు సప్తవర్ణంలో విద్యార్థులకు రెయిన్బో గూర్చి చాలా గొప్పగా చక్కగాబ భోదించడం జరిగినదని చెప్పారు. ప్రత్యేకంగా చిన్నారులకు ఈ పద్ధతులు చాలా ఆమోదయోగంగా ఉండడమే కాకుండా వారు విషయాలను సులభంగా నేర్చుకుంటారని తెలిపారు. చిన్నారులు ప్రదర్శించిన 'రెయన్బో ఇజ్ మై బెస్ట్ ఫ్రెండ్, ఓ రెయన్ ఓహో రెయన్ నృత్యాలు చాలా ఆలోచింపచేశాయి. ప్రాంగనాన్ని వివిధ రంగు రంగుల వస్తువులతో చక్కగా అలంకరించి పండుగ వాతావరణాన్ని తలిపించారు. చక్కటి ప్రదర్శనను కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొనరు.

## నేటి భారత్ బంద్ విజయవంతం చేయండి

- బంద్‌కు పిలుపునిచ్చిన ప్రతిపక్ష పార్టీలు.
- నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు.
- ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్



**జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్) :** నేడు ప్రతిపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించే భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నేడు భారత్ బంద్‌కు ప్రతిపక్ష నాయకులు పిలుపునిచ్చారని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బంద్ నిర్వహించాలని ఎన్ఎస్‌సిఐ పక్షాన పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. పేద ధనిక తేడా లేకుండా రాత్రింబవళ్లు కష్టపడి చదివి నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు అన్యాయం జరిగిందని నీట్ పరీక్ష పేపర్ లీకేజీ సూత్ర ధారుల పై చర్యలు తీసుకోకపోవడం పై నిరసన వ్యక్తం చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం వెంటనే నీట్ పరీక్షలు రద్దుచేసి వెంటనే 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. నేడు నిర్వహించే భారత్ బంద్ కు ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ పిడిఎస్‌యు బిజెఎస్‌పి ఐపిఎస్ యుపివైసిడి వైఎఫ్ఐ ఏఐవైఎఫ్ వైజెఎస్ సంఘాలు మద్దతు తెలుపుతున్నాయని ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి అభిలాష్ సోహెల్ శివ నాగరాజు వంశీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ విష్ణువర్ధన్ రెడ్డి మృతి
## దిగ్భ్రాంతిని కలిగించింది

- విష్ణువర్ధన్ రెడ్డి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు
- పత్తి కృష్ణారెడ్డిని పరామర్శించిన వోడితల ప్రణవ్



**జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి గుండెపోటుతో ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి కి విష్ణువర్ధన్ రెడ్డి స్వయాన సోదరుడు. ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బుధవారం జమ్మికుంట పట్టణంలోని కృష్ణారెడ్డి నివాసానికి చేరుకొని మృతుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. పత్తి కృష్ణారెడ్డికి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ విష్ణువర్ధన్ రెడ్డి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యంగా ఉండా లని వారికి తెలిపారు. అతిచిన్న వయసులోనే గుండెపోటు రావడం బాధాకరమని విష్ణువర్ధన్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన పవిత్ర ఆత్మకుశాంతి చేకూరాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ జమ్మికుంట ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ నాయకులు పొనగంటి మల్లయ్య దేశిని కోటి కౌన్సిలర్లు కుతాడి రాజయ్య దిడ్డి రాము, గుల్లి మొగులయ్య శ్రీపతి నరేష్ గౌడ్ బొంగోని వీరన్న గౌడ్ ఎలగందుల శ్రీహరి నాయకులు చిన్నింటి నాగేంద్ర పెద్ది కుమార్ ముద్దమల్ల రవి ధర్మారం సలీం వంగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

- నేటితో ముగిసిన జడ్పిటిసి ఎంపీటీసీల పదవీకాలం
- సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపిన ఎంపీపీ దొడ్డే మమత
- ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి

**జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలకేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసు సమావేశ మందిరంలో మండల పరిధిలోని ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ ఎంపీపీ తిరుపతిరావు,ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేయడమే ముఖ్య ఉద్దేశంగా ఉంటుందని చెప్పారు. ఐదేళ్ల కాలంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి చేసినట్టు వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు బాధ్యతతో వ్యవహరించినట్టు పేర్కొన్నారు. మండల అభివృద్ధి విషయంలో ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు జర్నలిస్టు పాత్ర కీలకమైందన్నారు. జర్నలిస్టులు నిస్వార్ధంగా సేవ చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటారని ఆయన అన్నారు.




**అందరికీ ధన్యవాదాలు:**
**జమ్మికుంట ఎంపీపీ దొడ్డె మమత ప్రసాద్**



సమావేశంలో ఎంపీపీ దొడ్డే మమత మాట్లాడుతూ ఈ ఐదేండ్ల కాలంలో సభ్యుల సహకారంతో సేవలు అందించినట్టు పేర్కొన్నారు. తనకు సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు చెప్పారు. 100 కోట్ల రూర్బన్ నిధులతో మండల పరిధిలో అభివృద్ధి పనులు చేసినట్టు వివరించారు. ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా 'దళిత బంధు' నిధులను లబ్ధిదారులకు అందేలా పనిచేసినట్టు స్పష్టం చేశారు. తనను చిన్న వయసులోనే ఎంపీపీ చేసిన మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, మండల పరిధిలోని ఎంపీటీసీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు రాజకీయం అంటే ఏంటో తెలియనప్పటికీ అందరి సహకారంతో ఐదేళ్లపాటు ఎంపీపీగా సేవలందించినట్టు వెల్లడించారు. పాత్రికేయులు ప్రజా ప్రతినిధులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు అందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్ ఎంపీ ఓ సతీష్‌కుమార్ వైస్ ఎంపీపీ తిరుపతిరావుతోపాటు కార్యాలయ సిబ్బంది ఎంపిటిసిలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అవని

# ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే వెజిటేరియన్ ఫుడ్స్..!



ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్.. ఇవి పాలీశాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి, వాపును తగ్గించడానికి తోడ్పడుతుంది. ఇవి శరీరంలో ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తాయి, రక్తం గడ్డకట్టకుండా నిరోధిస్తాయి, గుండె సంబంధిత సమస్యల ముప్పును తగ్గిస్తాయి. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు, నాడీ వ్యవస్థను బలోపేతం చేయడానికి తోడ్పడతాయి. మెదడులో రక్తప్రసరణను మెరుగుపరచి.. జ్ఞాపకశక్తి తగ్గకుండా ఒమేగా 3 కాపాడుతుంది. దీంతో వృద్ధాప్యంలో అల్జీమర్ వంటి వ్యాధులు దరికి చేరవు. మన శరీరంలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్ లోపం కారణంగా ఆలోచనా శక్తి తగ్గడం, మూడ్ డిజార్డర్‌లు, డిప్రెషన్, యాంగ్జయిటీ వంటి మానసిక సమస్యలు ఎదురవుతాయి. గుండె జబ్బులు, చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్.. మాంసాహారాల్లోనే ఎక్కువగా లభిస్తాయి. వెజిటేరియన్స్ ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్ లోపంతో బాధపడే అవకాశం ఎక్కువగా ఉంది. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే ఫుడ్స్ ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

**అవిసె గింజలు...** అవిసె గింజల్లో ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి, ముఖ్యంగా ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం అధికంగా ఉంటాయి. ఈ గింజల్లోని ఒమెగా-త్రీ యాసిడ్స్‌కు బ్రెస్ట్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్ వంటి వాటిని నియంత్రించే గుణం ఉందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. అవిసెగింజల్లో ఒమెగా-3, పీచు పుష్కలంగా ఉండటం వల్ల గుండెకు మేలు జరుగుతుంది. ఈ గింజలను మితంగా తీసుకుంటే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు.



**చియా విత్తనాలు...** చియా విత్తనాల్లో ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. వీటిలో ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, క్యాల్షియం చాలా ఎక్కువ. ఈ విత్తనాలు హార్మోన్ల పనితీరును సమతౌల్యం చేసి హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. మీ సలాడ్స్, స్మూతీస్‌లో చియా విత్తనాలు యాడ్ చేసుకుని తీసుకోండి.



**సబ్జా విత్తనాలు..**



సబ్జా విత్తనాల్లోనూ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియకు దోహదపడతాయి. గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. చెంచా తులసి విత్తనాలను గోరువెచ్చని నీటిలో వేసి అయిదు నిమిషాలు నానబెట్టి తాగితే మేలు జరుగుతుంది.

**కిడ్నీ బీన్స్...** కిడ్నీ బీన్స్‌లో ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటిలో కొద్ది మొత్తంలో.. (ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్), ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. వీటిలో ప్రొటీన్, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి. ఇవన్నీ గుండె, మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.



**ఆకుకూరలు..** బ్రస్సెల్స్ స్ప్రౌట్స్, కాలే, పాలకూర వంటి కొన్ని ఆకు కూరలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు ఉంటాయి. ఈ ఆకుకూరలు మీ ఆహారంలో చేర్చుకుంటే, మీ శరీరానికి ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా అందుతాయి.



**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ప్రొటీన్ రిచ్ బ్రేక్‌ఫాస్ట్ తింటే.. ఏకాగ్రత పెరుగుతుందా..?



ప్రొటీన్ రిచ్ బ్రేక్‌ఫాస్ట్ సంతృప్తి, ఏకాగ్రతను మెరుగుపరుస్తుందని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. పోషకాహారం, అభిజ్ఞా పనితీరు మధ్య సంబంధాన్ని పరిశోధకులు విశ్లేషించారు. బ్రేక్‌ఫాస్ట్.. రోజులో అత్యంత ముఖ్యమైన ఆహారం అని పిలుస్తారు, అయినప్పటికీ వివిధ రకాల బ్రేక్‌ఫాస్ట్ సంతృప్తి, ఏకా గ్రతను ఎలా ప్రభావితం చేస్తుందో అని ఈ పరిశోధన అధ్యయనం చేసింది. శాస్త్రవేత్తలు.. 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల 30 మంది అధిక బరువు ఉన్న మహిళలను మూడు రోజుల పాటు పరిశీలించారు. ఈ సమయంలో, మహిళలు ప్రోటీన్-రిచ్ బ్రేక్ ఫాస్ట్, కార్బోహైడ్రేట్-రిచ్ బ్రేక్ ఫాస్ట్, అసలు బ్రేక్‌ఫాస్ట్ ఇవ్వకుండా పరిశీలించారు. మహిళల సంతృప్తి లెవల్స్, హార్మోన్ స్థాయిలు, శక్తి స్థాయిల గురించి.. మధ్యాహ్న భోజనం సమయంంలో దీన్ని కొలుస్తున్నారు. అధ్యయనం సమయంలో మహిళలు అభిజ్ఞా ఏకాగ్రత పరీ క్షలు నిర్వహించారు. "స్కైర్ (సోర్-మిల్క్ ప్రొడక్ట్), ఓట్స్‌తో ప్రోటీన్-రిచ్ బ్రేక్ ఫాస్ట్.. ఏకాగ్రతను మెరుగుపరుస్తాయని ఈ అధ్యయనంలో గుర్తించినట్లు పబ్లిక్ హెల్త్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్, పిహెచ్‌డి అధ్యయన రచయితలలో ఒకరైన మెట్టె హాన్సెన్ అన్నారు. బ్రేక్‌ఫాస్ట్ తినే వ్యక్తులకు.. బ్రేక్‌ఫాస్ట్ తినని వ్యక్తుల కంటే.. తక్కువ ఉన్నట్లు గుర్తించారు. హై క్యాలరీ కంటెంట్ కార్బోహైడ్రేట్ రిచ్, హైఫ్యాట్ బ్రేక్ ఫాస్ట్‌తో పోలిస్తే.. ప్రొటీన్ రిచ్ ఫుడ్స్ సంతృప్తికరమైన భావనను కలిగిస్తాయి. మీరు పగటిపూట కడుపు సంతప్తికరంగా ఉండటానికి, రోజువారీ కేలరీ ఇన్‌టెక్ తగ్గించడానికి.. ప్రొటీన్ రిచ్ డైట్ తీసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ప్రొటీన్ రిచ్ బ్రేక్‌ఫాస్ట్.. మిమ్మల్ని సమృద్ధిగా ఉంచుతాయి. ఇది బరువు పెరగకుండా నిరోధించడానికి సానుకూలంగా ఉంటాయని హాన్సెన్ అన్నాయి. అయినప్పటికీ, ఈ పోషకాహార వ్యూహం ప్రభావవంతంగా ఉండాలంటే, కేవలం ప్రోటీన్-రిచ్ బ్రేక్‌ఫాస్ట్ తినడం సరిపోదని ఫలితాలు సూచిస్తున్నాయి. వివిధ రకాల ఆహారాలు కాలక్రమేణా ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో అర్థం చేసుకోవడానికి తదుపరి పరిశోధన అవసరాన్ని ఈ అధ్యయనం నొక్కి చెబుతుందని హాన్సెన్ అభిప్రాయపడ్డారు. "పాల్గొనేవారు అధిక-ప్రోటీన్ బ్రేక్‌ఫాస్ట్, లో ప్రొటీన్ బ్రేక్ ఫాస్ట్ తీసుకున్న వారి ట్రయల్ నుంచి ఇప్పటికే కొత్త డేటా తీసుకున్నాము. వివిధ రకాలు బ్రేక్‌ఫాస్ట్.. ఫిట్‌నెస్, మైక్రోబయోటా, కొలెస్ట్రాల్ స్థాయిలు వంటి పారామితులను ఎలా ప్రభావితం చేస్తుందో.. అధ్యయనం చేయడం లక్ష్యం"- హాన్సెన్ అన్నారు.

# మామిడి చిగురు పచ్చడి



**కావలసిన పదార్థాలు:** మామిడి చిగురు: అర కప్పు, చిన్న ఉల్లిపాయలు: అర కప్పు, పచ్చికొబ్బరి తురుము: అర కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, ఎండు మిర్చి: రెండు, అల్లం: చిన్న ముక్క, ఉప్పు: తగినంత, కరివేపాకు: ఒక రెబ్బ, పోపు గింజలు: అర టీ స్పూన్, నూనె: ఒక టేబుల్ స్పూన్.

**తయారీ విధానం:** ముందుగా మిక్సీ జార్‌లో మామిడి చిగురు, ఉల్లి పాయలు, కొబ్బరి తురుము, పచ్చిమిర్చి, అల్లం, తగినంత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఇప్పుడు స్టవ్‌మీద కడాయి పెట్టి ,నూనె వేసి వేడయ్యాక పోపు గింజలు, కరివేపాకు, ఎండుమిర్చి వేసి, వేగాక పోపును పచ్చడిలో కలిపితే సరి. మామిడి చిగురు పచ్చడి రెడీ.

నినాదం మార్కెట్

## సరికొత్త రికార్డులకు దేశీయ స్టాక్ మార్కెట్లు

## 80వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్..



దేశీయ స్టాక్ మార్కెట్లు దూసుకుపోతున్నాయి. ఇటీవల వరుస లాభాలతో గరిష్ఠానికి పెరుగుతున్న సూచీలు.. తాజాగా సరికొత్త రికార్డులను అందుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ తొలిసారిగా 80వేల పాయింట్ల మార్క్‌ను దాటింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ 24వేల మార్క్‌ను ఆల్‌టైమ్ హైకి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలకు మార్కెట్లు దన్నుగా నిలిచాయి. దానికి తోడు బ్యాంకింగ్, వివిధరంగాల్లోని షేర్ల కొనుగోళ్ల మార్కెట్‌కు కలిసివచ్చింది. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,013.77 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,074.30 పాయింట్ల గరిష్ఠానికి చేరుకొని సరికొత్త రికార్డును నెలకొల్పింది. చివరకు 545.34 పాయింట్ల లాభంతో 79,986.80 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 24,291.75 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఈ క్రమంలోనే 24,309.15 పాయింట్ల వద్ద గరిష్ఠానికి చేరుకొని జీవనకాల గరిష్ఠాన్ని చేరుకున్నది. చివరకు 162.65 పాయింట్లు 24,286.50 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,075 షేర్లు పురోగమించగా.. 1372 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, అదానీ పోర్ట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అత్యధికంగా లాభపడ్డాయి. టీసీఎస్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, హిందాల్కో ఇండస్ట్రీస్ నష్టపోయాయి. సెక్టార్లలో మీడియా మినహా, ఇతర అన్ని రంగాల సూచీలు పవర్, క్యాపిటల్ గూడ్స్, బ్యాంక్, మెటల్ ఒకటి నుంచి 2శాతం లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం చొప్పున పెరిగాయి.


# గడువు ముగిసినా చెల్లింపులు షురూ..

భారత్ బిల్ చెల్లింపు వ్యవస్థ (బీబీపీఎస్)పై ఆర్‌బీఐ ఇచ్చిన గడువు జూన్ 30తో ముగిసినా వినియోగదారులు ఇప్పటికీ క్రెడ్, ఫోన్‌పే వంటి థర్డ్-పార్టీ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తమ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులను చేయగలుగుతున్నారు. ఐఎంపీఎస్, నెఫ్ట్, యూపీఐ వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను ఉపయోగించి నాన్-కంప్లైంట్ బ్యాంక్‌లకు క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులను కూడా అనుమతిస్తున్నారు. అయితే మాత్రం ఈ తరహా చెల్లింపులకు మద్దతు ఇవ్వడం లేదు. జూన్ 30 తర్వాత అన్ని క్రెడిట్ కార్డ్ చెల్లింపులను కేంద్రీకృత చెల్లింపు వ్యవస్థ భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (బీబీపీఎస్) ద్వారా తప్పనిసరిగా ప్రాసెస్ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గతంలో ఆదేశించింది. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్ వంటి నాన్-కంప్లైంట్ బ్యాంక్‌ల కోసం చెల్లింపులను ప్రాసెస్ చేయడానికి క్రెడ్, ఫోన్‌పే యాప్‌లు ప్రత్యామ్నాయ పద్ధతులను ఉపయోగిస్తున్నాయి. ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్ వంటి బీబీపీఎస్ యాక్టివేట్ చేసిన బ్యాంకుల కోసం కేంద్రీకృత బిల్లింగ్ నెట్‌వర్క్ ద్వారా చెల్లింపులను రూట్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫోన్‌పే, క్రెడ్‌లో క్రెడిట్ కార్డుల బిల్లు చెల్లింపుల గురించి వివరాలను తెలుసుకుందాం. జూన్ 30 తర్వాత క్రెడ్ వంటి ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కస్టమర్‌లు చెల్లింపులు చేయలేరనే వినియోగదారులు ఆందోళనకు గురి చేశాయి. అయితే ఆయా యాప్స్ యూజర్లకు ఇప్పటికీ ఏ బ్యాంకు క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులు చేస్తున్నారు. అయితే బీబీపీఎస్ ఆదేశాన్ని పాటించని రుణదాతల కోసం థర్డ్ పార్టీ యాప్‌లు ఐఎంపీఎస్, నెఫ్ట్, యూపీఐ వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను ఉపయోగిస్తున్నాయి. పేటీఎం మాత్రం జూలై 1, 2024 నుంచి భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (బీబీపీఎస్)లో రిజిస్టర్ అయిన బ్యాంకులకు మాత్రమే మేము క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులను సపోర్ట్ చేస్తాము. ఈ బ్యాంక్‌కు మద్దతు లభించిన తర్వాత మేము మీకు అప్‌డేట్ చేస్తామని జూలై 1న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ బిల్లును చెల్లించడానికి ప్రయత్నిస్తున్న వినియోగదారుడికి పేటీఎంలో పాప్ అప్ అయ్యింది. అయితే ఒక వినియోగదారు హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డ్ బిల్లును క్రెడ్ ద్వారా చెల్లించారు. రుణదాత ఇంకా బీబీపీఎస్ యాక్టివేట్ చేయనందున చెల్లింపు ఐఎంపీఎస్ ద్వారా మళ్లించారు. అయితే అదే క్రెడ్ ద్వారా ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ వినియోగదారు చేసిన మరొక చెల్లింపు చేయగా బీబీపీఎస్ ద్వారా చెల్లింపును స్వీకరించామని మెసేజ్ వచ్చింది. చెల్లింపు ట్రెండ్‌లపై మెరుగైన కేంద్రీకృత చెల్లింపు వ్యవస్థ ద్వారా మోసపూరిత లావాదేవీలను ట్రాక్ చేసే, పరిష్కరించే సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఆర్‌బీఐ లక్ష్యంగా పెట్టుకుని తాజా నిబంధన తీసుకొచ్చింది.




# గుడ్‌బై చెప్పేసిన ఎల్లో బర్డ్.. కూ యాప్ మూసివేత!

ఒకానొక టైమ్‌లో ట్విట్టర్‌కే పోటీ ఇస్తుందేమోనని భావించిన దేశీయ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ కూ యాప్ శకం ముగిసింది. ఇవాల్టి నుంచి కూ యాప్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. కూ యాప్ మూతబడిన విషయాన్ని ఆ కంపెనీ కో ఫౌండర్ రాధాకృష్ణ లింక్డ్‌ఇన్ ద్వారా వెల్లడించారు. కూ యాప్ విక్రయం కోసం డైలీహంట్ సహా వివిధ కంపెనీలతో జరిపిన చర్చలు విఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రకటించారు. కూ యాప్ 2019లో ప్రారంభమైంది. స్థానిక భాషలకు పెద్దపీట వేస్తూ అప్రమేయ రాధాకృష్ణ, మయాంకర్ బిడవట్కా సంయుక్తంగా ఈ యాప్‌ను రూపొందించారు. దాదాపు పదికి పైగా భాషల్లో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. రైతు ఉద్యమ సమయంలో కూ యాప్ చాలా ప్రాచుర్యం పొందింది. రైతు ఉద్యమం సమయంలో పలు అకౌంట్లు బ్లాక్ చేసే విషయంలో కేంద్రం, ట్విట్టర్ మధ్య వివాదం నెలకొంది. అప్పుడు ట్విట్టర్‌కు ప్రత్యామ్నయం ఉండాలని.. కేంద్ర ప్రభుత్వం కూ యాప్‌ను ప్రోత్సహించింది. స్వయంగా కేంద్రమంత్రులే ఆత్మనిర్భర్ యాప్‌గా దీన్ని ప్రచారం చేశారు. పైగా కూ యాప్ లోగో కూడా ట్విట్టర్ పిట్టనే పోలి ఉండటం దీనికి చాలా ప్లస్ అయ్యింది. ట్విట్టర్‌కు బ్లూ పిట్ట లోగోగా ఉండగా.. కూ యాప్‌నకు ఎల్లో కలర్ బుల్లి పిట్ట లోగోగా ఉంది. ఈ బుల్లిపిట్ట కూడా జనాలకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో ఇది జనాల్లోకి బాగా వెళ్లింది. ఒక దశలో కూ యాప్‌నకు 21 లక్షల డైలీ యాక్టివ్ యూజర్లు కూడా వచ్చారు. ప్రస్తుతం కూ యాప్‌నకు 60 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్స్ కూడా ఉన్నాయి. కూ యాప్‌నకు ఆదరణ పెరగడంతో భారత్‌తో పాటు నైజీరియా, బ్రెజిల్ వంటి దేశాలకు కూడా తన కార్యకలాపాలను విస్తరించింది. కానీ తమకు వచ్చిన క్రేజ్‌ను ఆ సంస్థ ఎక్కువ రోజులు నిలుపుకోలేకపోయింది. తక్కువ సమయంలోనే కూ యాప్‌నకు ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. దీంతో ఈ ఏడాదిలో లేఆఫ్స్ పేరిట ఉద్యోగాలను కూడా తీసేశారు. ఈ దేశీయ యాప్‌ను మళ్లీ నిలబెట్టడం కోసం డైలీహంట్‌తో సహా పలు కంపెనీలతో రాధాకృష్ణ, మయాంకర్ చర్చలు జరిపారు. కానీ అవేవీ సఫలం కాకపోవడంతో లిటిల్ ఎల్లో బర్డ్ ఇక గుడ్‌బై చెప్పేస్తోందంటూ లింక్డ్‌ఇన్‌లో వెల్లడించారు.



# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి..

- రోడ్డుకిరువైపులా కొంత స్థలం వదిలేయాలి
- వన మహోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి ప్రతినిధి, జులై 3( నినాదం న్యూస్):** వనమహోత్సవంలో భాగంగా నాటిన ప్రతిమొక్కను సంరక్షించాలని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా పెద్ద కల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద వన మహోత్సవం కార్యక్రమాన్ని శ్రీధర్‌బాబు బుధవారం ప్రారంభించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మునిసిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డిలతో కలిసి మొక్కలు నాటారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అధికారులు జవాబుదారీతనంతో పూర్తి చేయాలన్నారు. ఆలోచన బాగున్నా ఆచరణ సరిగ్గా లేకుంటే ఆశించిన ఫలితాలు దక్కవన్నారు. రహదారుల విస్తరణను దృష్టిలో ఉంచుకొని వైపులా స్థలం విడిచిపెట్టి మొక్కల పెంపకం చేపట్టాలని మంత్రి సూచించారు.ఇంటింటికి పంపిణీ చేసే మొక్కలు, రోడ్డుపై నాటే మొక్కల లెక్కలు పక్కాగా ఉండాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలను నాటడంలో పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకోకుండా, తక్కువ మొక్కలు నాటినా వంద శాతం సంరక్షించాలని అన్నారు.జిల్లాలో ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, సింగరేణి, కేశోరాం సిమెంట్, రైస్‌మిల్లులు, మొదలగు పరిశ్రమలు పెద్దఎత్తున మొక్కలు నాటి సంరక్షించేలా చూడాల న్నారు. పర్యావరణ సమతుల్యత, మొక్కల పెంపకం, పచ్చదనం ప్రాముఖ్యత విద్యార్థి దశ నుంచే పిల్లలకు తెలియాలనే ఉద్దేశ్యంతో డిగ్రీ కళాశాల వద్ద వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. మొక్కల పెంపకంతో చాలా ప్రయోజనాలున్నా యన్నారు. వన మహో త్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.అభివృద్ధి కార్యక్ర మాల నిమిత్తం చెట్లను నరికి వేయకుండా ట్రాన్స్‌ప్లాంట్ చేసే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన పూల మొక్కలు, ఇతర మొక్కలు కుండీలలో పెంచేవిధంగా అందించే అవకాశాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు. వనమహోత్సవం కార్యక్రమా న్ని ఉద్యమంలా కొనసాగిం చాలని, రాజకీయా లకతీతంగా అందర్నీ కలుపుకొని పనిచేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 27లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందిం చామన్నారు. నాటిన మొక్కల సంరక్షణకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేవిజయ రమణారావు మాట్లాడుతూ గతంలో జరిగిన పొరపాట్లను అధిగమిస్తూ వనమహోత్సవం కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. మొక్కల పెంపకాన్ని పర్యవేక్షించేందుకు అందుబాటులో ఉన్న సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలని ఎమ్మెల్యే సూచించారు. పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ బడ్జెట్‌లో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌కు కేటాయించుకొని ప్రస్తుత సంవత్సరం లక్షా 30 వేల మొక్కల పెంపకం లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. గ్రీన్ పెద్దపల్లి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో పౌరులు భాగస్వామ్యం కావాలని పిలుపుని చ్చారు. సమావేశంలో ఏసీపీ. జి. క్రిష్ణ, పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్, డీపిఫ్ఓ శివయ్య, డీఆర్డీవో రవీందర్, జెడ్పీ సీఈఓ నరేందర్, డిగ్రీ బీసీఅభివృద్ధి అధికారి రంగారెడ్డి, జెడ్పిటిసి రామ్మూర్తి, మున్సిపల్ కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల పాలన ఐదు రోజుల్లాగా గడిచింది..

- వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్ రెడ్డి..
- కుటుంబ సభ్యుల మధ్య మట్టలక్ష్మికి ఘన సన్మానం




**గోదావరిఖని జూలై 03 నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గం మండల వైస్‌ఎంపీపీగా సుదీర్ఘంగాఐదుసంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం తన స్వగ్రామమైన గోలివాడలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. వైస్ ఎంపీపీ మట్టల లక్ష్మి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మాది వ్యవసాయ కుటుంబం మాకు ఉన్న వ్యవసాయ భూములు కాలేశ్వరం పార్వతి పంప్ హౌస్‌లో ముంపునకు గురైనవి. అప్పటివరకు నా భర్తతో పాటు నేను వ్యవసాయ పనులు చేసేదాన్ని. అనుకోకుండా రాజకీయ అవకాశంతో ఎంపీటీసీ జనరల్ రిజర్వ్ కావడం కలిసి వచ్చింది. మండల వైస్ ఎంపీపీ గా అయిదేళ్ల కాలం ఐదు రోజుల లాగా గడిచిపోయింది. ఈఐదేళ్ల కాలంలో కొంతమంది మేడం అని కొంతమంది లక్ష్మక్క అని పిలిచిన పిలుపు నేను ఎన్నటికీ మర్చిపోలేను అని అన్నారు. కుటుంబ సభ్యులు కొడుకు కోడలు అల్లుడు బిడ్డ మనవరాలతో ఘనంగా సన్మానించారు.

## ఎంపిటిసి సభ్యులకు ఘనంగా వీడ్కోలు సన్మానం



**కాగజ్ నగర్ జులై 3 (నినాదం న్యూస్ ):** కొమురం భీం జిల్లాకాగజ్‌నగర్ మండల ఎంపిటిసి సభ్యులకు బుధవారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు హాజరయ్యారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు పదవుల్లో లేకపోయిన ప్పటికీ అధికారులు ప్రజా సమస్యలపై శ్రద్ధ పెట్టి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. 2019 నుండి ఎంపిటిసిలు పదవుల్లో కొనసాగుతున్నారు. జూలై 2024తో వారి పదవి కాలం పూర్తి గా వస్తుంది. దీంతో మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు ఎంపిటిసిలను సన్మానించారు.

## ఖనీలో రెడ్ బకెట్ చికెన్ సెంటర్ ప్రారంభం



**గోదావరిఖని జూలై 03 (నినాదం న్యూస్):** గోదావరిఖని మార్కండేయ కాలనీ ప్రధాన కుడిలో ఏర్పాటు చేసిన రెడ్ బకెట్ బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. కాంగ్రెస్ ఫ్లోలీడర్ మహంకాళి స్వామి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్లు ప్రారంభించారు. గోదావరిఖని ప్రాంత ప్రజలకు రుచికరమైన బిర్యాని అందించడానికి రెడ్ బకెట్ బిర్యానీ కంపెనీ ప్రాధాన్యత నిస్తుందని ప్రస్తుతం గోదావరిఖని ప్రాంతంలో ఉన్న ప్రధాన రెస్టారెంట్లకు దీటుగా నాణ్యత ప్రమాణాలకు లోబడి రుచికంమైన బిర్యాని అందజేస్తామని ప్రొపోర్టర్ పొన్నం రామ్మూర్తి గౌడ్ సన్నీ అన్నారు.ఈ ప్రాంత బిర్యాని ప్రియులకు రుచికరమైన బిర్యాని వంటకాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, దిటి బాలరాజు కార్పొరేట్ మంచిగట్ల దయాకర్, కొమ్ము వేణు గన్నుకుల తిరుపతి, కాల్వ సంజీవ్, దుబాసి మల్లేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే యువతకు బంగారు భవిష్యత్

### సెయింట్ మేరీస్ స్కూల్ ఫాదర్ శౌరెడ్డి..




**సుల్తానాబాద్,జూలై3 (నినాదం న్యూస్):** విద్యతోనే యువతకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఫాదర్‌శౌరెడ్డి స్పష్టం చేశారు.ఈ మేరకు బుధవారం పాఠశాల ఆవరణంలో అట్టహాసంగా 2024-25 విద్యా సంవత్సర ప్రారంభ వేడుకలని ఫాదర్ శౌరెడ్డి అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ చాలా మంది పిల్లల తల్లి తండ్రులు తమకు చదువు లేకపోయినా,తమ పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ఆలోచించి మాపాఠశాలలో చేర్పిస్తున్నారన్నారు. ప్రతిఒక్కరూ చదువుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లి తండ్రి,గురువు,దైవానికి ప్రా ముఖ్యతనిచ్చి గౌరవించి భయం భక్తితో మెలగాలని అన్నారు. చేడు వ్యసనాలకి బానిసలు కాకుండా మంచిమార్గంలో ముందుకు వెళ్లాలని అప్పుడే అనుకున్న ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులని అలరించాయి. పుస్తకాలు, స్కూల్ బస్ తాళాలు,చాక్పీస్ తదితర వస్తువులను ఉంచి ప్రత్యేకంగా ఆయుధ పూజ నిర్వహించి విద్యా సంవత్సర సిలబస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫాదర్ వినయ్,ఎస్ రజిత, జావేరియాలతోపాటు సిస్టర్స్ ఎల్సీ,వసంత, బాల, టీచింగ్ స్టాఫ్,పీఈటీలు ప్రవీణ్,రాకేష్,నాన్ టీచింగ్ స్టాఫ్ తోటపల్లి సంతోష్,నిట్టూరి సంపత్,శైలజ,ఆఫీస్ స్టాఫ్ తుమ్మ సురేష్, మాలిక్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ధరలకు అనుగుణంగా పెన్షన్‌లు పెంచాలి

### వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి)




**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి. జులై 03(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ 300లను 3000లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ 6000లకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అంద జేశారు.వారు మాట్లాడుతు 2011 నుండి కేంద్ర ప్రభుత్వం వాటా పెన్షన్లలో కేవలం 300 రూపాయలు మాత్రమే ఉంది. ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలి. ధరల పెరుగుదల సూచి ఇండెక్స్ కు పెన్షన్స్ ను అనుసంధానం చేయాలి. ప్రస్తుతం కేంద్రం ఇస్తున్న పెన్షన్ వాటాను 3000లకు పెంచాలని ఎన్. పి.ఆర్.డి కోరుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు అమలు చేయాలి. 2024 జనవరి నుండే పెరిగిన పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి 7 నెలలు గడుస్తుంది.పెన్షన్స్ పెంపు కోసం 44,49,767 మంది లబ్ధిదారులు ఎదురు చూస్తు న్నారు. కొత్త దరఖాస్తు చేసిన 24,84లక్షల మందికి ఇప్పటికి పెన్షన్ మంజూరు కాలేదు. 2014 రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్స్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో17ను విడుదల చేసింది. దీన్ని వెంటనే రద్దు చేయాలి. 2015కంటే ముందు సదరం సర్టిఫికెట్ పొందిన వారి ఆన్లైన్లో ప్రింట్ తీసుకునే అవకాశం లేదు. 2015 కంటే ముందు ఇచ్చిన సదరం సర్టిఫికెట్స్ లను ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వం శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. ప్రతి నెల 5వ తేదీలోపు పెన్షన్స్ పంపిణి చేసే విదంగా చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటిన్లలో వికలాంగులకు 5శాతం కేటాయించే విదంగా చర్యలు తీసుకోవాలి. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలావేన్స్ కోసం లబ్దిదారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి.పైన పేర్కొన్న అంశాలను తక్షణమే పరిష్కారం చేసే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పండుగ రాజేష్, ముంజం ఆనంద్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జాకీర్, సప్తగిరి రెడ్డి, సహాయ కార్యదర్శులు లక్ష్మి, గౌత్రే రాజు,పాలక్ రావు జాడి, కమిటీ సభ్యులు కళ్యాణ్ అంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంను సందర్శించిన మంథని మున్సిపాలిటీ పాలకవర్గం





**మంథని టౌన్ జూలై 3 (నినాదం న్యూస్):** మంత్రి శ్రీధర్ బాబు నిర్వహించిన పట్టణ దిశా నిర్దేశం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు మంథని మున్సిపాలిటీ పాలకవర్గం బుధవారం ఖమ్మం కార్పొరేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంథని మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండ్రు రమసురేష్ రెడ్డి, కమిషనర్ మల్లికార్జున స్వామి ,పాలకవర్గంతో ఖమ్మంలోని పట్టణంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అక్కడి మార్కెట్లను, డ్రైనేజీ వ్యవస్థను, డంపింగ్ యార్డ్, వైకుంఠధామం తదితర నిర్మాణాలను పరిశీలించారు. ఖమ్మం ఎడ్యుకేషన్ టూర్ ద్వారా తల అంశాలపై అవగాహన పొందామన్నారు. మంథని మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై చర్చించి మంత్రి శ్రీధర్‌బాబు సహాయంతో మంథని పట్టణాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు విజయలక్ష్మి,నక్క నాగేంద్ర, మునిసిపల్ వార్డు ఆఆఫీసర్స్, సెక్షన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ తల్లి కూతుర్లు మృతి

### మరో ఇద్దరు కూతుర్ల పరిస్థితి విషమం

**కాగజ్ నగర్ జూలై 3 (నినాదం న్యూస్):** కొమరం భీమ్ జిల్లా కాగజ్ నగర్ మండలం నాగంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల గజ్జిగూడ గ్రామానికి చెందిన చిలుకూరు అనిత (45) ఆమె కూతురు చిలుకూరి రవళి (19) పట్టణంలోని ప్రజల లైఫ్ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. సోమవారం మధ్యాహ్నం తల్లి, ముగ్గురు కూతుర్లు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. దీంతో వీరిని గ్రామస్తులు వెంటనే హాస్పిటల్కు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. ఇద్దరూ కూతుర్లు లక్ష్మి (21), రమ్య (17) చికిత్స పొందుతున్నారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని తహసిల్దార్ కిరణ్ కుమార్, కాగజ్ నగర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబులు వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. మృతిచెందిన తల్లి, కూతుర్లను సిర్పూర్ (టి) సివిల్ హాస్పిటల్ కు పోస్టుమార్టం నిమిత్తం పంపించారు.

## 2వార్డులో సమస్యలు

**మంచిర్యాల టౌన్ జులై 03 (నినాదం న్యూస్ ):** మంచిర్యాల పట్టణ పురపాలక పరిధిలో 2వ వార్డులో వివిధ సమస్యలతో గాంధీనగర్ ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. కాలనీలోని ప్రజలకు పురపాలక సంఘం అందించే తాగునీరు ప్రతిరోజు అందడం లేదంట. అలాగే కాలనీలలో డ్రైనేజీలు అపరిశుభ్రంగా దర్శనం ఇస్తున్నాయి. డ్రైనేజీలు ఇలా మురికి నీరుతో చెత్తతో నిండి ఉండటం వలన ప్రస్తుత వర్షాకాలంలో కాలనీ ప్రజలకు వివిధ రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. అలాగే అపరిశుభ్ర వాతావరణంలో వారు జీవించడం వలన వారికి విష జ్వరాలు సంక్రమించి ఆసుపత్రి పాలు అవ్వ డం వలన వారు ఆర్థికంగా చితికిపోయే అవకాశం ఉంది. అలాగే వీధి దీపాలు సైతం సక్రమంగా వెలగడం లేదంట, కాలనీలలో నివసించే ప్రజలకు వీధి దీపాలు లేక అవస్థలు పడుతున్నారు. అలాగే ఈ కాలనీలలో నివసించే ప్రజలు వేరే రాష్ట్రం నుండి ఇక్కడికి వచ్చి దాదాపుగా 60 సంవత్సరాల నుండి ఇక్కడ జీవనం సాగిస్తున్న వీరికి కుల ధ్రువీకరణ పత్రా లు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఇవ్వడానికి కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ వారి సిబ్బంది వెనకడుగు వేస్తున్నారు. వీరి వీరే ప్రాంత ప్రజలను వీరికి ధ్రువీ కరణ పత్రాలు ఇవ్వని సిబ్బంది వీరికి మరి ఎందుకు ఎన్నికల్లో ఓట్లు వేసే అవకాశం ఎందుకు కల్పిస్తున్నారనే విషయం అధికారులు ,రాజకీయ నాయకులు ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా ఈ వార్డు ప్రజల సమస్యలపై కౌన్సిలర్, పురపాలక కమిషనర్ చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

## గర్భిణీలకు పండ్లు పంపిణీ



**మంథని జూలై 3 (నినాదం న్యూస్):** భారతీయ క్రైస్తవ దినోత్సవ సందర్భంగా మంథని మాత శిశువు హాస్పిటల్లో బుధవారం గర్భిణీ స్త్రీలకు మంథని నియోజకవర్గ పాస్టర్స్ పండ్లు పంపిణీ చేశారు.కుల మతాలకు అతీతంగా ఏసు క్రీస్తు దేవుని ప్రేమ మనకు లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సీనియర్ పాస్టర్ ఎలీషా డేవిడ్ దైవ కృపాకర్ నవీన్, సామిల్, జకరయ్య అశోక్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసమే నా జీవితం: ఎంపీపీ కొండ శంకర్




**మంథని జూలై 3 (నినాదం న్యూస్):** పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసమే నా జీవితం అంకితం అని మంథని ఎంపీపీ కొండా శంకర్ అన్నారు. బుధవారం మంథని మండల ప్రజా పరిషత్ సమావేశ హాలులో ఎంపీపీ కి పదవి వీడ్కోలు సమావేశంలో ప్రజాప్రతితులు, అన్నిశాఖల అధికారులు ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఆయన మాట్లాడుతూ ఐటి ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సారధ్యంలో మంథని మండలం రాబోయే కాలంలో ఎంతో అభివృద్ధి చెందుతుందని మంథని కి మంచి రోజులు వచ్చాయని అన్నారు. మండల పరిషత్ అధికారులు నాతో ఎంతో సన్నిహితంగా ఉండేవారని అందరం కలిసి మండలం కోసం ఎంతో అభివృద్ధి చేశామని, నాతో గెలిచిన ఎంపీటీసీలు, అందరితో కలిసి మెలిసి ఉంటూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడ్డామని వారు గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, మండల పరిషత్ ఉద్యోగులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి ఎస్పీ శ్రీనివాస్ రావు




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 03(నినాదం న్యూస్):** పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్‌లో ఎంట్రి చేసి ఫిర్యాదు దారులకు రిసిప్ట్ ఇవ్వాలని, వచ్చిన ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ,పోలీస్ అధికారులను, సిబ్బందినీ ఆదేశించారు.బుధవారం రోజున జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు వాంకిడి పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్‌ను, స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్,లాక్ అప్‌రూమ్‌ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్‌లో రికార్డ్స్ భద్రపరచుట,5ఎస్‌ను అమలు తీరును పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను, గదులను, రికార్డులను ఎవరి పరిధిలో వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. స్టేషన్‌లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. రికార్డులను ఏరోజుకు ఆరోజు పెండింగ్ లేకుండా అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని ఎస్సై కు సూచించారు. ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు 5ఎస్ ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎంత మందిసిబ్బంది ఉన్నారు. వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయో తెలుసుకొని,ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రోజు పాయింట్ బుక్స్ లను విజిట్ చేయలని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌బిసిఐ రాణా ప్రతాప్, వాంకిడి సిఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్, ఆర్ఎస్ఐ ఓదెలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు భరోసాకు బదులు వరి ధాన్యంపై బోనస్ చెల్లించాలి

- సుద్దాల పిఏ సిఎస్ చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి
- కనుకుల,సుద్దాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతు భరోసా ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు






**సుల్తానాబాద్, జూలై 3 (నినాదం న్యూస్):** రైతుభరోసాకు బదులువరిధాన్యంపై బోనస్ చెల్లించాలి అని సుద్దాల పిఏ సిఎస్ చైర్మన్ గడ్డం మహిపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు రైతు భరోసా పై రైతు అభిప్రాయ సేకరణ కార్య క్రమాన్ని కనుకుల, సుద్దాల పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
బుధవారం సుల్తానాబాద్ మండలం కనుకుల, సుద్దాల రైతు వేదికలో చైర్మన్ కోట వీణ రాజమల్ల రెడ్డి,గడ్డం మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ ఇన్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి,ఏడిఏ శ్రీనాథ్,మానిటరింగ్ అధికారి స్రవంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురి రైతుల అభిప్రాయలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మా ట్లాడుతూ కష్టపడి శ్రమించి పంట పండించే కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని కోరారు. అలాగే కౌలు రైతును ప్రభుత్వం గుర్తించాలని, వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.అదేవిధంగా 10, ఎకరాలకు వరకు ఉన్న రైతులకు రైతుభరోసా చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే పరిశ్రమలు స్థాపించిన సేద్యం చేయనిభూములకు, ఉద్యోగులకు, గుట్టలు, బీడు భూములకు రైతు బంధు ఇవ్వకూ డదని కోరారు. కౌలుదారులకు,10ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు ఇరువురికి రైతు భరోసా చెల్లించాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధికారులు రైతుల మాట్లా డిన ప్రతి సలహా, సూచనలు క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తా మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కనుకుల,సుద్దాల సీఈవోలు బొంగోని శంకర్ గౌడ్, సతీష్‌తోపాటు పాలకమండలి సభ్యులు మాచర్ల అశోక్,గాండ్ల శంకరయ్య, గూడ రమేష్, మైలారం నారాయణ, వెంగళరావు,పూరెల్ల లలిత,కోల జగన్, కనకమ్మ, చంద్రశేఖర్రెడ్డి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాలే యాదయ్యకు నిరసన సెగ

**కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవనికి వచ్చిన ఎమ్మెల్యే - శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన కాంగ్రెస్ నాయకులు - ఎమ్మెల్యే గోబ్యాక్ అంటూ నినాదాలు**





**చేవెళ్ల జులై 03(నినాదం న్యూస్):** ఎమ్మెల్యే కాలే యాదయ్యకు చేదు అనుభవం ఎదురయింది. చేవెళ్ల నియోజకవర్గం నవపేట్ మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో కమ్యూనిటీ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే కాలే యాదయ్య కు నిరసన సేగా తగిలింది. కాలే యాదయ్య గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కమ్యూనిటీ హాల్ కోసం ప్రారంభించిన శిలపల కాని, ధ్వంసం చేశారు. పోలీసులు కలగా చేసుకుని నిలువరించిన తగ్గకుండా యాదయ్య గో బ్యాక్ అంటూ నినాదాలు చేసారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి పామేన భీమ్ భరత్ పోటి చేసి 268 ఓట్లతో ఓడోపో యారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా కాలే యాదయ్య, స్వల్ప మెజారీతో గెలిచారు. ఇటీవల డిల్లీ లో ఏఐసీసీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ దీపా దాస్ మున్షి సమక్షంలో చేరారు. కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేరదాన్ని పార్టీకోసం కష్టపడి పనిచేసిన నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు తీవ్రంగా వెతిరేకస్తున్నారు.రానున్న రోజుల్లో పరిస్థితులు ఎలావుంటాయాయో అని ప్రజలు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

## ప్రజా ప్రతినిధుల సహకారం మరువలేనిది

### వీడ్కోలు సమావేశంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి



**జమ్మికుంట, జులై 3 (నినాదం న్యూస్):** వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ఎంపీటీసీ జడ్పిటిసిల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని ఎంపీటీసీలు మాజీ సర్పంచులు అధికారులు ప్రజా ప్రతినిధులు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేణుక మాట్లాడుతూ, దేశాయిపల్లి మల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజలకు ముందుగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని నాపై నమ్మకంతో నన్ను గెలిపించి నాకు ఈ అవకాశ కల్పించిన ఈ రెండు గ్రామాల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటాను అని ఆమె అన్నారు. మా ఎదుగుదలకు మాకు అండగా నిలబడి మా కర్తవ్యాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు అన్నారు. అనంతరం మండల పరిషత్ అధికారి ఎంపీపీ దంపతులను ఘనంగా సన్మానించారు. అలాగే మండలంలోని ఎంపీటీసీ లకు ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి శాలువాల తో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత శ్రీనివాస్, వీణవంక జడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి మండలంలోని ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచులు తదితరులు హాజరయ్యారు.

# కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## గీకురు రవీందర్, జడ్పీ ఫ్లోర్ లీడర్



**కరీంనగర్, జులై 3(నినాదం న్యూస్):** హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జిల్లా పరిషత్ సమావేశములో మాట్లాడిన అనుచిత వాఖ్యలను తీవ్రం గా ఖండిస్తూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ కరీంనగర్ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశములో మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి చట్ట సభల మీద, పార్లమెంటరీ విధానం మీద అవగా హన లేక చిల్లర మల్లర మాటలు మాట్లాడుతున్నారు. జిల్లా పరిషత్ మీటింగ్ లో పరుష పద జాలముతో దూశించడమే గాక, నీ అంతు చూస్తానని, ఎన్నటికున్న చంపుతానని బెదిరించిన దానిపై కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ ను కలిసి ఫిర్యాదు చేస్తూ చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బలహీన వర్గాలు, బీసీ లంటే చులకన భావమన్నారు. బీసీ నాయకుల పట్ల పరుష పదజాలాంతో దుషించడం యావత్తు బీసీ సమాజాన్ని కించపరడ మన్నారు. నియోజకవర్గ ప్రజలను గెలిపించకుంటే కుటుంబ సభ్యులం సామూహికంగా మందు తాగి చస్తామని బ్లాక్ మెయిల్ చేసి గెలిచావని ఏద్దేవా చేశారు. ఉద్యోగాల పేరిట లక్షల రూపాయలు వసూల్ చేసి ఎంతో మందిని మోసం చేశావన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే వుంటూ బి ఆర్ ఎస్ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకున్నోనివి కాదా, ఉద్యమ కారులను రాళ్ళతో కొట్టిన ఉద్యమ ద్రోహివి అన్నారు. 48 గంటల్లో బేషరుతుగా క్షమాపణ చెప్పకుంటే తగిన కార్యాచరణతో గ్రామల్లో తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ పత్రికా సమావేశములో డిసిసి యూత్ ప్రెసిడెంట్ పడాలా రాహుల్, ఎండీ శుకురోద్దీన్ కోప్షన్ మెంబర్, నాగుల కనుకయ్య గౌడ్ బిసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, మాచర్ల అంజయ్య, మాడుగుల ప్రవీణ్, వేల్పుల అనూష, ఆకుల ఉదయ్, ఎండీ అజీమ్, గునుకుల రాజేశ్వర్ రెడ్డి, తోట సతీష్, చెల్పూరి విష్ణుమా చారీ తదితరులు పాల్గొన్నారు.








## మొరం తరలిస్తున్న లారీలను

# అడ్డుకున్న గ్రామస్తులు



**మంథని, జులై 03 (నినాదం న్యూస్):**పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమనపల్లి సమీపంలోని రెవెన్యూ భూమిలో మొరం అక్రమ తవ్వకాలు యధేచ్చగా సాగుతున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ అక్రమ దందా చాలాకాలంగా కొనసాగుతోంది. కాగా బుధవారం అడవిసోమన్‌పల్లి గ్రామస్తులు మొరం తరలిస్తున్న లారీలను అడ్డుకు న్నారు. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు మొరం తరలిస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. తర్వాత ఏం జరిగిందో గానీ మొరం రవాణా కొనసాగినట్లు తెలిసింది.




# విడుదల కోసం ఆసక్తి

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీతో పాటు గ్లోబల్ ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఇండియన్ 2 కమల్‌హాసన్–శంకర్ కాంబోలో భారతీయుడుకు సీక్వెల్‌గా వస్తోంది. జులై 12న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా మారిపోయింది కమల్ హాసన్ టీం. ఇటీవలే రిలీజ్ చేసిన ట్రైలర్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. రిలీజ్‌కు ముందే మరో క్రేజీ వార్త నెట్టింట సందడి చేస్తోంది. ఇండియన్ 2 ఐమ్యాక్స్ వెర్షన్‌లో కూడా సందడి చేయనుంది. తాజా సమాచారం ప్రకారం సింగపూర్‌లో ఈ వెర్షన్ అందుబాటులో ఉండనుంది. కమల్ హాసన్ అభిమానులకు ఇక విజువల్ ట్రీట్ పక్కా అని ఈ వార్త చెప్పకనే చెబుతోంది. కమల్ హాసన్‌కు ప్రపంచవ్యాప్తంగా ఏ రేంజ్‌లో ఫాలోయింగ్ ఉందో ఈ అప్‌డేట్ మరోసారి చెప్పకనే చెబుతోంది. మరి ఇండియాలో కూడా ఐమాక్స్ వెర్షన్ రిలీజ్ చేస్తారా.. అనేది తెలియాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే ఇండియన్ 2 నుంచి లాంఛ్ చేసిన గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య, బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం, మధుబాల, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని లైకా ప్రొడక్షన్స్–రెడ్ జియాంట్ మూవీస్‌పై ఉదయనిధి స్టాలిన్–సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు.

# వెంకీతో తెర పంచుకుంటున్న ఐశ్వర్య




టాలీవుడ్ సీనియర్ నటుడు విక్టరీ వెంకటేశ్ స్టార్ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో ఓ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. దీంతో వీరిద్దరి కాంబినేషన్‌లో మరో చిత్రం రాబోతుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ చిత్రం కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానుంది. ఈ సినిమా నేడు పూజ కార్యక్రమాలు జరుపుకుంటుండగా.. మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ ప్రాజెక్ట్‌లో కథానాయికలుగా మీనాక్షి చౌదరితో పాటు ఐశ్వర్య రాజేష్ నటించబోతున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా మీనాక్షి చౌదరితో పాటు ఐశ్వర్య రాజేష్‌ల ఫస్ట్ లుక్‌లను పంచుకుంది. ఇక ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీలో ఐశ్వర్య రాజేష్ వెంకటేశ్ భార్యగా నటించనున్నట్లు తెలుస్తుంది.

## తంగలాన్ నుంచి భయపెట్టే ట్రైలర్



చియాన్ విక్రమ్, పా.రంజిత్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'తంగలాన్' చిత్రం నుంచి త్వరలోనే ప్రతి ఒక్కరినీ భయపెట్టే అద్భుతమైన ట్రైలర్ రాబోతుందని ఆ చిత్ర సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ పూర్తయిందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు జీవీ ప్రకాష్ కుమార్ తన ఎక్స్ హ్యాండిల్‌లోరీసెంట్‌గా ఓ ట్వీట్ చేశారు. తంగలాన్' బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కంపోజింగ్ పూర్తయింది. ఈ సినిమాకు నా బెస్ట్ ఎఫర్ట్ చేశాను. ఈ అద్భుతమైన చిత్రం కోసం ఎదురు చూస్తున్నా. ప్రేక్షకులను విస్మయానికి గురిచేసే భయంకరమైన, అద్భుతమైన ట్రైలర్ త్వరలోనే విడుదల కానుంది. భారతీయ చిత్రపరిశ్రమ ఈ సినిమా కోసం అమితాసక్తితో ఎదురు చూస్తుంది' అని జీవీ ప్రకాష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సినిమాలో చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్ , పశుపతి తదితరులు నటించారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో పీరియాడికల్ ఫిల్మ్‌గా ఈ సినిమాను దర్శకుడు పా.రంజిత్ రూపొందించారు. చాలాకాలం క్రితమే షూటింగ్ పూర్తి చేసుకున్నప్పటికీ పలు కారణాల వల్ల సినిమా విడుదలలో జాప్యం నెలకొంది. చివరకు ఆగస్టు 15న ఈ చిత్రాన్ని విడుదల చేసేలా దర్శక నిర్మాతలు ప్లాన్ చేశారు

## మిడిల్ క్లాస్ మహిళగా నివేదా



మలయాళ బ్యూటీ నివేదా థామస్ ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టి వైరల్ అయిన విషయం తెలిసిందే. 'కొంతకాలం గడిచింది.. కానీ.. చివరిగా!' అంటూ నర్మగర్భంగా పోస్ట్‌లో అక్షరాలను పొందుపరిచింది నివేద. ఇక ఈ పోస్ట్ చూసిన కొందరు నెటిజన్లు నివేతా పెళ్లి చేసుకోబోతుంది అంటూ కామెంట్లు పెట్టగా.. మరికొందరు మూవీ అప్‌డేట్ అయ్యింటుందని కామెంట్లు పెట్టారు. అయితే అందరు అనుకున్నట్లుగానే ఈ పోస్ట్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా పెట్టినట్లు క్లారిటీ ఇచ్చింది. నివేదా థామస్, యువ నటుడు విశ్వదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 35– చిన్న కథ కాదు ..ఈ సినిమాకు డెబ్యూ డైరెక్టర్ నందకిశోర్ దర్శకత్వం వహిస్తుండగా.. ప్రియదర్శి తదితరులు కీలక పాత్రలో నటించబోతున్నారు. ఈ చిత్రాన్ని సురేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రానా దగ్గుబాటి సమర్పిస్తుండగా.. సృజన్ యరబోలు సిద్దార్థ్ రాళ్లపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఆగస్టు 15న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఇప్పటికే విడుదల తేదీని అనౌన్స్ చేసిన చిత్రబృందం తాజాగా ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీ ఫస్ట్ లుక్‌ను రానా దగ్గుబాటి సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ చూస్తే.. నివేదా థామస్ ఇందులో మిడిల్ క్లాస్ మహిళగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.


# నినాదం సినిమా



## మోక్షజ్ఞ ఎంట్రీ కోసం వెయిటింగ్

నందమూరి కుటుంబం నుంచి మరో వారసుడి తెర ప్రవేశం ఖాయమైనట్టే. అగ్ర కథానాయకుడు బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఈ ఏడాదే కెమెరా ముందుకొస్తున్నారు. ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో ఆ సంకేతాలిచ్చారు బాలకృష్ణ. ప్రస్తుతం మోక్షజ్ఞ అందుకు సంబంధించిన సన్నాహాల్లోనే ఉన్నట్టు తెలుస్తోంది. తాజాగా ఆయన ఓ ఫొటోషూట్‌లో పాల్గొనగా, అందులోని కొన్ని లుక్స్ బయటికొచ్చాయి. అప్పటి నుంచి సామాజిక మాధ్యమాల్లో మోక్షజ్ఞ తెర ప్రవేశంపై ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. పలువురు యువ దర్శకులు ఆయన కోసం కథలు సిద్ధం చేసినట్టు సమాచారం. అందులో 'హను–మాన్' ఫేమ్ ప్రశాంత్ వర్మ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మరి బాలకృష్ణ ఎవరి కథకు పచ్చజెండా ఊపుతారు? మోక్షజ్ఞ ఎవరి దర్శకత్వంలో తెరకు పరిచయం అవుతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## విశ్వక్‌సేన్ చిత్రానికి దర్శకేంద్రుడి క్లాప్



ఈ ఏడాది గామి, 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాలతో హిట్లు అందుకున్న మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇక విశ్వక్ నటిస్తున్న ప్రాజెక్ట్‌లలో ఒకటి 12. లైలా అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమాకు కొత్త దర్శకుడు రామ్ నారాయణ్ దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ చిత్రం నేడు అధికారికంగా పూజ కార్యక్రామలు పూర్తి చేసుకుంది. ఈ వేడుకకు.. దర్శక దిగ్గజం కే రాఘవేంద్ర రావు ముఖ్య అతిథిగా వచ్చి ముహూర్తం క్లాప్ కొట్టగా.. హరీష్ శంకర్ కెమెరా స్విచ్ ఆన్ చేసాడు. ఇక ఈ సినిమాలో విశ్వక్‌సేన్ లేడీ గెటప్‌లో కనిపించబోతున్నాడు. ఈ సందర్భంగా మూవీ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతుందని ఇన్‌సైడ్ టాక్. తనిష్క్ బాగ్చి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించగా.. రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నారు.

# వెట్రిమారన్ సినిమాలో రుహానీ శర్మ



రీసెంట్ గా స్టార్ అనే తమిళ సినిమాతో హిట్ కొట్టిన కెవిన్ తాజాగా నటిస్తున్న చిత్రం 'మాస్క్' . దిగ్గజ దర్శకుడు వెట్రిమారన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఆండ్రియా నెగెటివ్ రోల్‌లో కీలక పాత్ర పోషిస్తుండగా. హీరోయిన్‌గా రుహానీ శర్మ ను ఎంపిక చేశారు. ఈ చిత్రం ద్వారా విక్రమన్ అశోక్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ప్రస్తుతం తెలుగు, హిందీ చిత్రాల్లో బిజీగా ఉన్న రుహానీ శర్మ ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో ఓ పోస్టు చేసింది. నేను తమిళ పరిశ్రమలో అడుగు పెట్టడానికి ఇలాంటి మంచి చిత్రంలో అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొంది. తొలి చిత్రమే వెట్రీమారన్ వంటి దర్శకుడి చిత్రంలో చేయడం కలలా ఉందని తెలిపింది. ఈ సందర్భంగా షూటింగ్ స్పాట్ ఫోటోలను షేర్ చేసింది. రుహానీ శర్మ .. తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట్ , నూటొక్క జిల్లాల అందగాడు, హర్, డర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంథవ్, ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది. గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ అర్టిస్ట్‌గా మారింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741